| HOU/VSKP/0421/881663 B.O.: విశాఖపట్నం | శ్రీ లక్ష్మీ నారాయణ్ జయంతి S/o శ్యామ్ సుందర్ జయంతి ఫ్లాట్ నం. F-2, శ్రీ సాయి వెంకట నివాస్, దుర్గగుడి పక్కన, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026. శ్రీమతి జయంతి వెంకట కామేశ్వరీ దేవి, W/o. లక్ష్మీ నారాయణ్ జయంతి ఫ్లాట్ నం. F-2, శ్రీ సాయి వెంకట నివాస్, దుర్గగుడి పక్కన, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026. | 13.05.2024 | రూ. 25,24,384.44 (రూపాయలు ఇరవై అయిదు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల ఎనభై నాలుగు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) 13-05-2024 నాటికి | 06.08.2024 (సింబాలిక్) | "షెడ్యూల్ 'A' ఆస్తి : విశాఖపట్నం జిల్లా, గాజువాక జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, యొక్క పరిధిలో మరియు విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని, గాజువాక మండలం, కణితి గ్రామం యొక్క సర్వే నం. 296/19 పార్టులో కవర్ అయిన లే అవుట్ విద్యుత్ నగర్ యొక్క ప్లాట్ నం.83 కలిగిన 311 చ.గజాలు లేదా 260.041 చ.మీటర్ల విస్తీర్ణం కొలతల మొత్తం స్థలం మొత్తం అదంతా మరియు ఆ మొత్తం ఆస్తి సరిహద్దులు కొలతలు ఈ విధంగా సరిహద్దులు : తూర్పు : 30- అడుగుల వెడల్పు రోడ్. దక్షిణం : 30 అడుగుల వెడల్పు రోడ్. పడమర : ప్లాట్ నం.84లో స్థలం. ఉత్తరం : ప్లాట్ నం.82లో స్థలం. కొలతలు: తూర్పు నుంచి పడమర: 40'-00" లేదా 12.18 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 69'-10" లేదా 21.27 మీటర్లు. "షెడ్యూల్ 'B' ఆస్తి : ముందు పేర్కొనబడిన షెడ్యూల్ 'A' విస్తీర్ణంలో, 38.875 చ.గజాలు లేదా 32.504 చ.మీటర్ల యొక్క విస్తీర్ణ కొలత అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా (డెవలపర్స్ వాటా 233.25 చ.గజాలు లేదా 195.027 చ.మీటర్లలో U/s ) యొక్క స్థలం కలిపి కొత్తగా నిర్మించబడిన నివాసిత యూనిట్ ఫ్లాట్ నం.101 కలిగినది సూపర్ బిల్ట్ అప్ ఏరియా 923.చ.అడుగులతో సహా (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) గ్రౌండ్ ఫ్లోర్‌లోనివి మరియు "భారతాంబ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ.అడుగుల ఏరియాతో కార్ పార్కింగ్ మరియు కన్వేయడ్ ఫ్లాట్. సరిహద్దులవే : తూర్పు: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్. దక్షిణం : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్. పడమర: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్. ఉత్తరం : లిఫ్ట్, మెట్లవరస మరియు కామన్ కారిడార్ మరియు దాని తర్వాత ఫ్లాట్ నం.102". |

ప్రదేశము: విశాఖపట్నం, తేది: 09.08.2024

అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# ఆదివాసి దినోత్సవంలో చింతూరు ఐటిడిఎలో చారిత్రక ఘట్టం

## ప్రధానమంత్రి జన్‌మన్ యోజన సోలార్ యూనిట్‌లు ప్రారంభం



సోలార్ యూనిట్‌ను విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న పివో

**చింతూరు ఆగస్టు9 ప్రభాతవార్త** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని చింతూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటిడిఎలో ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశచరిత్రలోనే మొట్టమొదటి సారిగా ప్రధానమంత్రి జన్‌మన్ యోజన సోలార్ యూనిట్‌లను ఆదివాసి దినోత్సవం వేదిక వద్ద చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చైతన్య విద్యార్థుల చేతుల మీదుగా ఈ యూనిట్లను ఆవిష్కరింపజేశారు. రహదారి సౌకర్యం లేని ప్రాంతాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అవకాశం లేని ప్రాంతాలు, కొండలపై నివశించే కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథం ద్వారా మన దేశచరిత్రలోనే ఎపిలో చింతూరు ఐటిడిఎ పరిధిలో ఉన్న 94 కొండరెడ్డి కుటుంబాలకు ఈ యూనిట్లు మంజూరు అయ్యాయి. వాటిని ఎపిఇడిసియల్ సంస్థలో ఆపరేషన్స్ చేపడుతుంది. శుక్రవారం ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకోని చింతూరు ఐటిడిఎలో ఆదివాసి దినోత్సవ కార్యక్రమాల వేదిక వద్ద ఈ యూనిట్లకు సంబంధించిన సెట్‌ను, పోస్టర్‌ను ప్రారంభించారు. దేశ చరిత్రలోనే మొదటిసారి కావటంతో ఈ ఘటన చారిత్రాత్మకంగా మారింది. విద్యుత్ సౌకర్యం కల్పించటం సాధ్యంకాని, కొండలపై ఉన్న గ్రామాలకు సుమారు రూ॥50వేల రూపాయాల ఖర్చుతో ఐదు బల్బులు, ఒక ఫ్యాను, మోబైల్, ల్యాప్‌టాప్ వంటి వాటిని వినియోగించుకోవచ్చని, ఎపిఇపిడిసియల్ డిస్కం దేశంలోనే ఈ ప్రాజెక్టును పృధ్వీతేజా సియండి సూచనలమేరకు చింతూరు ఐటిడిఎ పరిధిలో ప్రారంభించినట్లు యస్. ఇ. కె. తిలక్ కుమార్ ఆపరేషన్స్ తెలిపారు. అంతేగాక చింతూరు ఐటిడిఎ పరిధిలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొండపోడు సాగు చేస్తున్న 2056 మంది రైతులకు 11096.37 ఎకరాలకు మొదటి దశలో ఆర్‌యఫ్ఆర్ పట్టాలు మంజూరు అయ్యాయని, 2292 మంది రైతులకు రెండవ దశలో 5617.92 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు మంజూరు అయినట్లు పివో ప్రకటించటం విశేషం. ఐటిడిఎల ద్వారా గిరిజనుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలు వాటి ద్వారా వస్తున్న ఫలితాలను వెల్లడించారు. చింతూరు ఐటిడిఎ పరిధిలో ఉన్న కూనవరం, చింతూరు యస్. యన్ .సి. యుల్లో 1.2కేజీల కంటె తక్కువ బరువుతో పుట్టిన బిడ్డలను కూడా వారం రోజుల వ్యవధిలో 2.3కేజీలకు పెంచి రక్షంచటం జరిగిందని, వరదల్లో నెలలు నిండిన దాదాపు 227 మంది గర్భిణిలను ముందస్తుగానే ఆసుపత్రులకు తరలించి వారిని సురక్షిత ప్రదేశాల్లో ఉంచామని, ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యధిక మార్కులు సాధించిన నలుగు విద్యార్థులు ఐఐఐటిల్లో చదవుతున్నారని, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీసుకున్న చర్యలు ,చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అందరికి అందుబాటులో విద్యా, వైద్యం, సాగునీరు, త్రాగునీరు, రహదారుల సౌకర్యం, వ్యవసాయం, హార్టికల్చర్ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పివో వివరించారు. ఈ కార్యక్రమములో ఎవో రాజ్‌కుమార్‌తో పాటు విద్యుత్‌శాఖకు చెందిన ఈఆర్ మలకి, గనేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో పాటు విద్యార్థులు, రాజకీయ పక్షాలు పాల్గోన్నారు.



# అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు

### - అక్రమ కేసులు నుంచి విముక్తి కల్పించండి - 23వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు విన్నపాల వెల్లువ

**మంగళగిరి,ఆగస్టు 09,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉండవల్లిలోని నివాసంలో 23వ రోజు ప్రజాదర్బార్ కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరి విజ ్ఞప్తులను స్వీకరించిన మంత్రి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను శాఖల వారీగా విభజించి పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. వైసీపీ అండతో అక్రమ కేసులుపెట్టి వేధిస్తున్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన సాకే కుళ్ళాయప్ప మంత్రి నారా లోకేష్‌ను కలసి గత వైసిపి ప్రభుత్వ అండతో ఆర్టీసీ కండెక్టర్‌గా పనిచేసే ఎమ్ఎస్ రమణప్ప తనపై అక్రమ కేసులు నమోదుచేయించి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. అతడి నుంచి ప్రాణహానీ ఉందని, విచారణ చేసి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు. తమ వద్ద 8ఏళ్ళ క్రితం రూ. 5లక్షల అప్పు తీసుకున్న పోలీసు అధికారి తిరిగి చెల్లించకుండా బెదిరిస్తున్నారని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కుర్నూతలకు చెందిన మిక్కిలి మరియమ్మ మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటీపర్యంతమయ్యారు. గతంలో అసెంబ్లీ చీఫ్ మార్షల్ సెక్యూరిటీ ఏఎస్పీగా పనిచేసిన థియోఫిలాస్‌కు పొలం తాకట్టుపెట్టి అప్పుఇచ్చాం, ఇంతవరకు చెల్లించలేదు. జగన్‌రెడ్డి పేరు చెప్పి బెదిరిస్తున్నారు. ఈ విషయంపై 2022లో డిజిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. భర్తలేని తనకు పొలమే జీవనాధారం అని, విచారణ చేసి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోండి బుర్రకథల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన తనకు కళాకారుల పెన్షన్ అందించి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం నవులూరుకు చెందిన షేక్ షంషన్నీసా విజ్ఞప్తి చేశారు.

# రైల్వే యూటిఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి :డిసిఎం కమలాకర్ బాబు

**సచివాలయం. ఆగస్టు 9. ప్రభాతవార్త.** రైల్వే శాఖ సాధారణ టిక్కెట్ల కోసం రూపొందించిన యూటిఎస్ యాప్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. కమలాకర్ బాబు కోరారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం యూటిఎస్ యాప్ వినియోగం గురించి ప్రయాణికులకు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. కమలాకర్ బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసిఎం కమలాకర్‌బాబు మాట్లాడుతూ గంటల తరబడి క్యూ లైన్‌లలో నిలబడకుండా సాధారణ రైల్వే టిక్కెట్‌లను ప్రయాణికులు ఈ యాప్ ద్వారా చేసుకోవచ్చునన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకుంటే టిక్కెట్ల కోసం క్యూ లైన్లలో నిలుచోవాల్సిన అవసరం ఉండదని, దీంతో పాటు ప్రయాణికులకు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కావున ప్రయాణికులందరు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిసిఎం కమలాకర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎన్ రాజు, ఎన్ సతీష్, టిటిఐలు దాశరధి, టివి రావు, హేమ కుమార్, సీసీటీసీ జవహర్లాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్వామిఅమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిథుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనో భావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయుస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

# గోవిందా.. నీవే దిక్కు! అధికారుల అనాలోచిత నిర్ణయాలు

## శనివారం అంగప్రదక్షిణకు స్థానికులు దూరం - ఆఫ్‌లైన్ టోకెన్లు ఆన్‌లైన్‌కు మళ్లింపు

**తిరుమల,ఆగస్ట్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిలువుదోపిడీ మొక్కులు తరువాత అంగప్రదక్షణ చేసే భక్తులంటే మహాప్రీతి. ఇదే విశ్వాసంతో....భక్తితో, నమ్మకంతో అనాదికాలంనుండి తిరుపతిలో ఉంటున్న స్థానిక హిందూ భక్తులు, గోవిందుని స్మరించుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు తరతరాలుగా శనివారం వేకువజామున పవిత్ర పుష్కరిణిలో స్నానాలాచరించి, శుచిగా తడిబట్టలతో తిరుమల ఆలయంలోనికి చేరుకుని అంగప్రదక్షణ చేస్తారు. కొందరు స్థానిక భక్తులు తమ మొక్కుబడులుగానో, స్వామివారిపై భక్తివిశ్వాసాలతోనో 7వారాలుగానీ, ఏడు సంవత్సరాలుగానీ, మరీ కొందరు ఏకంగా జీవితాంతం నీ సేవలో తరిస్తాం స్వామీ ..గోవిందా అంటూ ప్రాణమున్నవరకు ప్రతి శనివారం అంగప్రదక్షణ చేసి ఆ ఏడుకొండలవాడిని తనివితీరా దర్శించుకొంటుండటం పరిపాటి. సాక్షాత్తు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కూడా ప్రతి శనివారం ఇష్టదైవాన్ని ఇంట్లో విశేషంగా పూజించి స్వామివారి ఆశీస్సులు తీసుకుని ప్రజాసేవకు సంకల్పం తీసుకుంటున్నట్లు స్వయంగా వెల్లడించారు. శ్రీవేంకటేశ్వరస్వామికి శనివారం అంటే అత్యంత పవిత్రమైన, ప్రీతికరమైన రోజు, ఆ రోజు తిరుపతి, తిరుమలలో ఉంటున్న స్థానికులు వేలాదిమంది తరతరాలుగా అంగప్రదక్షణ చేసేవారు. ఇందుకోసం ముందరోజు శుక్రవారం మధ్యాహ్నామే శుచిగా, భక్తితో తిరుమలకు చేరుకుని అక్కడ జారీచేసే అంగప్రదక్షణ టోకెన్లు పొంది శనివారం వేకువజామున స్వామివారి సేవచేసుకునేవారు. ఇప్పటికీ శనివారం రోజు ఏకంగా తిరుమల, తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి, శ్రీనివాసమంగాపురం, తిరుచానూరు పరిసరాల్లోని వెంకన్న భక్తులు ఉదయం నుండి ఒంటిపొద్దుతో ఉండి మధ్యాహ్నాం స్వామివారికి తళిగ వేసుకుని ఉన్నంతలో ఇంటిల్లిపాది పూజచేసి ఆ తరువాత నైవేద్యం స్వీకరించి భోంచేయడం ఆచారం. అంతటిపవిత్రత ఉన్న శనివారం రోజు స్థానిక భక్తులు చేపట్టే అంగప్రదక్షణకు టిటిడి అధికారులు పలు రకాల కారణాలు చెబుతూ స్థానికులను దూరం చేస్తున్నారు. 2020లో కరోనా వైరస్ ప్రభావంతో అప్పటివరకు రోజువారీగా 750 అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేవారు. ప్రతిశనివారం రోజుకు శుక్రవారం ఉదయం నుండే పడిగాపులు కాసి తిరుపతి, తిరుమలవాసులు ఈ టోకెన్లు పొంది శనివారం స్వామివారి సేవలో పాల్గోని భక్తిని చాటుకునేవారు. ఇప్పుడు ఏకంగా 750 టోకెన్లు కూడా ఆన్‌లైన్ చేయడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనే వైసిపి ప్రభుత్వంలోని టిటిడి అధికారులు, బోర్డు అంగప్రదక్షణ టోకన్లు ఆన్‌లైన్‌తో స్థానిక భక్తులు గగ్గోలుపెట్టారు. నిరసన తెలిపారు. దీంతో ఒకమెట్టుదిగివచ్చిన అప్పటి టిటిడి అధికారులు శనివారం రోజుకు అంగప్రదక్షణకు శుక్రవారం 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా ఊరట కలిగించారు. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో శనివారం అంగప్రదక్షణకు 250 టోకెన్లను శుక్రవారం జారీచేసేవి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికులు అంతర్మథనం చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానికుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా కలుగజేసుకుని శనివారం ఒక్కరోజుమాత్రం తిరుమల, తిరుపతి, పరిసరాల్లోని స్థానికులకు 750 టోకెన్లు తిరుమలలోనే ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా వెసలుబాటు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# నాణ్యమైన విద్యాబోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలి

### - అన్ని స్కూళ్లలో ఇంటర్‌నెట్ తప్పనిసరిగా ఏర్పాటుచేయండి
### - సాల్ట్ ప్రాజెక్టుపై పాఠశాల విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**మంగళగిరి,ఆగస్టు 09,ప్రభాతవార్త :** నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచాలి ్ర ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేరొ ్కన్నారు. రాష్ట్రంలో ప్రపంచబ్యాంక్ సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల ్ట్) ప్రాజెక్టు అమలుతీరుపై పాఠశాల విద్యాధికారులు, సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులతో ఉండవల్లి నివాసంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ..గత ప్రభుత్వ హాయాంలో సాల ్ట్ ప్రాజెక్టు అమల్లో వెనుకబడటంపై కారణాలను తెలుసుకున్నారు. నాడు-నేడు, సాల్ట్ వంటి పథకాలపై గత ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసినట్లు కాగితాల్లో చూపుతొందని, అదే నిజమైతే గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షల మంది విద్యార్థులు ఎందుకు తగ్గారని ప్రశ్నించారు. దీనిపై లోతైన విశ్లేషణచేసి, నాణ్యమైన విద్య అందించి మెరుగైన ఫలితాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్‌నెట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్‌లో మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానాన్ని అమలుచేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాప్రతినిధులంతా మోడల్ పిటిఎం సమావేశాలకు హాజరై తల్లి ్లదండ్రుల మనోగతాన్ని తెలుసుకుంటామని ప్రభుత ్వ పాఠశాలల మెరుగైన పనితీరు కోసం తల్లులను భాగస్వాములను చేయాలని అన్నారు. బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్షలో పాఠశాల విద్య ముఖ్య కార ్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయ రామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక ్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పిడబ్ల్యుసి ప్రతినిధులు సుచీంద్ర కుమార్, సోనాల్ శివగుండే, సునీత, సురేష్‌బాబు, దత్తాత్రేయ, వైభవ్ పాండే, నాగ సాయికృష్ణ, సిద్దేశ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 9 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగుళూరు- గుల్బర్గా-బెంగుళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06533 ప్రత్యేకెక్స్‌ప్రెస్ ఈ నెల 14, 16, 17 తేదీల్లో రాత్రి 9:15 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:45 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14, 17, 18 తేదీల్లో ఉదయం 9:30 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి అదే రోజు రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది.

# అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి - పసలూరి ఓబిలేసు డిమాండ్



**అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడలో స్మృతివనంలో అంబేద్కర్ వవిగ్రహంపై దాడి చేసిన దండగులను కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహంపై దాడికి విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పసలూరి ఓబిలేసు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత అంబేద్కర్ బావాజాలంపై దాడులు ప్రారంభమయ్యాయని వాపోయారు. ఈ ప్రభుత్వాలు మనువాద అజెండాను అమలు పరుస్తూ నచ్చిన వారిపై కుట్రపూరిత దాడులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సామాజిక నాయకులు కుళ్లాయప్ప, దాసరి ఆదినారాయణ, న్యాయవాది చంద్రచర్ల హరి, సంత్‌రవిదాస్, ట్రస్ట్ చైర్మన్ పారా వర ప్రసాద్, మదిగుబ్బ ఓబులప్ప, సింగర్ రాజేష్, నారాయణస్వామి, రామాంజి, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే ప్రజాస్వామ్యంలో అభివృద్ధి సాధ్యం

### - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



పుస్తకావిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**గూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మహిళలకు ప్రత్యేకంగా కళాశాల ఉండాలని 1981 సంవత్సరంలోనే ప్రముఖ వ్యాపారవేత్త ఆల్లారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ సిఆర్‌రెడ్డి ఎంతో కృషి చేసి గూడూరు పట్టణంలో డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలను తీసుకురావడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన అల్లారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ సిఆర్‌రెడ్డి విగ్రహాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, ప్రముఖ వైద్యుల సిఎంకేరెడ్డి, పట్టణ ప్రముఖులు కాలేజీ యాజమాన్యం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సిఆర్ రెడ్డి జీవిత చరిత్ర గ్రంథాన్ని మాజీ ఉపరాష్ట్రపతి విడుదల చేశారు. పలువురు పట్టణ ప్రముఖులతో మాజీ ఉపరాష్ట్రపతి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ గూడూరు ప్రాంతం నుండి చెన్నైకి వెళ్లి ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆలోచనతో 1980 సంవత్సరంలో మహిళల కొరకు ప్రత్యేక కళాశాలను ఎంతో కష్టపడి ఏర్పాటు చేశారని అన్నారు. ఈనాడు కళాశాల రాష్ట్ర స్థాయిలో ఎంతో గుర్తింపు పొంది వేలాది మంది జీవితాలకు ఉన్నత బాట చూపించిందని పేర్కొన్నారు. వీరి విగ్రహాలు ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల ఈతరం రాబోయే తరాల వారికి స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు. మహిళలు చదువుకోవడం వల్ల కుటుంబం ఎంత అభివృద్ధి చెందుతుందని డాక్టర్ సిఆర్ రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారికి తోచిన సహాయ కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సిఆర్ రెడ్డి గూడూరుకే ఒక బ్రాండ్ అని ఆ మహానుభావుడు మహిళల కొరకు డిఆర్‌డబ్ల్యూ కళాశాలను స్థాపించి గూడూరుకు ఎంతో గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లామని పేర్కొన్నారు. అనంతరం మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గూడూరు ఎమ్మెల్యే కుమారులను ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ గీతంతో సమావేశం ముగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిఎంకె రెడ్డి, మెహర్ మని, డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి, హనుమంతరావుపాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రత్యేక చర్యలు

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

**నెల్లూరు ఆగస్టు 9 ప్రభాతవార్త** ప్రభుత్వ అసుపత్రిల్లో మౌళిక వసతులు మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాట్లుపై ప్రత్యేక చర్యలు చేపట్టనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్‌ను మంత్రి సత్యకుమార్, రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లడుతూ అదికారం చేపట్టిన రెండు నెలల్లోనే కార్పురేట్ హస్పటిల్‌కు దీటుగా ప్రభుత్వ అసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. త్వరలో వైద్యశాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తి చేస్తామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోగుల సహాయం కోసం సెంట్రలైజ్ హెల్పడెస్క ఏర్పాటు చ ే య ు ట ం జరుగుతుందన్నారు. పోదలకూరు, వింజమూరు ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాబమని మంత్రి తెలిపారు. డయాలసిస్ సెంటర్‌లకు దాతలు ముందుకు రావలన్నారు. అనంతరం ప్రభుత్వ అసుపత్రిలో వైద్యదికారులతో పురపాలకశాఖ మంత్రి నారయణ, సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. అసుపత్రిలో ఉన్న సమస్యలను డిపార్టమెంట్ వారిగా మంత్రులకు అదికారులు వివరించారు. అన్ని విసయాలు త్వరిగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఇప్పిస్తామని నగదు వసూలు చేసిన బాదితునిపై పోలీసులు కేసు నమోదు చేసి ఆరెస్ట చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

# శ్రీకాకుళం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**శ్రీకాకుళం, ఆగస్టు 9 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం పాన్నాడపేట గ్రామానికి చెందిన పొన్నాన మీనమ్మ, ఆమె భర్త బుచ్చిబాబు (40)లు శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరి రుగడ గ్రామంలో ఉన్న వాళ్ల బంధువుల ఇంటికి శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా పాతపట్నం- నరసన్నపేట రహదారిలో సుమారు 11 గంటల సమయంలో నౌతల జంక్షన్ దగ్గరకు చేరేటప్పటికి వాళ్లకి ఎదురుగా నరసన్నపేట నుంచి పాతపట్నం వైపు వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బుచ్చిబాబు కింద పడడం వల్ల తీవ్ర గాయాలై సంఘటన స్థలం వద్ద మృతి చెందాడు. డ్రైవర్ అతి నిర్లక్ష్యంగా కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు మృతుడి భార్య మీనమ్మ తెలిపింది. మృతుడి భార్యకు కూడా గాయాలు కావడంతో ఆమెను పాతపట్నం ప్రభుత్వ



ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు.

# హంద్రీ-నీవా కాలువల పనుల పూర్తికి 166 కోట్లతో ప్రతిపాదనలు

**కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పడమటి ప్రాంతాలైన మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, కుప్పం ప్రజలు, రైతుల సౌకర్యార్థం 2014-19 మధ్య హంద్రీ-నీవా కాలువల నిర్మాణాలు చేపట్టి శ్రీశైలం నుంచి కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా తరలించాలని నిర్ణయించారు. 2019 జనవరిలో సైతం కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు త్వరగా పూర్తయ్యేలా అప్పట్లో ప్రభుత్వం మరో వంద కోట్ల నిధులు సైతం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగలేదు. దాదాపు 83శాతం మేర పనులు అప్పట్లోనే పూర్తయ్యాయి. వి.కోట వరకు అప్పట్లో కృష్ణాజలాలను తీసుకువచి ్చ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే అప్పట్లో ప్రారంభించారు. పనుల పూర్తికి కాంట్రాక్టర్లకు



హంద్రీ-నీవా కాలువ ఫైల్‌ఫోటో

నోటీసులు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. దీంతో పనులు ఏ మాత్రం ముందుకు సాగలేదు. జగన్ హడావుడి.. జనంలో అభాసుపాలు : 2024 ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మాజీ సిఎం జగన్ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో హడావుడి చేశారు. కుప్పానికి హంద్రీ- నీవా జలాలు ఇస్తున్నామంటూ రామకుప్పం మండలం రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల ద్వారా నీటిని విడుదల చేశారు. మరుసటి రోజుకే అదే రాజుపేట వద్దగల కాలువలో నీరు అడుగంటిపోవడం జరిగింది. దీంతో హడావుడి చేసిన జగన్ జనంలో అభాసుపాలయ్యారు. స్వయానా జగన్ ప్రారంభించిన కాలువలను పరిశీలించి వాస్తవాలు ప్రజలకు వివరించారు. 166కోట్లతో ప్రతిపాదనలు : పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువల నిర్మాణాల పూర్తికి హంద్రీ-నీవా ఉన్నతాధికారులు 166 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పుంగనూరు కాలువ వెడల్పుకు గతంలోనే 1217కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ప్రస్తుతం కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు నీరు అందించేందుకు గాను పుంగనూరు కాలువ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

# బ్యాంకింగ్ చట్టానికి సవరణలు



## లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** పార్లమెంటులో కేంద్ర బ్యాంకింగ్ చట్టానికి సవరణల బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లును ఆర్థిక మంత్రి సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. డిపాజిటర్లు, వారసులకు కొంత సడలింపులు ఇచ్చారు. అలాగే నామినీలు నలుగురి వరకూ చేర్చుకునే సదుపాయం కూడా ఈ బిల్లులో ప్రతిపాదించారు. డిపాజిటర్లు ఏకకాలంలో నలుగురిని నామినీలుగా రికార్డు చేసుకోవచ్చని ఈ బిల్లు సూచిస్తోంది. ఈ బిల్లు సవరణతో భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం, బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం, భారతీయ స్టేట్‌బ్యాంకు చట్టాలపై కూడా ప్రభావం పడుతుందని అంచనా. బ్యాంకు సేఫ్ కస్టడీల్లో ఉన్న వస్తువులు, ఆభరణాలు, డిపాజిట్లు వంటి వాటిపై మరింత భద్రతకోసమే ఈ నామినీలను సరళీకరిస్తున్నట్లు చట్టంలో రూపొందించారు. అలాగే నామినీలను చేర్చే ప్రక్రియను కూడా సరళీకృతంచేసారు. దీనితో నలుగురు నామినీలకు కూడా ఈ ఆస్తులు, నగదు డిపాజిట్లపై హక్కులు ఉంటాయి. అదికూడా డిపాజిటరు మరణిస్తేనే సంక్రమిస్తాయి. మొదటి నామినీ ఈ నిధులను క్లెయిమ్‌చేసుకోలేని పక్షంలో మిగిలిన ముగ్గురు నామినీలను కూడా సంప్రదించుకోవచ్చు. అంతేకాకుండా క్లెయిమ్ చేయని డివిడెండ్లు, వాటాలు, వడ్డీలు, బాండ్ల నగదీకరణ వంటివాటిని ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)కు చేర్చాలని సూచిస్తోంది. దీనివల్ల ఇన్వెస్టర్ల సొమ్ములకు భద్రత ఏర్పడుతుందని చెపుతోంది. అలాగే బ్యాంకులు రిజర్వుబ్యాంకుకు అందచేసే నివేదికలకు గడువు నుకూడా సడలించింది. ప్రస్తుతం ఉన్న శుక్రవారం నుంచి ఆపక్షంలో ఉన్న చివరిరోజు లేదా నెల చివరిరోజు, త్రైమాసికం చివరిరోజుకు మార్చింది. దీనివల్ల నివేదికలు రూపొందించి అందచేయడంలో ఒకే విధానం అమలయినట్లు ఉంటుందని అంచనా. అలాగే భారతీయ స్టేట్‌బ్యాంకు చట్టం 1955లోని సెక్షన్ 10బి, 38 ఎలను సవరించాలని కూడా సూచిస్తోంది.

అలాగే బ్యాంకింగ్‌కంపెనీల సమీ కరణ, కొనుగోళ్లు, బదలీలు చట్టం 1970/1980 చట్టాలకు కూడా సవరణలు ఉంటాయి. బ్యాంకింగ్ చట్టంలోని సెక్షన్ 16 సబ్‌సెక్షన్ మూడుప్రకారం కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ రాష్ట్ర సహకార బ్యాంకు పాలకవర్గంలో డైరెక్టర్‌గా కొనసాగే వెసులుబాటును కూడా పొం దుపరిచారు. అలాగే వడ్డీ పరిమితిని కూడా ఐదు లక్షలనుంచి రెండుకోట్లకు పెంచారు.

## తీహార్ బాడీబిల్డర్ అధికారి బర్త్‌డేపార్టీలో డ్యాన్సులు

### సంజాయిషీ కోరిన అధికారులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** తీహార్‌జైలు అసిస్టెంట్ సూపరిటెండెంట్ దీపక్ శర్మ మళ్లీ వివాదాల్లోకి ఎక్కారు. ఒక ప్రైవేటు బర్త్‌డే పార్టీలో చేసిన డ్యాన్సులో తనవద్ద ఉన్న పిస్టల్‌ను పైకెత్తి చూపిస్తూ డ్యాన్సులు చేసారన్న వివాదం రేకెత్తింది. ఈ విడియో వైరల్ కావడంతో ఇపుడు దీపక్ శర్మను ఉన్నతాధికారులు సంజాయిషీ కోరారు. ఖల్‌నాయక్‌లో పాపులర్ అయిన పాట ఖల్‌నాయక్‌హూమై పాటకు డాన్సు చేస్తూ పిస్టల్‌ను పైకెత్తిచూపిస్తూ గాలిలోకి కాల్పులు జరిపాడని అభియోగాలున్నాయి. ఇది ఎంతో బాధ్యతారాహిత్యం అని పలువురు సిబ్బంది అధికారులు సైతం వ్యాఖ్యలుచేసారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం అనేక రౌండ్లు గాలిలోకి కూడా కాల్పులుజరిపాడని చెపుతున్నారు. అయితే పోలీసులు ఈ కాల్పుల సంఘటనను ధృవీకరించాల్సి ఉంది. దీపక్‌శర్మ వివాదాల్లోకి రావడం కొత్తేమీ కాదు. వైట్‌కాలర్ నేరగాడు సుకేష్ చంద్రశేఖర్ బ్యారక్‌పై దాడిచేసిన సంఘటనలో ఈతడిపేరు వెలుగులోకి వచ్చింది. 200 కోట్ల రూపాయలు మోసం చేసాడన్న అభియోగాలపై సుకేష్ తీహార్‌జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఉద్యోగంతోపాటు శర్మకు బాడీ ఫిట్‌నెస్‌పైనా శ్రద్ధఎక్కువ. ఇన్‌స్టాలో ఆతనికి 4.4లక్షలమంది ఫాలోవర్లుఉన్నారు. గత ఏడాది కూడా ఒకమహిళను రూ.50లక్షలకు మోసం చేసాడన్న అభియోగాలతో వార్తల్లోకి వచ్చాడు.

## ఢిల్లీలో ఐసిస్ ఉగ్రవాది అరెస్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఢిల్లీపోలీస్ విభాగం ప్రత్యేక సెల్ శుక్రవారం రిజ్వన్ ఆలీ అనే ఐసిస్ ఉగ్రవాదిని అరెస్టుచేసింది. రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఢిల్లీలో కల్లోలం సృష్టించేందుకు కుట్రలు జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇవ్వడంతో పోలీసులు ముమ్మర గాలింపులు చేపట్టారు. ఢిల్లీలోని దర్యాగంజ్ నివాసి అయిన రిజ్వాన్ ఆలీ ఇప్పటికే ఎన్ఐఎ నిఘాలో ఉన్నారు. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాల్లో ఉన్నట్లు పోలీసులు సైతం ఆతనిపై దృష్టిపెట్టారు. స్పష్టమైన సమాచారం అందడంతో పోలీసులు ఆతడి నివాసం పరిసరాల్లో నిఘా వేసి మాటు వేసి పట్టుకున్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తుగ్లక్‌బాద్ లోని బయోడైవర్సిటీ పార్కు వద్దకు వస్తున్నట్లుస మాచారం అందుకున్నారు. దీనితో స్పెషల్ సెల్ మాటువేసి ఉగ్రవాదిని పట్టుకుంది. ఆతడినుంచి 30 బోర్ స్టార్ పిస్టల్, మూడు లైవ్‌క్యాట్రిడ్జ్‌లు స్వాధీనంచేసుకున్నారు. మరో రెండు మొబైల్‌ఫోన్లు కూడా లభించాయి. ఈ ఫోన్లలో డేటాను అధికారులు డీకోడ్ చేస్తున్నారు. ఈతడిపై ఎన్ఐఎ ముందుమూడు లక్షల రివార్డును కూడా ప్రకటించింది. ఐసిస్‌తో రిజ్వాన్‌కు సంబంధాలు న్నాయని, పూణె మాడ్యూల్‌లో పని చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్లనే ఆతడు వాంటెడ్ ఉగ్రవాదిగా మారాడు. స్వాతంత్ర్యది నోత్సవం రోజు కల్లోలం సృష్టిం చడానికే ఆతడు ఢిల్లీలో మకాంవేసినట్లు భావిస్తున్నారు. అలాగే రిజ్వాన్ ఆలీ ఆతడి సన్నిహితులు మొత్తం అనేకమంది విఐపిలు నివసించే ప్రాంతాల్లో రెక్కీలు కూడా చేసినట్లు తేలింది. రిజ్వాన్ ఆలీని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిధిలో అరెస్టు చేసినట్లు స్పెషల్ సెల్‌ప్రక టించింది. మరణాయుధాల చట్టం కింద కూడా మరోకేసు నమోదుచేసారు.

ఢిల్లీ పొరుగుననే ఉన్న పంజాబ్‌లో కూడా గాలింపు చర్యలను ముమ్మరం చేసారు. మొత్తం 28 పోలీస్ జిల్లాల్లో బస్ స్టాండ్లు క్రిక్కి రిసిన ప్యాసింజర్లు ఉన్న స్టేషన్లలో పోలీస్ జాగిలాలతో గాలింపుచేస్తున్నారు.

## విద్యార్థినులు హిజాబ్ ధరించవచ్చు

### సుప్రీం సంచలన తీర్పు

### వారికి దుస్తులు ఎంచుకొనే స్వేచ్ఛ లేదా? అని ప్రశ్న

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అమ్మాయిలకు తాము ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని, దీనిపై విద్యాసంస్థలు బలవంతం చేయకూడదని సుప్రీం కోర్టు తెలిపింది. క్యాంపస్‌లో హిజాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ మహారాష్ట్ర లోని ఓ కాలేజీ ఇచ్చిన సర్కులర్‌పై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. విద్యార్థుల పేర్లతో వారి మతపరమైన గుర్తింపు బయటపడట్లేదా, అని ప్రశ్నించింది. అమ్మాయిలకు తాము ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని అభిప్రాయపడింది. క్యాపంస్‌లో హిజాబ్,బుర్ఖా, నిఖాబ్ క్యాప్ వంటివి ధరించకూడదంలూ ముంబయి ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ ఇటీవల ఓ సర్క్యులర్ జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ కొన్ని విద్యార్థి సంఘాలు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. కళాశాల నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వారు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. నిషేధంపై స్టే విధించింది. 'అమ్మాయిలకు వారు ధరించే దుస్తులకు వారు ధరించే దుస్తులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలి. కాలేజీలు వారిని బలవంతం చేయకూడదు. దేశంలో అనేక మతాలు ఉన్నాయి. పేర్లు వారి మతపరమైన గుర్తింపు బయటపెట్టల్లేదా, అలాగని ఇకనుంచి వారి నంబర్లతో పిలుస్తారా, అని ధర్మాసనం ప్రశ్నించింది.

## నేను రాజకీయాల్లోకి వస్తా

## షేక్ హసీనా తనయుడు సాజీబ్ వాజెద్



**ఢాకా, ఆగస్టు 9:** బంగ్లాదేశ్‌లో హింసాకాండ అక్కడి రాజకీయ పరిస్థితులను ఒక్కసారిగా మార్చేసింది. షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయి చివరకు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి తలెత్తింది. ఆమె ఇంకా రాజకీయాల్లోనే కొనసాగుతారా? మరే దేశంలోనైనా ఆశ్రయం పొందుతారా? అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఇలాంటి సమయంలో తాను తల్లి వారసత్వాన్ని అందిపుచ్చుకుంటానని సాజీబ్ వాజెద్ ప్రకటించారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధమని తెలిపారు. గతంలో తనకు అలాంటి ఉద్దేశమే లేదని, అయితే అవామీ లీగ్ పార్టీ నేతలపై దాడుల నేపథ్యంలో ఆ ఆపార్టీని రక్షించుకునేందుకు తాను ఏం చేయడానికైనా వెనకడుగు వేయనని స్పష్టం చేశారు. రాజకీ యాల్లో చేరాల్సిన అవసరం ఉందనుకుంటే నేను వెనక్కి తగ్గను. ఈసారి పదవీ కాలం పూర్తి యిన తర్వాత మా అమ్మ రాజకీయాల నుంచి రిటైర్ అయ్యేవారు. నాకు రాజకీయంగా ఎలాంటి ఆశయాలు లేవు. నేను ఎప్పుడో అమెరికాలో సెటిల్ అయ్యాను. కానీ ప్రస్తుత బంగ్లా పరిణామాల వేళ నాయకత్వలోటు కనిపిస్తోంది. అవామీ లీగ్ పార్టీ, నేతల కోసం నేను చురుగ్గా వ్యవహరిస్తాను అని వాజెద్ వ్యాఖ్యానించారు.

## టర్కీలో బయటపడిన పురాతన గ్రీకు నిధి!



**అంకారా, ఆగస్టు 9:** తుర్కియే పశ్చిమ ప్రాంతంలో ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు చేపట్టగా ఓ కుండ నిండా బంగారు నాణేలు బయటపడ్డాయి. వీటిపై మోకరిల్లిన విలుకాడు చిహ్నం ఉంది. వీటితో పాటు ఎంతో విలువైన పలు వస్తువులను కూడా గుర్తించారు. ఇవన్నీ క్రీస్తు పూర్వం అయిదో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఇవన్నీ పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. వీటిని సర్డిస్ అనే ప్రాంతంలో తయారుచేసినట్లు భావిస్తున్నారు. ఈ నాణేలను కిరాయి సైనికులకు చెల్లించేందుకు వినియోగించి ఉండవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరూ తాము మరోసారి తీసుకునే అవసరం లేదని బంగారు నాణేలు పాతిపెట్టరని, ఇవి ఎవరో దురదృష్టవంతుడైన కిరాయి సైనికుడికి చెందినవి కావచ్చని యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన క్రిస్టఫర్ రాటే పేర్కొన్నారు. ఒక్కో బంగారు నాణెం అతడి ఒక నెల జీతం కావచ్చని గ్రీక్ చరిత్ర కారులు అంచనా వేస్తున్నారు. అప్పట్లో వెండి నాణేలను రోజు వారి ఖర్చులకు వాడేవారని భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 427లో ఏథెన్స్‌కు చెందిన ఓ జనరల్ పర్షియా తరఫున దాడి చేసిన కిరాయి హంతకుల సమూహాన్ని మట్టుబెట్టారని అందులో వ్యక్తికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

## అమ్మాయిల పెళ్లి వయసు కుదింపు

### ఇరాక్ పార్లమెంట్‌లో ప్రతిపాదిత బిల్లుపై తీవ్ర ఆందోళన



**బాగ్దాద్, ఆగస్టు 9:** దేశంలోని బాలికల పెళ్లి వయసుకు సంబంధించి పార్లమెంట్‌లో ఇరాక్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఓ బిల్లుపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అమ్మాయిల వివాహ వయసును 9 సంవత్సరాలకు కుదించాలంటూ ఆ బిల్లులో ప్రతిపాదించడమే అందుకు కారణం. ఈ వివాదాస్పద బిల్లును ఇరాక్ న్యాయ మంత్రిత్వ శాఖ ప్రవేశపట్టింది. పర్సనల్ స్టేటస్ లాను సవరించే ఉద్దేశంతో దీనిని తీసుకువచ్చారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. ఇరాక్‌లో అమ్మాయిల వివాహ వయసు 18 యేళ్లుగా ఉంది. ఒకవేళ ఈ బిల్లు పాస్ అయితే బాలికలు 9 యేళ్లు, బాలురు 15 యేళ్లకు వివాహం చేసుకోవడానికి చట్టపరంగా ఎలాంటి అడ్డంకి ఉండదు. ఇది బాల్యవివాహాలు పెరిగేందుకు కారణమవుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. లింగ సమానత్వం, మహిళల హక్కుల విషయంలో ఇంతకాలం సాధించిన పురోగతిని దెబ్బతీస్తుందని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మానవ హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బాలికల విద్య, ఆరోగ్యంపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని, దీని వల్ల చదువు మధ్యలో ఆపే ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందని, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, గృహహింస వంటివి పెచ్చుమీరతాయని ఆగ్రహం వ్యక్తం చేశాయి. యూనిసెఫ్ గణాంకాల ప్రకారం.. ఇరాక్‌లో ఇప్పటికే 28 శాతం మంది బాలికలకు 18 యేళ్లలోపే పెళ్లిళ్ల వుతున్నాయి. గతంలోనూ ఇరాక్ పార్లమెంట్ వేదికగా వివాహ వయసు కుదింపు ప్రయత్నం జరిగినప్పటికీ.. పలువురు చట్టసభ సభ్యులు అభ్యంతరంతో వెనక్కి తగ్గాల్సి వచ్చింది.

# అమెరికా ఎన్నికల్లో ఇరాన్ జోక్యం..

## మైక్రోసాఫ్ట్ ఆరోపణ



**న్యూయార్క్, ఆగస్టు 9:** అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ఇరాన్ యత్నిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. ఆ దిశగా ఈ మధ్య ఆన్‌లైన్ కార్యకలాపాలు పుంజుకున్నట్లు తెలిసింది. ఎన్నికల ప్రచారాలే లక్ష్యంగా ఈ మెయిల్ ఫిషింగ్ వంటివి అందులో ఉన్నట్లు పేర్కొంది. ఇరాన్‌కు చెందిన కొన్ని బృందాలు గత కొన్ని నెలలుగా దీనిపైనే పని చేస్తున్నట్లుగా మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. నకిలీ వెబ్‌సైట్ల సృష్టి, సామాజిక కార్యకర్తల్లా అనుకరణ వంటి మార్గాల్లో ఓటర్ల మధ్య విభజన కోసం యత్నిస్తున్నారని తెలిపింది. ముఖ్యంగా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే కీలక రాష్ట్రాలపైనే దృష్టి సారించినట్లు పేర్కొంది. ఈ మేరకు సమర్పించిన నివేదికలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్న బృందాలు, అవి అనుసరిస్తున్న విధానాలను మైక్రోసాఫ్ట్ ఖచ్చితంగా పేర్కొనడం గమనార్హం. ఈ చర్యల వెనుక ఇరాన్ ఉద్దేశాన్ని మాత్రం వెల్లడించలేదు. రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌కు వ్యతిరేకంగా ఇరాన్ ప్రచారం చేస్తోందని ఇటీవల అమెరికా అధికారులు పలువురు ఆరోపించారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2020లో ఇరాన్ కీలక కమాండర్ ఖాసిం సులేమానిని అగ్రరాజ్యం హతమార్చిన విషయం తెలిసిందే. అందుకు ప్రతికారంగానే ఇరాన్ ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని సమాచారం. మరోవైపు ట్రంప్ సహా కీలక అధికారుల హత్యకు కుట్ర పనిని ఆరోపణల కింద ఇటీవల ఓ పాకిస్తానీ వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. అతడికి ఇరాన్‌తో సంబంధాలున్నట్లు తేలింది. ఎన్నికలను ప్రభావితం చేసేలా ఇరాన్ చేసిన కొన్నియత్నాలను ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఉదహరించింది. ఎన్ని కల ప్రచారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులకు ఫిషింగ్ మెయిల్స్ పంపినట్లు తెలిపింది. ఫలితంగా సైబర్ దాడికి పాల్పడి కీలక సమాచారాన్ని తస్కరించే ప్రయ త్నం చేసినట్లు వెల్లడించింది. ఇరాన్ రివల్యూ షనరీ గార్డ్స్‌తో సంబంధం ఉన్న బృందాలు ఈ తరహా దాడులకు పాల్పడినట్లు పేర్కొంది. మరో ఘటనలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడిన ఓ కీలక నేత అకౌంట్‌లోకి లాగిన్ అయ్యేందుకు విఫలయత్నం చేసినట్లు తెలిపింది. మరోవైపు ట్రంప్‌పై దుష్ప్రచారమే లక్ష్యంగా నకిలీ వెబ్‌సైట్లను సైతం క్రియేట్ చేసినట్లు వెల్లడించింది. సామాజిక కార్యకర్తలుగా పేర్కొంటూ ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులను ప్రభావితం చేసేందుకు యత్నించినట్లు గుర్తించింది.



## భారత్- బంగ్లా సరిహద్దు పరిస్థితిపై పరిశీలనకు కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** బంగ్లాదేశ్- భారత్ సరిహద్దులో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వీటిని సమీక్షించేందుకు భారత్‌లో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. కల్లోలిత బంగ్లాదేశ్ మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్రప్రభుత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్ కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ -బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుంధ్ని అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ దక్షిణ బెంగల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్యసలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమకర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలుదేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## రష్యా సైన్యంలో ఇంకా 69 మంది భారతీయులు

### విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** రష్యా సైన్యంలో ఇంకా 69 మంది పౌరులు ఉన్నారని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంలో భారతీయులు కొందరు రష్యా సైన్యానికి సహాయకులుగా పని చేస్తున్న విషయం తెలిసిందే. వారిని తిరిగి స్వదేశానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం లోక్‌సభ ప్రశ్నోత్తర సమయంలో అడిగిన ప్రశ్నలకు ఈమేరకు వెల్లడించారు.'రష్యా సైన్యంలో భారతీయులు మొత్తం 91 మంది ఉన్నారు. అందులో ఎనిమిది మంది మృతి చెందగా 14 మంది తిరిగి వచ్చారు. మిగిలిన 69 మందిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ విషయమై స్వయంగా రష్యా విదేశాంగ మంత్రితో మాట్లాడాను. ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి మోడీ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించారు. భారత పౌరులు రష్యాసైన్యంలో సేవలందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అదే పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం సైతం ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండాల్సివస్తుంది. వేరే పనికోసం వెళ్లిన పౌరులు రష్యా సైన్యంలో ఇరుక్కున్నారని మేము భావిస్తున్నాం. వేరే పనికోసం సమస్యగా మారింది. ప్రభుత్వం సైతం ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండల్సి వస్తుంది. వేరే పని కోసం వెళ్లిన పౌరులు రష్యా సైన్యంలో ఇర్కుక్కున్నారని మేము భావిస్తున్నాం. రష్యా సైన్యంలో ఉన్న భారతీయులు ఎవరినైనా తిరిగి స్వదేశానికి పంపించేందుకు కృషి చేస్తానని ఆ దేశ అధ్యక్షుడు హామీ ఇచ్చారు. అని జైశంకర్ తెలిపారు.



## 'ఇప్పుడు నేనేం చేస్తున్నా?': సిబ్బందికి ఝలక్ ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, ఆగస్టు 9:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన విచిత్ర ప్రవర్తనతో మరోసారి చుట్టుపక్కల వారిని గందరగోళంలో పడేశారు. జ్ఞాపకశక్తిపై విమర్శలతో అధ్యక్ష అభ్యర్థి రేసు నుంచి ఆయన వైదొలగిన విషయం తెలిసిందే. తాజాగా శ్వేత సౌధంలో వరల్డ్ సిరీస్ విజయం తర్వాత టెక్సాస్ రేంజర్స్ గౌరవార్థం ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈస్ట్ రూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్సనలైజ్‌డ్ జెర్సీ, కౌబాయ్ బూట్లను బహుమతులుగా స్వీకరరించారు. అంతో హఠాత్తుగా ఆయన 'ఆల్‌రైట్.. ఇప్పుడు నేనేం చేస్తున్నాను' అని అంటూ చుట్టూ కొత్తగా చూశారు. దీంతో చుట్టుపక్కల వారికి ఏమీ అర్థం కాలేదు. అదే సమయంలో ఆయన మిలిటరీ సహాయకుడు అక్కడ ఉన్న అతిథులను వారి సీట్లలో కూర్చోవాలని అభ్యర్థించారు. దీంతో పాటు అధ్యక్షుడు అక్కడికి వెళ్లిపోతున్న ప్రకటించారు. దీంతో ఆయన అక్కడి నుంచి మెల్లగా పరిగెడుతున్నట్లు వెళ్లి అక్కడే ఉన్న పిల్లలతో మాట్లాడారు. బైడెన్ శ్వేతసౌధంలో కొనసాగడంపైనా ప్రత్యర్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్న వేళ తాజా ఘటన మరింత ఆజ్యం పోసింది. ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వం ఉపసంహరించుకొన్న నాటి నుంచి కొందరు రిపబ్లికన్లు, డెమొక్రాట్లు ఆయన దేశాన్ని పరిపాలించడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందులు వల్ల అమెరికా అధ్యక్షుడు బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు కొన్ని నెలల క్రితం ఓ కీలక నివేదిక వెల్లడించింది. ఒబామా హయాంలో ఉపాధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో దేశానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆయన ప్రైవేటు వ్యక్తులతో పంచుకున్నట్లు ఆరోపించింది. అయితే ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొనడం గమనార్హం. కుమారుడు బ్యూ బైడెన్ మరణానికి సంబంధించిన విషయాలు కూడా ఆయనకు జ్ఞాపకం లేవని దానిలో పేర్కొంది. కానీ జోబైడెన్ దీనిని ఖండించారు. మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు బైడెన్ సిద్ధమవుతున్న తరుణంలో వెలువడిన ఈ నివేదిక ఆయన్ను బాగా ఇబ్బంది పెట్టింది. ఆ తర్వాత మెల్లగా రేసు నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే.

## చైనా నౌకాశ్రయంలో భారీ పేలుడు



**బీజింగ్, ఆగస్టు 9:** చైనాలోని అత్యంత బిజీ పోర్టుల్లో ఒకటైన నింగ్బో-జౌషాన్ పోర్టులో ఆగి ఉన్న నౌకలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు తీవ్రతకు దాదాపు 2 కి.మీ. మేరకు షాక్‌వేవ్ ప్రయాణించిందని ది మిర్రర్ పత్రిక పేర్కొంది. ఇప్పటి వరకు ప్రాణ నష్టం వివరాలు తెలియరాలేదు. తైవాన్‌కు చెందిన యంగ్ మింగ్ మెరైన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన వైఎం మొబిలిటీ అనే కార్గోషిప్ మూడో టెర్మినల్‌లో ఆగి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చైనా న్యూస్ ఏజెన్సీ షిన్హువా కూడా దీనిని ధ్రువీకరించింది. ఈ నౌక గల్ఫ్ దేశాలకు రవాణా చేస్తుందని అధికారులు చెబుతున్నారు. పేలుడు జరిగే సమయానికి ఇందులో ప్రమాదకరమైన పదార్థాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పేలుడు నుంచి నౌక ఉద్యోగులు, ఇతర సిబ్బంది సురక్షితంగా బయట పడినట్లు అధికారులు పేర్కొన్నారు.

## ఎలమంచిలి మండల వైసీపీ ఖాళీ

ఎలమంచిలి, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఎలమంచిలిలో మండలంలోని ఎంపీటీసీలు వైస్ ఎంపీపీలు వైఎస్సార్ పార్టీ నుంచి జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ఎలమంచిలి మండలం వైస్ ఎంపీపీ రాజాన శేషగిరిరావు శిల్పాశెట్టి ఉమగణేష్, ఎంపీటీసీ శివలక్ష్మి సుధా సర్పంచ్ రాజాన సునీతలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ రాజాన శేష జనసేన పార్టీ అనుగుణంగా పనిచేస్తామని, మండలంలోని అభివృద్ధి చెందాలంటే ఒక ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సాధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎలమంచిలి పట్టణ మండలం జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలి

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఆదివాసి బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలని అందుకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మనం ఎక్కడ నుంచి వచ్చాం అన్న దానికంటే ఏమి సాధించాం అన్నదే ముఖ్యమని ఆదిశగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యతలో తరాలుకు ఆదర్శంగా ఉండాలని ఎంఎన్ హరేంధిరప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి కలెక్టరేట్ పరిపాలన అధికారి ట్రైబల్ వెల్ఫేర్ పరిపాలన అధికారి వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎంఎన్ హరేంధర ప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులు అయ్యి చాలా సాధించి చరిత్రలో వారి కొరకు కొన్ని పేజీలు కేటాయించుకున్నారని అదే తరహాలో గిరిజన విద్యార్థులైన మీరందరూ లక్ష్యాలు నిర్ణయించుకొని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరగలమని అన్నారు. మన పూర్వీకులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యువత వలన మాత్రమే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ముందుగా మనలో మార్పు ద్వారా సమాజ మార్పును కోరుకోవాలి అన్నారు. గిరిజన విద్యార్థుల చదవుతున్న పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు సాధారణ పాఠశాలలోను వారికి మౌలిక సదుపాయాలు అందించే దిశగా ఈ ఏడాది ఆచరణ ప్రణాళిక ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు పట్ల ప్రభావితం కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధ్యమై ఉన్నత స్థానాలను అధిరోహించడం జరుగుతుందని. ధైర్య సాహసాలు గల ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఏ సమాజం నుంచి మనం వచ్చామో వారిని అభివృద్ధి చేసే దిశగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధులైన మన పూర్వీకులను మనం గుర్తు చేసుకుని అల్లూరి సీతారామరాజు పోరాడారన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన విద్యార్థులు కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఆదివాసి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు తరమడంతో చెరువులో పడి యువకుడి మృతి

ఆరిలోవ, ఆగస్టు 9, ప్రభాతవార్త



రామకృష్ణాపురంలో ఓ యువకుడు చెరువులో పడి మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు వెంకోజిపాలెంలో నివాసముంటున్న బోర సాయినాథ్‌రెడ్డి (28) అనే యువకుడు తన స్నేహితులతో కలిసి రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న చెరువు ఒడ్డున రాళ్ళపై మద్యం సేవిస్తుండడంతో స్థానికులు ఆరిలోవ పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఆరిలోవ మొబైల్ సిబ్బంది అక్కడకు వెళ్ళి ముగ్గురు యువకుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఆలోపునే వారిని తరమడంతో ఇద్దరు యువకులు అక్కడ నుండి పారిపోయారు. సాయినాథ్‌రెడ్డి మాత్రం తప్పించుకోవాలని పారిపోయే ప్రయత్నంలో చెరువులో పడి గల్లంతయ్యాడు. అయితే సాయినాథ్‌రెడ్డి కూడా స్నేహితులతో కలిసి పారిపోయాడని పోలీసులు భావించారు. మరుసటి రోజు శుక్రవారం సాయినాథ్‌రెడ్డి మృతదేహం ఒడ్డుకు కొట్టుకొని రావడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు.

## కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభించిన సిఎంఆర్ షాపింగ్ మాల్

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త



తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ గ్రూప్ తమ 32వ షాపింగ్ మాల్‌ను మార్కెట్ రోడ్డు కరీంనగర్‌లో గురువారం భూంరెడ్డి హాస్పిటల్స్ డా.భూంరెడ్డి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా పలిమెల లక్ష్మీనరసింహారావు చైర్మన్ పలిమెల ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డా.వి సూర్యనారాయణ రెడ్డి, డా.భూంరెడ్డి హాస్పిటల్స్ డా.వి రమాదేవి కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 40సంవత్సరాలుగా ఏపీ, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్‌లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబ మంతటికి నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సీఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై వేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు అందిస్తుందన్నారు. సీఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ మాట్లాడుతూ తన 32వ షోరూమును కరీంనగర్‌లో ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ సినీతారలు పాయల్ రాజ్‌పుత్, సంయుక్త మీనన్ జ్యోతిప్రజ్వలన చేసి అన్ని సెక్షన్స్ తిరుగుతూ షోరూములో ఉన్న అన్నిరకాల డిజైన్లు పరిశీలించారు గత 40సంవత్సరాలుగా వస్త్రా వ్యాపార రంగంలో క్వాలిటీకి డిజైన్స్‌కు ప్రత్యేకత నిస్తూ తెలుగురాష్ట్రాలో అగ్రగామిగా నిలిచింది. సీఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలి షాపింగ్ మాల్ అని కొనియాడారు తమ ఫ్యాన్స్‌ను ఆటపాటలతో ఉర్రూతలూగించారు.

## రైల్వే టికెట్లు కోసం ఆన్‌లైన్ చెల్లింపులు

విశాఖపట్నం ఆగస్టు 9, ప్రభాతవార్త



వాల్తేరు డివిజన్‌లో ఆన్‌లైన్ చెల్లింపుల కోసం క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం నుండి ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఫీచర్ టిక్కెట్ కౌంటర్లలో అందుబాటులో ఉంటుంది. ఇందులో నుండి గూగుల్ పే, పేఫోన్‌తో పాటు ఇతర ప్రసిద్ధ యూపిఐ యాప్‌లను ఉపయోగించి సౌకర్యవంతంగా చెల్లింపులు చేయ్యావచ్చు. ఈ క్యూఆర్ సౌకర్యాం అందులో రావడంతో ప్రయాణికులు క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా వారి పేపర్‌లెస్ టిక్కెట్‌ను ఆన్‌లైన్‌లో కూడా కొనుగోలు చేయవచ్చు దీంతో సమయం ఆదా అవుతుంది.

## కన్యకాపరమేశ్వరి దేవస్థానం సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో 2024 సంవత్సరానికి ఇటీవల నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఉదయం దేవాలయ సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పైడా విద్యాసంస్థల అధినేత పైడాకృష్ణప్రసాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం వన్‌టౌన్‌లో రోడ్లు విస్తరణలో భాగంగా దేవాలయానికి సంబంధించిన ముఖ్యమైన ధ్వజస్తంభం, నవగ్రహ మండపం వంటివి కోల్పోయినందువల్ల దేవాలయ పునర్నిర్మిణం గావించవలసి ఉన్నందున ఈ తరుణంలో నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఆలయ కమిటీకి గురుతర భాధ్యత ఉందని, దేవాలయానికి కొత్త రూపుతీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. శుక్రవారం దేవస్థాన సంఘం ప్రస్తుత అధ్యక్షులు ఆరిసెట్టిదినకర్ అధ్యక్షతన జరిగిన మావేశంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రముఖ న్యాయవాది ఎంకె.వెంకటేష్ రెండవ పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరిశెట్టి దినకర్, అధ్యక్షునిగా పెనుగొఇండ కామరాజు, కార్యదర్శిగా దోమా వెంకట బాలాజీకుమార్‌లతో కోశాధికారిగా ప్రమాణస్వీకారం చేయించారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త



విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ సామాజిక న్యాయమహా శిల్పంపై దాడిచేసి ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్టుచేసి కఠినంగాశిక్షించాలని వైఎస్సార్సీపి మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజా విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ డిమాండ్ చేశారు. విగ్రహం మీద ఉన్న నామ ఫలకం (నేమ్ ప్లేట్లు) విరగ్గొట్టడాన్ని తీవ్రంగా ఖండించింది. ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై డాడిచేయడం దారుణమన్నారు. కార్పొరేటర్ చెన్న జానకీరామ్, వైఎస్సార్సీపి నాయకులు శివరామకృష్ణ, కొల్లుభీమరావు, సొండిసురేష్, బంగారి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## కూనవరం, విఆర్‌పురం మండలాల్లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కూనవరం, ఆగష్టు 9, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అల్లూరి జిల్లా కూనవరం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో గ్రామ గ్రామాన ఆదివాసి పతాకావిష్కరణలు జరిగాయి. మండలంలో కొండ్రాజుపేటలో మాజీ పార్లమెంట్ సభ్యుడు సోడి రామయ్య పతాకావిష్కరణ జరిపారు. టేకుబోరు సెంటర్‌లో మాజీ ఎంపిటిసి పాయం సత్యనారాయణ, పెదార్కూర్ గ్రామంలో యూత్ కమిటీ సభ్యులు, కోతులగుట్ట వద్ద జేఏసి గిరిజన సంఘం నాయకులు పతాకావిష్కరణ చేశారు. పలు గ్రామాల్లో జండా ఆవిష్కరణలు జరిగాయి. గిరిజన సంఘాల నాయకులు మాట్లాడారు. ఆదివాసిలందరూ ఐకమత్యంతో ఉండి మన చట్టాలను, హక్కుల కోసం పోరాడాలన్నారు. అలాగే 1/70 పటిష్టంగా అమలు జరిపాలని అన్నారు. గిరిజనులకు 100శాతం ఉద్యోగాలు రావాలన్నా జీఓ 3ను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు.

### విఆర్‌పురం మండలంలో..

విఆర్‌పురం మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రేఖపల్లి, విఆర్‌పురం, జీడిగుప్ప, అన్ని గ్రామాలలోనూ పతాకావిష్కరణలు జరిగాయి. గిరిజన సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. మండల తహశీల్దార్ కార్యాలయంనందు ఈ కార్యక్రమాలు జరుపుకున్నారు.

## చింతూరులో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**ఆదివాసి అమర వీరులకు ఘన నివాళి -గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఎ ద్వారా శ్రీకారం -ఉన్నత స్థాయిలో ఉన్నవారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి : ఐటిడిఎ పివో కావూరి చైతన్య**

చింతూరు ఆగష్టు 9 ప్రభాతవార్త



చింతూరులో ఐటిడిఎలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ నుండి చింతూరు సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. చింతూరు ప్రధాన కూడలిలోని ఆదివాసి అమర వీరులైన గంటందొర, మల్లుదొర, కొమరం భీం, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, చింతూరు జెడ్‌పిటిసి చిచ్చడి మురళి, ఎంపిపి అమల చేతుల మీదుగా పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. తరువాత గిరిజన సంఘం, ఆదివాసి సంఘాల జెండాలను ఎగరవేశారు. అక్కడ నుండి నేరుగా చింతూరు ఎస్.టి.కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైనారు. అనంతరం ఎపిఆర్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద వివిధ గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఆదివాసి విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు మాట్లాడుతూ ఏడాదికి ఒక్కరోజు జరిగే ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించటానికి ప్రతి ఆదివాసి బిడ్డ ముందుకు రావాలని, ఆదివాసిల హక్కుల కోసం, చట్టాల కోసం పోరాడే వేదికే ప్రపంచ ఆదివాసి దినోత్సవం అని, కొమరం భీం, గంటం దొర, మల్లుదొర, అల్లూరి సీతారామ రాజులు ఆదివాసిల హక్కుల కోసం పోరాడిన ఫలితంగా తమకు ఈనాడు కనీసం ఈ సౌకర్యాలు అయినా ఉన్నాయని, అమర వీరుల ఆశయ సాధనకు ప్రతి ఆదివాసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చింతూరు ఎయస్‌పితో రాహుల్‌మీనా, చింతూరు సిఐ గజేంద్రకుమార్, డిఎఫ్‌వో బబిత, ఎంపిడివో రవి, జెడ్‌పిటిసి చిచ్చడి మురళి, ఎంపిపి అమల, టిడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, సోడె మధు, ఆదివాసి సంఘాల నాయకులు జల్లి నరేష్, కుంజా శ్రీను, సోడె నారాయణ, తిమ్మ సాయి, కుర్సం సుబ్బారావు, దేశయ్య, జోగారావు, సోడె బాలకృష్ణ, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శుక్రవారం పెందుర్తి ఏరియా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యోగులు సభ్యులు గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ నగరంలో ర్యాలీ చేపట్టారు. ఈనేపథ్యంలో అధ్యక్షుడు కలే చిట్టిబాబు ప్రతి ఏటా క్రమం తప్పకుండా గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారంతో పాటు ఉద్యోగులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని విద్య వైద్య సదుపాయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గిరిజన నేతల గెటప్‌లుపు ఆకట్టుకున్నాయి. గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు అంజలి రామయ్య, గౌరవ అధ్యక్షుడు బాబూరావు కరుణాకర్ మహిళా అధ్యక్షురాలు తమర్ల గంగా భవానీ, ప్రధాన కార్యదర్శి చిట్టయ్య పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కొరకు అప్లికేషన్స్ స్వీకరణ

**-ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో**

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త



ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కొరకు అప్లికేషన్స్ స్వీకరించబడును తాయని తెలిపారు. బీజేపీ ప్రెస్ క్లబ్ నందు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ పరీక్షలకు టెన్త్, ఇంటర్ కొరకు స్టడీ సెంటర్ వన్ సిట్టింగ్ కొరకు సంప్రదించాల్సిన నెంబర్ 9063648888 కోరారు. ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్క పేద నిరుపేద బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులు అవసరం మేరకు అడ్మిషన్లు తీసుకొని టెన్త్ ఇంటర్‌వన్ సిట్టింగ్ ద్వారా ఉన్నత విద్యాభ్యాసం చేయుటకు అవకాశం కల్పించబడుచున్నాము. సింధూర ఎడ్యుకేషన్ అకాడమి ఫౌండర్ ప్రొ.దిక్ రెడ్డి ఆధ్వర్యంలో నడుపబడుతున్నటువంటి సంస్థలో కోచింగ్ అవగాహన సదస్సులు ఏర్పాటు చయడం జరిగింది. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు రాజగోడ్ యాతవ, ఎక్స్ కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు విశాఖ అధ్యక్షుడు డక్కిరి కుమారస్వామి సూరిబాబు ఆయితే శివకుమార్ సయ్యద్ ముస్తఫా పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ చట్ట రీత్యా నేరమని ఈ విషయంపై అవగాహన సమావేశం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు**

మధురవాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త



లింగనిర్ధారణ చట్ట రీత్యా నేరమని ఈ విషయంలో అన్ని డిపార్ట్‌మెంట్స్ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డా.పి.జగదీశ్వరరావు అన్నారు. గురువారం ఈ సమావేశంలో కలెక్టర్ హరేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్రావం సంబందించి అనుమతులు, ఆసుపత్రులలో జరిగే కాన్పులు వివరాలను ఏఎన్ఎంలు ద్వారా సేకరించాలని అన్ని అనుమతులలో జరిగే కాన్పులు వివరాలను ఏఎన్ఎం ద్వారా సేకరించాలని అన్ని ఆసుపత్రులకు స్కాన్ సెంటర్లు అనుమతులు ఉన్నది లేనిది పరిశీలించి తదుపరి సమావేశానికి తెలియాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పిసిఅండ్‌పిఎన్‌డిటీ యాక్ట్ డిస్ట్రిక్ట్ లెవెల్ మలిటీ మెంబర్ యప్రాయేట్ అథారిటీ డిస్ట్రిక్ట్ లెవెల్ ఆధారిటీ కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డా.పుర్ణేంద్రబాబు, డాల్ట్‌ఓ విశాఖపట్నం డా.ఎస్ జీవనరాణి, డైఓ డా.వాణి గైనకాలజిస్ట్ కేజీహెచ్ డా.చక్రవర్తి, పిడియాట్రీషియన్ డా.పి బుజ్జిబు రేడియోలజిస్ట్ కె.జగదీశ్వరరావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశ్వరి సిఎల్ దిశా పోలీస్ స్టేషన్ ఎల్‌వి రమణి వెంకటరావు ఏపిఆర్ఓ సునీల్ ఏపిఆర్ఓ డా.బి ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి డెమో బి.నాగేశ్వరరావు కె.శివాజీ కన్సులటంటెడెమ్ విభాగ సిబ్బంది నాగభూషనం పాల్గొన్నారు.

## వివాహాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త



ఈనెలలో జిల్లాలో జరిగే వివాహాల్లో బాల్య వివాహాలు జరగకుండా జిల్లా అధికా రులు, సిబ్బంది ప్రత్యే దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీచేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్సీపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం. పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 10, 11,15,17, 18,22,23,24,28 తేదీల్లో వివాహాలు జరుపుకునేందుకు శుభ మూహుర్లాతని, అలాగే 17,18 తేదీల్లో అత్యంత అనుకూల శుభముహూర్తాలని బహుళ ప్రచారం జరుగుతోదని అన్నారు. ఆయా ముహూఉర్తాల్లో ఎట్టిపరిస్థితుల్లోను బాల్యవివాహలు జరగకూడదనే లక్ష్యంతో కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ, దేవాదాయ ధర్మాదాయ, పోలీసు, వార్డుల సచివాలయ శాఖలకు, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, పంచాయితీరాజ, మున్సిపల్, సమాచార పౌరసంబం ధాల శాఖ, జిల్లా బాలలసంరక్షణ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు చెప్పారు. బాల్య వివాహాలకు పాల్పడితే క్రిమినల్‌చర్యలు చేపట్టేలా జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులకు సిఫార్సులు చేయనున్నట్టు గొండుసీతారాం తెలిపారు.

## బాల్యవివాహాల నిరోధం అందరి బాధ్యత

**ప్రత్యేక సమావేశంలో మండలస్థాయి అధికారులు**

కొయ్యూరు, ఆగస్టు9, ప్రభాతవార్త



బాల్యవివాహాలను అరికట్టడం అందరి బాధ్యతని పలువురు మండలస్థాయి అధికారులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ విజయకుమారి నేతృత్వంలో బాల్యవావాహాల నిరోధించే అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇకపై ప్రతీనెలా రెండో శుక్రవారం, అలాగే మొదటిశుక్రవారం పంచాయితీ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహించ నున్నట్టు సిడిపిఒ విజయకుమారి వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ సీతారాం, ఎంఇఒ రాంబాబు, వైద్యశాఖ పిహెచ్ఎన్, వెలుగుసిసి, హెచ్ఎస్‌డిటి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసిన ఎస్ఐ

రాజవొమ్మంగి, అగష్టు 9, ప్రభాతవార్త



రెండు మండలాల మద్య అటవీప్రాంతంలో బోనంగిపాలెం గ్రామంలో ఉంది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అక్కడ ఉన్న గిరిజనులు తోకలిసి జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు, సిబ్బంది సహపంక్తి భోజనాలను చేసారు. అక్కడ ఉన్న గిరిజన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను ఎస్ఐఅందించారు. మీరంతా బాగా చదివితే మీప్రాంతమంతా మరింత అభివృద్ధి జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈగ్రామం రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల మద్యలో గల అటవీప్రాంతంలో ఉంది. కనీసం చదువుకోవాలంటే ఐదు కిలోమీట ర్లుపైనే అటవీమార్గం గుండా వెళ్ళాలి, అంగన్వడీ కేంద్రం లేదు. మినీ అంగన్‌వాడీ కేంద్రం ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది.

## కరుదేవపాలెంలో గంగాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

రాజవొమ్మంగి, అగష్టు 9, ప్రభాతవార్త



చికిలింత పంచాయతీ కరుదేవపాలెం గ్రామంలో శుక్రవారం వనవాసీ ధర్మరక్షా సమితి రాజమహేంద్రవరం వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గంగాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో 300 మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో పెద్దలు కాకర శంకురమయ్య, కొచ్చా భద్రయ్య, బచ్చలి వీర్రాజు, కొచ్చా వీర్రాజు, చలుమర్తి విశ్వనాథ్‌రెడ్డి, కొప్పిలి శ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు మురళి, దినేష్ లాల్, సుబ్రమణ్యం, తేజ, రామకృష్ణ పాల్గొన్నారు.

## లంచ రహితంగా కేజీహెచ్

7వ పేజీ తరువాయి...

డిజిటలైజేషన్ మిషన్ విధానం అమలు చేస్తున్నామని దీనివల్ల రోగుల వివరాలు ఏ రాష్ట్రంలోనైనా తెలుసుకోవచ్చని చెప్పారు. భౌతికకాయలు తీసుకెళ్లే మహాప్రస్థాన వాహనాల డ్రైవర్లు, ఇన్చార్జులు నోడల్ ఆఫీసర్ల నెంబర్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాజువాలిటీలో గుండెరావు వంటి దని అక్కడ సంస్కరణలు తీసుకొస్తున్నామని హెచ్ఓడీలు ఇతర సిబ్బంది సహాయానికి విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఓపీకి రోజూ 2800మంది వస్తున్నారని వారికి తగు సహాయకులను నియమిస్తున్నామని చెప్పారు రక్త ఇతర పరీక్షల వివరాలు రోగుల సెల్‌ఫోన్లకు మెసేజ్ రూపంలో పంపిస్తామని దీనివల్ల నేరాలలో వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. కేజీహెచ్‌లో రోగులకు వైద్యసేవలు విషయమై అన్ని చర్యలు చేపడుతున్నామని చెరో ఎనిమిది హెల్ప్‌డెస్కులు, కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఆపరేషన్ థియేటర్లు ఇంటెన్సివ్ కేర్ సెంటర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నామని పిల్లల వార్డు పక్కనా వాహనాల పార్కింగ్‌కు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసుపత్రిలో సంస్కరణలు అమలు చేస్తున్నామని ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందాలన్నదే తమ ఉద్దేశమని మరోవైపు ఆసుపత్రిలో ప్రతి వార్డును ఎప్పటికప్పుడు శుభ్రపరచే చర్యలు ప్రారంభించామని శిథిలావస్థ భవనాలు తొలగించి జిల్లా పరిషత్ సర్వ సభ్యసమావేశాలకు విధిగా హాజరవుతామని అభిప్రాయాల మేరకు మార్పులేని కూడా సంస్కరిస్తున్నామని చెప్పారు. ఆసుపత్రి ఆర్ఎంఓ ధవళ భాస్కరరావు పాల్గొన్నారు.

## మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

విశాఖసిటీ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూపర్‌స్టార్ ప్రిన్స్ మహేష్‌బాబు 49వ జన్మదిన వేడుకలు దొప్ప రమణ, కాకి సోంబాబు, జోగేంద గణేష్, ఏం బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ విచ్చేశారు. ముందుగా అసోసియేషన్ సభ్యులు శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని పూలవర్షం బాణసంచాలత మోతలతో ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా వంశీకి దుశ్శాలువ గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పరస్పరం తినిపించి ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విశాఖ సిటీ వైడ్ సూపర్‌స్టార్ కృష్ణ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం కౌంటర్ ప్రారంభించి అభిమానులందరికీ అన్నదాన వితరణ చేపట్టారు. ఈసందర్భంగా శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా ఘట్టమనేని మహేష్‌బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భగవంతుడు ఆయనకి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలి అని అన్నారు. కష్టం అనే మాట వినిపిస్తే ముందు పరిగెత్తే సూపర్‌స్టార్ కృష్ణ కుటుంబం అని ఎంతో మంది చిన్నారులకు ప్రాణదానం చేస్తున్న ప్రిన్స్ మహేష్‌బాబు భగవంతుడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని అన్నారు. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమం చేపట్టిన విశాఖ సిటీ వైడ్ సూపర్‌స్టార్ కృష్ణ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్‌ని అభినందించారు. మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అభిమానులు కుమారి త్రైలు పాల్గొన్నారు.

## 16న ఫైనాన్స్ కమిషన్ సదస్సు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సుకు హాజరుకానున్న కమిషన్ బృందానికి సదస్సు ప్రాంగణం నందు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగు ఏర్పాట్లు నిర్వహించాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆంధ్రా యూనివర్సిటీ ఐఏఎం వేదిక ప్రాంగణంలో ఆగస్టు 11నుంచి 13వరకు నిర్వహించే 16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సు నిర్వహణ పనులను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో కలిసి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 16ఫైనాన్స్ కమిషన్ బృందం విశాఖ నగరానికి వస్తున్న సందర్భంగా అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ కమిషన్ బృందానికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆంధ్రా యూనివర్సిటీ ఐఏఎంలో జరిగే సదస్సుకు హాజరైన ప్రతినిధుల బృందానికి వసతితో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి ఈకార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలన్నారు. జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, ఐఏఎం డైరెక్టర్ చంద్రశేఖర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ -1, అజిత, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వై శ్రీనివాసరావు జోనల్ కమిషనర్ వి.విజయలక్ష్మి, పీవీసిడి ప్రసాదరావు, ఆర్డీవి కృష్ణ ఎస్ఈ మెకానిక్ కృష్ణారావు పాల్గొన్నారు.

## ఆదివాసీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

అనకాపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఆదివాసీ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. శుక్రవారం వి.మాడుగుల మండలం తాటిపర్తి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థినీ లు ఆమెకు సంప్రదాయ ఆదివాసీ నృత్యాలతో స్వాగతం పలికారు. విద్యార్థినులు ప్రదర్శించిన గిరిజన ఉత్పత్తులు (క్రాఫ్ట్, సైన్స్ ప్రాజెక్టుల ను ఆమె తిలకించారు. గిరిజన ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఆదివాసీ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి కల్యాణం నాన్ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గిరిజన సంక్షేమ జిల్లా అధికారిణి, వి.నాగశిరీష, ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ బి.శివరామకృష్ణ మండల తహశీల్దార్ పీవీ రత్నం ఎంపీడీవో కాశీప్రసాద్, ఈవోఆర్డి మీనాకుమారి పాల్గొన్నారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష ఔదార్యం

రంపచోడవరం ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజనులకు అంబులెన్స్ కానుకగా ఇచ్చిన రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి విజయభాస్కర్ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి గిరిజనుల కష్టాలను దగ్గర నుంచి చూసిన ఎమ్మెల్యే శిరీషదేవి తాను అంగన్వాడీ టీచర్‌గా ఉద్యోగం చేస్తూ కొనుక్కున్న బొలెరో వాహనాన్ని అంబులెన్స్‌గా మార్చి గిరిజనులకు సహాయ పడాలని నిర్ణయించుకున్నారు. మైదాన ప్రాంతాలలో ఆసుపత్రులలో చనిపోయిన గిరిజనుల కుటుంబ సభ్యులను ఇంటి వద్దకు తీసుకురావడానికి ఐదు నుంచి రూ.20వేల వరకు ఖర్చు పెడుతున్నారని తమ దృష్టికి రావడంతో ఈనిర్ణయం తీసికున్నట్లు తెలిపారు. తాను కోనుక్కన్న బొలెరో వాహనాన్ని అంబులెన్స్‌గా మార్చి ఆదివాసీ దినోత్సవం రోజున అంబులెన్స్ సర్వీసులు ప్రారంభంచడం జరిగిందని తెలిపారు. రంపచోడవరంలో ఈ అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని ఎవరికి అవసరం ఉన్న ఉచితంగా పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని ప్రజలకు తెలిపారు. అంబులెన్స్ ఏర్పాటుపై ఆదివాసీలు సంతోషం వ్యక్తం చేశారు.

## విశాఖ - సికింద్రాబాద్ వందేభారత్ షెడ్యూల్‌లో మార్పు

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

రైల్వేశాఖ ఆధ్వర్యంలో విశాఖ-సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ రైలు షెడ్యూల్‌లో అధికారులు మార్పులు చేశారు. డిసెంబర్ 10 నుంచి ఈ రైలుకు ప్రతి మంగళవారం ఇక సెలవు ప్రకటించారు. ఆదివారం పూర్తి స్థాయిలో నడుస్తుంది. గతంలో వారంతపు సెలవు ఉండేది అంటే వారం రోజుల్లో సోమవారం నుండి శనివారం వరకూ నడిచి ఆదివారం సెలవు ఉండేది ఇప్పుడు అది మంగళవారంకు ప్రయాణికుల సౌకర్యార్థం మార్చారు.

కెనరా బ్యాంక్ Canara Bank
డాబాగార్డెన్స్ బ్రాంచ్ (0620)
విశాఖపట్నం. ఫోన్: 99384 39156.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, నోటీసులు పంపినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా తేది 19.08.2024 మ॥ 3.00 గం॥లలోగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంక్‌కు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో తేది. 19.08.2024 సోమవారం సా॥ 4.00 గం॥లకు బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 620836004761 | బలిజిపల్లి శ్రీ రామకృష్ణ, 26 15 21/B, పద్మావతి నిలయం, విశాఖపట్నం | 66.2 గ్రా |

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనువారు 19.08.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "కెనరా బ్యాంక్, దాబాగార్డెన్స్ బ్రాంచ్" పేరున కెనరా బ్యాంక్ డి.డి. తీయవలెను. (2) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (3) మరిన్ని వివరములకు బ్రాంచ్‌ను సంప్రదించండి. ఫోన్: 9938439156.

తేది: 09.08.2024, ప్రదేశం: విశాఖపట్నం సం/-బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Pavani Tayi** W/O Ravi Chandra Tayi R/O 6-180, Ramareddy Nagar, Kakinada, changing my name from Pavani Tayi to Tayaru Pavani Tayi W/O Ravi Chandra Tayi henceforth being called as **Tayaru Pavani Tayi** for all purposes. (Ro.No.19034)

★ I, **YALLAMILLI SATYA DURHGA PRASAD** S/O YALLAMILLI JAGAN MOHAN RAO (LATE) R/O 64-7-20/1, SETTIBALIJI STREET, PRATHAP NAGAR, KAKINADA, changing my name from YALLAMILLI SATYA DURHGA PRASAD to YALLAMILLI SATYA DURGA PRASAD BABU S/O YALLAMILLI JAGAN MOHAN RAO (LATE) henceforth being called as **YALLAMILLI SATYA DURGA PRASAD BABU** for all purposes. (Ro.No.19096)

★ I, **YALLAMILLI LAXMI** W/O YALLAMILLI JAGAN MOHAN RAO (LATE) R/O 64-7-20/1, SETTIBALIJI STREET, PRATHAP NAGAR, KAKINADA, changing my name from YALLAMILLI LAXMI to YALLAMILLI LAKSHMI W/O YALLAMILLI JAGAN MOHAN RAO (LATE) henceforth being called as **YALLAMILLI LAKSHMI** for all purposes. (Ro.No.19095)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



# చంద్రబాబును కలిసిన బుద్ధ

అనకాపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని నిర్ణయించడానికి మధ్యాహ్నం మూడు గంటలకి ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో విశాఖ అనకాపల్లి జిల్లా పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో పాల్గొనడడానికి ఉదయం ఉండవల్లికి బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటలకు ముఖ్యమంత్రిని కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సచివాలయ కార్యదర్శులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేస్తున్నప్పటికీ జగన్‌రెడ్డి తప్పుడు అపోహలు కలిగిస్తున్నారని, వాటిపై ఎక్కడికక్కడ పార్టీ క్యాడర్ లబ్ధిదారులకు నివృతం చేస్తున్నారని తెలిపారు.

## బాబుకు శిరోభారంగా మారిన

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక

- తుది జాబితాలో గండి బాబ్జీ, పీలా గోవింద

- నేడు అభ్యర్థి పేరు ప్రకటన





అనకాపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శిరోభారంగా మారింది. అభ్యర్థి ఎంపికలో సస్పెన్స్ ఇంకా కొనసాగుతూ వస్తోంది శుక్రవారం ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. అయితే అభ్యర్థిఎంపికలో ఏకాభిప్రాయం మాత్రం రాలేదు. కొంతమంది నాయకులు సమావేశంలోనే కాకుండా విడిగా కలిసి ఫలానా అభ్యర్థి అయితే బాగుటుందని సూచించారు. చాలామంది నాయకులు తమ ప్రాంతానికి చెందిన నాయకుని పేరు సూచించినప్పటికీ చివరరకు మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి పీలా గోవింద సత్యనారాయణ పేర్లు ఫైనల్ అయినట్లు సమాచారం కూటమి నాయకులు అభ్యర్థి ఎంపిక విషయమై గాజువాక, విశాఖలో సమావేశాలు నిర్వహించినప్పటికీ ఏకభిప్రాయం రాలేదు. దీంతో ఉండవల్లిలో బాబు సమక్షంలో సమావేశం తప్పలేదు ఇక్కడ కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయినట్లు తెలిసింది పెందుర్తి, భీమిలి నియోజకవర్గాలకు చెందిన నాయకులతో పాటు జివిఎంసీ నాయకులు గండి బాబ్జి పేరును ఎక్కువ మంది సూచించినట్లు తెలిసింది. అనకాపల్లి జిల్లాకు చెందిన నాయకులు అధికశాతం మంది పీలా గోవిందు పేరు సూచించినట్లు తెలిసింది. అలాగే గాజువాక నియోజకవర్గం అల్లూరి జిల్లాకు చెందిన నాయకులు గండి బాబ్జి , పీలా గోవింద పేరును ప్రతిపాదించారు. దీంతో అభ్యర్థి ఎంపిక బాబుకు శిరోభారంగా మారింది. వాస్తవానికి శుక్రవారం మధ్యాహ్నం అభ్యర్థి పేరును ప్రకటించాల్సి ఉంది. అయితే ఏకాభిప్రాయం రాకపోవడం అభ్యర్థి ఎంపికలో గ్రూపులుగా విడిపోవడంతో అభ్యర్థి ఎంపిక శనివారానికి వాయిదా పడింది. అయితే తుది నిర్ణయం అధినేతదే అని ఆయన ఎవరి పేరు ప్రకటించినా కట్టుబడి ఉంటామని దేశం నాయకులు చెబుతున్నారు.

## రంపచోడవరం ..

# ఎమ్మెల్యే శిరీష ఔదార్యం

- గిరిజనుల కోసం అంబులెన్స్ కొనుగోలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆదివాసీలు





6లో

# మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



6లో

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరు
- కేక్ కటింగ్‌లు, పలుచోట్ల అన్నసమారాధనలు, సేవాకార్యక్రమాల నిర్వహణ
- పెద్దసంఖ్యలో అభిమానులు, కూటమి శ్రేణులు రాక

# లంచ రహితంగా కెజిహెచ్

- ఆసుపత్రి సూపరింటెండెంట్ శివానంద్



విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

సానిక కేజీహెచ్లో ఇక లంచాలకు తావు లేదని ఇందుకు పాల్పడేవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కేజీహెచ్ సూపరిటెండెంట్ డాక్టర్ కె శివానంద వెల్లడించారు. కేజీహెచ్‌లోని తన ఛాంబర్లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్లు, రోగుల మధ్య అనుబంధం పెరిగేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోగుల ఆసుపత్రిలో పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు వస్తున్నాయని దీంతో కలెక్టర్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ సెంటర్ను ఏర్పాటు చేశామని తెలిపారు. 08912590100, 2590102 నంబర్లకు ఫిర్యాదు చేస్తే అందుకు బాద్యులైన వారిపై చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు. కేజీహెచ్‌లో జనజనన మరణ ధృవపత్రాలు జారీ విధానాన్ని క్రమబద్ధీకరిస్తున్నామని పలు సందర్భాలలో మృతుల విషయమై ఇద్దరు భార్యలు క్లైమ్ చేస్తున్నారని ఆధార్ కార్డులు కూడా సక్రమంగా ఉండడం లేదని ఈ పరిస్థితులను చక్కదిద్ది అర్హులకు న్యాయం చేయదలచినట్లు చెప్పారు. ప్రధానమంత్రి రూపకల్పన చేసిన ఆయుష్మాన్ భారత్ – మిగతా 6లో

# ఆదివాసీలు ఉన్నతస్థాయికి చేరాలి



6లో

- విశాఖ జిల్లా కలెక్టర్ హరిందర ప్రసాద్
- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



6లో

## ఆదివాసీ విద్యార్థులు ..

## ఉన్నత శిఖరాలు

# అధిరోహించాలి

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# ఎలమంచిలి మండల వైసిపి ఖాళీ

- ఆ పార్టీ ఎంపిటిసిలు, వైస్ ఎంపిపిలు జనసేనలో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



6లో

## 16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సుకు

# పటిష్ట ఏర్పాట్లు చేయాలి



6లో

- కలెక్టర్ హరేందిర ప్రసాద్
- జెసి మయూర్ అశోక్‌తో కలిసి సమీక్ష సమావేశం

## ఎంపీటీసీ దుర్గను అభినందించిన జగన్ మోహన్ రెడ్డి..



**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

మండలంలోని పెద్ద దొడ్డిగల్లు ఎంపీటీసీ గొర్ల దుర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు గొర్ల గోవిందులను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద దొడ్డి గల్లు ఎంపిటిసి పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చిన విషయాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు కష్టానికి తగ్గట్టు అభినందించారు. ఆయన మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు ,అల్లాడ కొండబాబు ఉన్నారు.

## అన్నా రామకృష్ణ బాగున్నావా? ఆప్యాయతగా పలకరించిన జగన్మోహన్ రెడ్డి..

**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



తాడేపల్లిలోని కలిసిన మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణను అన్నా రామకృష్ణ బాగున్నావా.. అంటూ జగన్మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో కష్టపడి పని చేయాలని బొత్స విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని రామకృష్ణ ఆదేశించారు.

## బాగున్నావా బంగార్రాజు...



**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకుడు, మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజును రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పరిచయం చేయగా బాగున్నావా బంగార్రాజు అంటూ ఆప్యాయదుగా పలకరించారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ప్రత్యేక తనిఖీలు

**ఆనందపురం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణుకు పీఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వైద్య అధికారులు ఎం.గంగు నాయుడు, షహనాజ్ సాధియ 60 మంది గర్భిణిలకు వైద్య సేవలు అందించి అవసరమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ప్రతీ నెల 9,10 తేదీలలో తనిఖీలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, పార్వతమ్మ, స్టాఫ్ నర్సు రాజేశ్వరి,ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు, ఫార్మసీ అధికారి జయకుమార్ పాల్గొన్నారు.

## సీతం, ఎం.ఎస్.హెచ్ అకాడమీ ఇన్ రీసెర్చ్ పుదుచ్చేరి మధ్య అవగాహన ఒప్పందం (ఎం. ఓ.యు)



**మాధవధార, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం) మరియు ఎం.ఎస్.హెచ్ అకాడమీ ఇన్ రీసెర్చ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ, సీతం కళాశాలలో అధ్యాపకుల కోసం సదస్సు నిర్వహించడం, సదస్సు అమలు చెయ్యడానికి అవసరమైన బాధ్యతలను వివరించడం, అధ్యాపకుల కోసం ఆధునిక సాంకేతికతలపై దృష్టి సారించేలా బోధన అవలంభించడం ఈ అవగాహన ఒప్పందం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ అవగాహన ఒప్పందం ద్వారా అధ్యాపకుల పరిశోధన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయన్నారు. డైరెక్టర్ డాక్టర్ ఎం.శశి భూషణ రావు సమక్షంలో సీతం ప్రిన్సిపాల్ మరియు ఎం.ఎస్.హెచ్ అకాడమీ ఇన్ రీసెర్చ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి.రాజ సంతోష్ కుమార్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్ ) డాక్టర్ టి.డి.వి.ఎ నాయుడు, ఆర్.అండ్.డి డీన్ డాక్టర్ వై. నరేంద్ర మరియు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో అంబలి తాగిన కలెక్టర్

### తుడుం దప్పు కొడుతూ పీ ఓ అభిషేక్ సందడి:

**పాడేరు, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు పాడేరు ఐ టి డి ఎ ఆధ్వర్యంలో పాడేరు– తలరిసింగి – గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్టేడియం ఆవరణలో వెలుగు – వన్ ధన్ వికాస్ కేంద్రాలు ఆధ్వర్యంలో వివిధ రకాల కాయగూరలు,పండ్లు,మహిళలు తయారు చేసిన వివిధ రకాల చింతపండు తయారు చేసిన కేక్ ప్యాకెట్లను,పసుపు ఇతర వస్తువులతో కలెక్టర్,జెసి,పీ. ఓ తదితరులు పరిశీలించారు. వన్ దన్ వికాస కేంద్రాలు సిడి పిండి(రాగి) తో వండిన రాగి జావను(అంబలి) అక్కడ ఉన్న సిబ్బంది గ్లాసుల్లో పోసి కలెక్టర్ దినేష్ కుమార్,జే సి డా.అభిషేక్ గౌడ్,పీఓ అభిషేక్ ఇవ్వడంతో అంబలిని త్రాగి రుచి చూశారు గిరిజన సంప్రదాయ నృత్య ప్రదర్శనలలో భాగంగా తుడుం దప్పును ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ కొడుతూ సందడి చేశారు.

## బంగ్లామెట్ట పాఠశాలకు దాతల వితరణ : ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు



**భీమునిపట్నం ఆగస్టు, 9, ప్రభాతవార్త**

స్థానిక ఒకటవ వార్డు, జివియంసి, ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్టకు ఒకటవ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ పరిమి భువనేశ్వరి పాఠశాల విద్యార్థులకు రూ.10 వేలు విలువైన నోటు పుస్తకాలు, నేప్కిన్లు అందజేశారు. తమ్మిన సూరిబాబు మూడు వాటర్ టిన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల, వైస్ చైర్మన్ పందిరి ప్రవీణ్ కుమార్, కో ఆప్టెడ్ సభ్యులు తమ్మిన సూరిబాబు, తమ్మిన అశోక్ పందిరి తారకాష్, ప్రీతమ్, కొప్పల కృష్ణ ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపశిల్పి పై పచ్చమూకలు దాడిని ఖండించిన జగ్గుపల్లి

**భీమునిపట్నం ఆగస్టు, 9, ప్రభాతవార్త**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజక న్యాయ మహాశిల్పంపై అధికార మదంతో పచ్చమూకలు చేసిన చీకటి దాడిని ఖండిస్తూ శుక్రవారం తగరపువలస అంబేద్కర్ విగ్రహం వద్ద 1వ వార్డు వైసిపి పార్టీ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం పూల మాలలు వేసి పాలిభిషేకం చేసి జైభీమ్ నినాదాలతో హొరెత్తించారు దాడిచేసిన వారిపై అట్రాసిటీ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులు ఐక్యతను దెబ్బతీయలేరని, అంబేద్కర్ అనేది పేరు మాత్రమే కాదు అది సామాజిక అభ్యున్నతి నినాదం తో కూడిన విదానం అని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అక్కరమాని రామానాయుడు – జీ.వి రమణ – పందిరి విజయ్ కుమార్ – సిమ్మల ప్రశన్న – తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో రాజేష్



**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

మండలంలోని చిన్న తీనార్ల కు చెందిన గరికిన రాజేష్ రహదారి పక్కనున్న పేదలకు ఆహర పొట్లాలు ప్రతివారం పంపిణీ చేసి సేవలు ముందుకు నడుస్తున్నారు. నక్కపల్లి మండలజనసేన పార్టీ యూత్ నాయకుడు పుట్టిన రోజు సందర్భంగా అడ్డరోడు తో పాటు నక్కపల్లి పరిసర ప్రాంతల్లో ఉన్న 65 మందికి భోజనాలు పంపిణీ చేశారు. రాజేష్ మాట్లాడుతూ నేను ఆటో నడుపుతూ వచ్చిన ఆదాయంలో కొంత పేద లకు భోజనాలు పెట్టాలని నిర్ణయించానని ఆ విధంగా ప్రతి వారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

## ఢిల్లీలో కేంద్ర సహాయమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలసిన కేఎన్ఆర్

**గాజువాక, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



న్యూఢిల్లీ సంచార్ భవన్ లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి, టెలికమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో కూటమి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) బృందం తదితరులు మర్యాదపూర్వకంగా కలిసారు. విశాఖ జిల్లా గాజువాకలో టెలికమ్యూనికేషన్ శాఖకు చెందిన ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

## అడ్డాకుల గిడుగులు ధరించి.. తుడుం దప్పు కొడుతూ...



**పాడేరు, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లో గిరిజన సంప్రదాయ నృత్యాలతో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా దినోత్సవ వేడుకలు ప్రారంభోత్సవాన్ని అడ్డాకులతి తయారు చేసిన గుడుగుల టోపీని ధరించి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ప్రాజెక్టు అధికారి అభిషేక్ తుడుం దప్పు కొడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని హర్షాద్వారాలు మధ్య ప్రారంభించారు ∩ గిరిజన సంప్రదాయ విల్లంబును కలెక్టర్ దినేష్ కుమార్ చేతపట్టి విల్లంబును గురిపెడుతూ వేడుకలను ఘనంగా ప్రారంభించారు అడ్డాకుల గిడుగుల టోపీని జెసి డా.అభిషేక్ గౌడ్ తో పాటు కలెక్టర్, పి ఓ ముగ్గురు ఐఎఎస్ లు ధరించడం తో సభకులను ఆకట్టుకుంది.

## నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివాసుల జెండా ఆవిష్కరణ....

**ఎటపాక, ఆగస్టు,9, ప్రభాతవార్త**



ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివాసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వారి అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణు ప్రియ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి- వ్యవసాయ అధికారి ఉమాప్రసాద్



**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

మండలంలోని ఉద్దండపురము ఆర్ఎస్‌కేలో రైతు సేవా సిబ్బందికి ఈ పంట నమోదుపై శిక్షణ కార్యక్రమాన్ని ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అన్నదాతకు ప్రభుత్వ పథకాలందాలంటే ఈ పంట నమోదు తప్పకుండా చేసుకోవాలన్నారు.

## వైసీపీని వీడిన కర్రీ శివ...



**ఎలమంచిలి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సామలింగంపాలెం చెందిన వైసిపి సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రి శివ ఆ పార్టీని వీడి మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు

## ఆదివాసులకు స్వయంపాలన అందించాలి

**ఎటపాక, ఆగస్టు,9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని దమ్మక్క గూడెంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమరం భీం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ఆదివాసి జెండా ను ఆవిష్కరించారు.అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ.... ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసులు ఘనంగా జరుపుకునే జెండా పండుగ , ఆదివాసి హక్కుల పండుగ " ప్రపంచ ఆదివాసి దినోత్సవం " అని అన్నారు. ఆదివాసులకు గుండె కాయ లాంటి పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం ,1/70 చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు అలాగే ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో అధికరణ 29 (1 ) ప్రకారం అంతరించిపోతున్న ఆదివాసి కోయ (గోండి) భాషాలు పరిరక్షణకు, సంస్కృతి సంప్రదాయాలు కాపాడటానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి కూర నాగేశ్వరావు, కుర్స%శీ% రాజమ్మ, ఊకె కాంతమ్మ, కదల స్నేహ, మడకం భద్రమ్మ ,బుటారి రుక్మిణి, సోడే నాగమణి, కదల కొండమ్మ , సూత్రు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి తాసిల్దారుగా 'అంబేద్కర్'



**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

నక్కపల్లి తాసిల్దార్ గా అంబేద్కర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తూ ఎన్నికల నేపథ్యంలో బదిలీపై శ్రీకాకుళం జిల్లా బూర్జు మండలానికి బదిలీపై వెళ్లారు ఎన్నికల అనంతరం తిరిగి మళ్లీ అంబేద్కర్ ను ఇక్కడకు నియమించారు. ఆ మేరకు ఇప్పటివరకు ఇన్చార్జిగా ఉన్న సత్యనారాయణ నుంచి అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు అంబేద్కర్ ను మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో ఉప తాసిల్దార్ బివిఎస్ సత్యనారాయణ, రిసర్వే డిటి ఈశ్వరరావు, ఎలక్షన్ డిటీ చైనులు, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ ,సందీప్, కంప్యూటర్ సెక్షన్ శ్రీను తదితరులు కలిసిన వారిలో ఉన్నారు ఆయనతోపాటు వేంపాడు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు ,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ,మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావులు కలసిన వారిలో ఉన్నారు.

## మహేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**అనకాపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ప్రముఖ సినీనటుడు ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి పట్టణ మహేష్ బాబు ఫాన్స్ ఆధ్వర్యంలో అనకాపల్లి సత్యనారాయణ థియేటర్లో పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం చేసారు. పట్టణ అధ్యక్షుడు పీలా రాజేష్ ,బొచ్చు శ్రీనివాసరావు, కాండ్రెగుల శ్రీను,ఆళ్ల మాధవరావు,సాయి ఆధ్వర్యంలో థియేటర్ అధినేత కొణతాల రామలింగ స్వామి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహేష్ బాబు ఫ్యాన్స్ టీం ఆధ్వర్యంలో పుట్టిన రోజు కేక్ కట్ చేసి అభిమానులకి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దొడ్డి అప్పారావు, పూడి రాజు, లోవరాజు, సతీష్, శివ, షరీఫ్, గణేష్, రాజు, కుమార్, రెడ్డి, సాయి ప్రసాద్, రాజునాని, మోహన్, సాయి, శివ, నవీన్, ప్రిన్స్ నాని, నాని ఉపేంద్ర తదితరులు పాల్గొని భారీఎత్తున బాణా సంచా కాల్చి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు పి.చందు ప్రత్యేక అతిది గా పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం ....



**ఎటపాక, ఆగస్టు,9, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ. పట్టుచీర కన్నాపురం లక్ష్మీపురం గ్రామాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ భాస్కర్ల ఆదేశాలు మేరకు ఎటపాక మండలం, లక్ష్మీపురం గ్రామపంచాయతీ లోని పట్టుచీర గ్రామంలో తెలుగుదేశం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కణితి మధు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఆదివాసి సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆదివాసి సంఘం ప్రాముఖ్యత గూర్చి మధు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య వార్డ్ నెంబర్ వాసం రాము. గ్రామ పటేల్ పాయం భద్రయ్య గ్రామ పూజారులు. తెల్లం సత్యం పాయం భాస్కరరావు రాజు రమేష్ ఉండేటి వెంకన్న .శీను రామకృష్ణ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో సామూహిక వ్రతాలు

**అనకాపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంభిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా బాలాలయంలో సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం నాలుగు శుక్రవారాలు కూడా ఆలయ మండపంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి



**గాజువాక, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో శుక్రవారం కళ్యాణ ఆస్పటల్ ఎదురుగా ఉన్న హెచ్పిసిఎల్ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి ఎ ఐ టి యు సి రాష్ట్ర నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ,ఏఐటియుసి జిల్లా నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు,సత్తిబాబు, సిఐటియు నాయకులు జగ్గ నాయుడు,లక్ష్మి, మూర్తి ,పెంటారావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి,ప్రతి కాంట్రాక్టు కార్మికునికి కనీసం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి ప్రతి కాంటాక్ట్ కార్మికులకి పిఎఫ్,ఈఎస్ఐ సక్రమముగా అమలు చేయాలి రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలు తనిఖీ చేసిన కార్మికశాఖ అధికారులు

**నక్కపల్లి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



మండలం లోని పలు దుకాణాలను అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి ఎస్.వెంకటేశ్వరావు శుక్రవారం తనిఖీ లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కపల్లి దుకాణాలు, హొటళ్ళు లో 18 సంవత్సరాలు లోపువారు ఏక్కడ లేరనీ అన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నారని విచారణ చేయగా ఎవరు లేరని ఆయన చెప్పారు.దుకాణాల యాజమాన్యాలు మీ సేవలో ఆధార్,పాసు పుస్తాకాలు, కార్డులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి లోవరాజు, సీడ్ ఆర్గనైజషన్ కో– ఆర్డినేటర్ చిన్నారావు, ఐసిడిఎస్ అధికారి శ్రీవిద్య, శాఖ సిబ్బంది భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## బెంగుళూర్‌లో ఘనంగా జరుపుకున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**పాడేరు, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బెంగళూరులో వేడుకలు జరుపుకున్న పాడేరు, అరకు నియోజకవర్గ గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులు. ఈ వేడుకల్లో పాల్గొన్న పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గిరిజన ప్రాంత ప్రజలు అందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా వైసిపి మహిళా ప్రజా ప్రతినిధులు గిరిజన సంప్రదాయ థింసా నృత్యం ప్రదర్శనా చేసి వారు ఉన్న ప్రదేశం లో అందరినీ ఆకట్టుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా"కుంభ రవి బాబు మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు,ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,అరకు ఎమ్మెల్యే రిగం మత్యాలింగం,పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి ,అరకు మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, మాజీ శాసన సభ్యురాలు శోభ హైమావతి,మాజీ జీసీసీ ఛైర్పర్సన్ శోభ స్వాతి రాణి రెండు నియోజకవర్గ జడ్పిటిసిలు ఎంపిపీలు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు,

## రైతుల వివరాలు సొసైటీలో నమోదు చేసుకోవాలి

**కసింకోట ఆగస్టు, 9, ప్రభాతవార్త**

మండలంలోని నరసింగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యతమున్న రైతులంతా కంప్యూటరీకరణలో భాగంగా రైతుల ఆధార్ కార్డు నెంబరు ఫోన్ నెంబరు వివరాలను వ్యవసాయ సహకార సంఘంలో1 నమోదు చేసుకోవాలని సంఘ పర్సనల్ ఇన్చార్జి ఏ. సుబ్రహ్మణ్యేశ్వరి, సీఈఓ నక్క అచ్చం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ఫోన్ నెంబరు సంఘ కార్యాలయానికి అందజేయాలని తెలిపారు



## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఎస్సై గోపాలరావు

**మోతూగూడెం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న దబ్బ గూడెం గ్రామం వద్ద సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేపించారు. 50 మంది గ్రామస్తులకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎలమంచిలి తాసిల్దారుగా రాణి అమ్మాజీ బాధ్యతల స్వీకరణ

**ఎలమంచిలి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ఎలమంచిలి తాసిల్దారుగా రాణి అమ్మాజీ శుక్రవారం బాధ్యత చేపట్టారు ఇక్కడ పనిచేస్తూ ఎన్నికల నేపథ్యంలో బదిలీపై శ్రీకాకుళం జిల్లా బదిలీపై వెళ్లారు ఎన్నికల అనంతరం తిరిగి రాణి అమ్మాజీ తాసిల్దారుగా ఇక్కడ నియమించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది అధికారులు రాణి అమ్మాజీని కలిశారు

## దొంగల స్వైర విహారం

### పనోరమా హిల్స్ లో భారీ చోరీ - 30 తులాల బంగారం.. రూ. 10 లక్షల నగదు మాయం

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 9, ప్రభాతవార్త**





విశాఖలో రోజురోజుకి దొంగతనాలు పెరిగిపోతున్నాయి ..పట్టుకోండి చూద్దాం అంటూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతూ చోరీలకు తెగబడుతున్నారు. తాజాగా పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలోని పనోరమా హిల్స్ లోని ఓ ఇంట్లో దొంగలు చేతివాటాన్ని ప్రదర్శించి సుమారు రూ . 2 కోట్ల విలువజేసే సొత్తును దోచుకెళ్లినట్టు తెలుస్తుంది . వివరాల్లోకి వెళ్తే లా కళాశాల రోడ్ లో ఉన్న పనోరమా హిల్స్ లో ఆర్కిడ్ 43–ఏ లో నివాసం ఉండే అపోలో హాస్పతిలో పనిచేసే డాక్టర్ వెంకటేశ్వరావు అతని భార్య కేజీహెచ్ లో పనిచేసే సంధ్యాదేవి గురువారం మధ్యాహ్నం బంధువులు చనిపోతే భీమవరం వెళ్లి తిరిగి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చారు.. ఈ మేరకు ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించారు .. లోపలి వెళ్లి చూసే సరికి బెడ్ రూమ్ మొత్తం చెల్లాచెదురుగా ఉండడం గమనించారు .. బీరువాలో ఉన్న సుమారు 30 తులాల బంగారం ,రూ. 10 లక్షల నగదు మాయం అయినట్టు గుర్తించారు.. దీంతో పిఎంపాలెం క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.. ఘటన స్థలానికి నేర విభాగ పోలీసులతో పాటుగా క్లూస్ టీమ్ చేరుకొని ఆధారాలు సేకరించారు.. ఫుల్ సెక్యూరిటీ కలిగిన పనోరమా హిల్స్ లో దొంగతనం జరగడం చూస్తుండి అక్కడ భద్రత ఏ పాటిదో అర్థం అవుతుంది .. లోపలి ఎవరు వెళ్లాలన్నా సంభందిత ఇంటి యజమానులు నుండి అనుమతులు తప్పనిసరి .. అంతలా భద్రత గల పనోరమా హిల్స్ లో దొంగలు చేతివాటం ప్రదర్శించారంటే పోలీసులకు ఛాలెంజ్ విసిరినట్టే .. గతంలో కూడా ఇక్కడ చెడ్డి గ్యాంగ్ పెట్రగిపోయిన సంగతి తెలిసిందే .. మరోసారి ఇక్కడ దొంగతనం జరగడంతో పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని దొంగలను పట్టుకొనే పనిలో నిమగ్నమయ్యి అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు ..

## ఇన్సూరెన్స్‌లేని 12 వాహనాలపై కేసులు నమోదు

**మాధవధార, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ఇన్సూరెన్స్ లేని వాహనములపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి 12 కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం అన్నారు. గురువారం,శుక్రవారం నాడు మధురవాడ, ఆర్.టి.సి కాంప్లెక్,మద్దిల పాలెం,ఆనందపురం తదితర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఇన్సూరెన్స్ లేని 12 వాహనాల పై కేసులు నమోదు చేశామన్నారు. మోర్ద్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి నోటిఫికేషన్ ప్రకారం ప్రతి ఒక్క వాహనం మోటారు వాహనాల చట్టం సెక్షన్ 196 ప్రకారం థర్డ్ పార్ట్ ఇన్సురెన్స్ కలిగి ఉండాలని,రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఏదైనా వాహనమునకు థర్డ్ పార్ట్ ఇన్సురెన్స్ కలిగి లేకుంటే నిబంధన ఉల్లంఘన క్రిందే వస్తుందని, అట్టి వాహనాలపై కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.కనుక ప్రతి ఒకరూ ఇది గమనించి ప్రతి వాహనాన్నికి గాను థర్డ్ పార్ట్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు.ఈ తనిఖీలు కొనసాగుతాయని అన్నారు.ఈ తనిఖీలలో యం.వి.ఐ.లు బి బాలాజీ రావు,బి రాజా రావు,ఐ మాధవి ఏ.యం.ఏఐ యం.ఎస్.వి ప్రకాశరావు పాల్గొన్నారు.

## మూడవ పార్టీ బీమాలేని వాహనాలపై కేసులు

**ఆనందపురం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



భీమా లేని వాహనాలను గుర్తించడానికి రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వాహనాలకు బీమా ఉన్నా మూడవ పార్టీ బీమా లేకపోతే నిబంధనలు ఉల్లంఘన కింద అధికారులు పరిగణిస్తున్నారు. ఆనందపురం, మధురవాడ, ఆర్టీసీ కాంప్లెక్స్, మద్దిలపాలెం తదితర ప్రాంతాలలో రవాణా శాఖ అధికారులు రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించి మూడవ పార్టీ బీమా లేని 12 వాహనాలపై కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ప్రతి ఒక్క వాహనానికి మూడవ పార్టీ భీమా తప్పనిసరి అని, ప్రమాద సమయంలో ఆ బీమా లేనట్టు బయటపడితే నిబంధనలో ఉల్లంఘన కింద పరిగణించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. వాహనాల తనిఖీలలో తనిఖీ అధికారులు బాలాజీ, రాజారావు, మాధవి, సహాయక అధికారి ప్రకాశరావు పాల్గొన్నారు.



## వాలీబాల్ కిట్లు పంపిణీ

**దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 9, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల పంచాయతీ గుంటసీమలో క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేస్తున్నమని దుంబ్రిగూడ ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. గుంటసీమ పంచాయతీలో సందర్శించిన ఎస్ఐ యువతుకు వాలీబాల్ కిట్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడారంగం తో పాటు చదువులో కూడా ఉండాలని ఆయన ఆదేశించారు. తప్పుడోళ్లకు ప్రోత్సహిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో పంచాయతీల్లో అపరిచితులు దర్శనమిస్తే అటువంటి వారిపై సమాచారం ఇవ్వాలని స్థానిక ప్రజలకు ఆదేశించారు.

## ఆదివాసీలే నిజమైన మానవతా వాధులు : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, ఆగస్టు, 9, ప్రభాతవార్త**




ప్రకృతిలో మనం భాగం మాత్రమే పర్యావరణాన్ని కాపాడే ఆదివాసీలే నిజమైన మానవతా వాధులని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సాన్ని నిర్వహించారు. మరణాలు లేకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్యం అందించాలని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పనిచేసే అవకాశం వచ్చిందని గిరిజనాభివృద్ధికి సంక్షేమానికి కృషిచేస్తానన్నారు. ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ మాట్లాడుతూ మైదాన ప్రాంతానికి గిరిజన ప్రాంతానికి వ్యత్యాసం లేదన్నారు. ఆదివాసీ జె ఎ సి కన్వీనర్ రామన్న దొర, మండల ఇంజనీరింగ్ అధికారి మాణిక్యం గిరిజన హక్కులుపై ప్రసంగించారు. వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించారు. చొంపి గ్రామం గిరిజనులు చేసిన దింసా నృత్యం ఆకట్టుకుంది. విడివికె, ప్రకృతి వ్యవసాయంపై ప్రదర్శన స్టాల్లు ఏర్పాటు చేసారు. ముందుగా ఐటిడి ఏ కార్యాలయం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, భగవాన్ బిర్సాముండా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆదర్శ కాఫీ రైతులు కూడపోతురాజు (దొడ్డిపల్లి) కొర్రా వెంకటరావు (గుర్రగరువు) పొంగి మహేష్, వి. బొంజుబాబు ( గొడ్డుమామిడి) అంతర్జాతీయ కాఫీ అవార్డు గ్రహీత కిల్లో అశ్విని (కప్పాడ) తదితర కాఫీ రైతులను అతిధులు చేతుల మీదగా సత్కరించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు ఐటిడిఏ పి ఓ మోదకొండమ్మ అమ్మవారికి ఐటిడిఏ తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, డి ఆర్ ఓ బి. పద్మావతి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ఎస్ సి వి.వి. ఎస్ .శర్మ, పశు సంవర్ధక శాఖ డి. డి . నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జమాల్ భాషా, డి. ఆర్. డి. ఏ .పి.డి. వి.మురళి, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, డి ఎల్ పి ఓ పి. ఎస్. కుమార్, ఎల్డీ ఎం నాయుడు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక అవగాహన ర్యాలీలు

**గొలుగొండ ఆగస్టు, 9, ప్రభాతవార్త**



పారిశుద్ధ్యం.. సీజనల్ వ్యాధులపై స్పెషల్ డే కార్యక్రమం ద్వారా ప్రత్యేక పారిశుద్ధ్యం రోజు పంచాయతీల్లో కార్యదర్శులు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోగుంపేటలో నిర్వహిస్తున్న ర్యాలీలో ఈఓపిఆర్డి జి రమణి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్యం రోజుగా పరిగణించి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ ఎల్ పురం మేజర్ పంచాయతీలో కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్యం రోజు ర్యాలీ ఏర్పాటు చేశారు. కొత్త మల్లంపేట, గొలుగొండ, చీడిగుమ్మల, పాత మల్లంపేట చోద్యం, కొత్త ఎల్లవరం తో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహించి ఆరోగ్యశాఖ అంగన్వాడీ సిబ్బందితో విద్యార్థులను వెంటబెట్టుకొని డ్రైడే వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శి పి శ్రీను, టివి రమణ, రమణమ్మ, ఆర్వి సత్యనారాయణ, కిరణ్మయి, అప్పారావు తోపాటు సచివాలయ కార్యదర్శులు రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు. జోగంపేటలో గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ విద్యార్థులు వివిధ ప్రభుత్వ అధికారులచే ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ జి రమణి గ్రామపంచాయతీ సెక్రటరీ రఘురాం సి హెచ్ ఓ సాయమని సచివాలయం సిబ్బంది మండల కోఆర్డినేటర్ పి మాధవ జడ్పీ హైస్కూల్ టీచర్ కే సత్యనారాయణ ఆశ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతంలో ఎమ్మెల్యే ఔదార్యం





### ఏజెన్సీ ప్రాంతం ప్రజల కోసం మరో ముందడుగు వేసిన ఎమ్మెల్యే శిరీష దేవి

**రంపచోడవరం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజనులకు అంబులెన్స్ కానుకగా ఇచ్చిన రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్.. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి గిరిజనుల కష్టాలను దగ్గర నుండి చూసిన ఎమ్మెల్యే శిరీష దేవి తాను అంగన్వాడీ టీచర్ గా ఉద్యోగం చేస్తూ కొనుక్కున్న బొలెరో వాహనాన్ని అంబులెన్స్ గా మార్చి గిరిజనులకు సహాయ పడాలని నిర్ణయించుకున్నారు. మైదాన ప్రాంతాలలో ఆసుపత్రులలో చనిపోయిన గిరిజనుల కుటుంబ సభ్యులను ఇంటి వద్దకు తీసుకురావడానికి ఐదు నుండి 20వేల రూపాయల వరకు ఖర్చు పెడుతున్నారని తమ దృష్టికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాను కొనుక్కున్న బొలెరో వాహనాన్ని అంబులెన్స్ గా మార్చి ఆదివాసీ దినోత్సవం రోజున అంబులెన్స్ సర్వీసులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రంపచోడవరంలో ఈ అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని ఎవరికి అవసరం ఉన్న ఉచితంగా పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంబులెన్స్ కి పర్మినెంట్గా ఒక డ్రైవర్ ని కూడా ఏర్పాటు చేశామని 24 గంటలు ఈ అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని ప్రజలకు తెలిపారు. అంబులెన్స్ ఏర్పాటుపై ఆదివాసీలు సంతోషం వ్యక్తం చేశారు...

## అడ్డతీగలలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం



**అడ్డతీగల, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డతీగల మండల కేంద్రంలో గల స్థానిక ఆదివాసీ భవనంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ తెరిసా గాంధీజీ వాల్మీకి విగ్రహాలకి పూలమాలతో అలంకరించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ భవనం నుండి దేవి గుడి సెంటర్ మీదుగా సీతపల్లి జంక్షన్ వరకు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక దేవి గుడి సెంటర్ వద్దకు చేరుకుని విద్యార్థులు ,ఆదివాసీ నాయకులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలు సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జీవో నెంబర్-3 ని పునరుద్ధించాలని,1/70 చట్టాన్ని పటిష్ట పరచాలని, పీసా చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు పందుల కామరాజు, మండల తాహాసిల్దార్ పి. నాగమణి, ఎంపీడీవో విజయ రంగారావు, సమర్థ కృష్ణ, గురుజుల తేజో రావు, కుంజం శ్రీనివాస్, ఈ. పాపారావు, వరప్రసాద్ ,సాగర్, బిజెపి నాయకులు ఈ.స్వప్నకుమారి, జనసేన నాయకులు చోళ్ళ కృష్ణారెడ్డి,తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దూడ శాంతమతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తహసిల్దార్ పి.నాగమణి, ఎంపీడీవో విజయ రంగారావు, ఆదివాసీ నాయకులు నదిగట్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి మండల వైసిపి ఖాళీ....

**ఎలమంచిలి, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



:ఎలమంచిలి మండలంలోని ఎంపీటీసీలు వైస్ ఎంపీపీలు వైఎస్సార్ పార్టీ నుండి జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎలమంచిలి మండలం వైస్ ఎంపీపీ రాజాన శేషగిరిరావు శిల్పాశెట్టి ఉమా గణేష్ ఎంపీటీసీ శివ లక్ష్మీ సుధా సర్పంచ్ రాజాన సునీతలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాజాన శేషు జనసేన పార్టీ అనుగుణంగా పనిచేస్తామని . మండలంలోని అభివృద్ధి చెందాలంటే ఒక ఒక ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పట్టణ మండలం జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

## గంజాయి స్మగ్లర్ అరెస్ట్

### బాలుగాను నుండి సూరత్ కు రవాణా - గవర్నమెంట్ రైల్వే పోలీసుల తనికీలు 67 కేజీల గంజాయి స్వాధీనం



**విశాఖ క్రైమ్, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా ఇతర రాష్ట్రాలకు గంజాయి రవాణా జరుపుతున్న స్మగ్లర్ ను గవర్నమెంట్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసారు. విశాఖ రైల్వే స్టేషన్ లో శుక్రవారం జీఆర్ పోలీసులు సాధారణ తనికీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఒడిస్సా రాష్ట్రం ఖల్లికోటే జిల్లాకు చెందిన ఓం నహక్ అనే వ్యక్తి విశాఖపట్నం రైల్వే స్టేషన్ మీదుగా బాలుగాను నుండి సూరత్ కు అక్రమముగా గంజాయి రవాణా చేయుచుండగా అదుపులోకి తీసుకొన్నారు. అతనిని నుండి 67.1 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచారు. అలాగే సదరు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను వెలికితీయడంలో విశాఖపట్నం గవర్నమెంట్ రైల్వే పోలీస్ , ఆర్పీఫ్ ఫోర్స్ సిఐబి ప్రత్యేక టీంల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పా టు చేసి, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి , సింహాచలం రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరముగా చేస్తున్నట్లు తెలియజేశారు.

## స్వాధీన ఆక్రమిత భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**ఆనందపురం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ఆనందపురం మండలం పందలపాక పంచాయతీ బాకురుపాలెంలో స్వాధీనం చేసుకున్న ఆక్రమిత ప్రభుత్వ భూమిలో శుక్రవారం అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. బాకురుపాలెం సర్వే నెంబరు 3 లో సుమారు ఐదు ఎకరాల కొండ పోరంబోకు భూమిని స్థానికులు తుప్పలు డొంకలు తొలగించి ఆక్రమించారు. గత నాలుగు రోజులుగా అందులో మొక్కలు నాటుతున్నారు. దీంతో కొంతమంది రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసిల్దార్ శ్యాం ప్రసాద్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆక్రమణ నిర్ధారణ కావడంతో వేసిన మొక్కలను తొలగించారు. అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.





## బావిలో పడి వ్యక్తి అనుమానాస్పద మృతి

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త): విశాఖలోని పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి బావిలో పడి అనుమానాస్పదంగా మృతి చెందాడు..వివరాల్లోకి వెళ్తే బిధి రెడ్డి సూర్యనారాయణ స్ట్రీట్, పండ వీధి, పూర్ణమార్కెట్ కు చెందిన కాకర అప్పారావు ( 41 ) వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్నాడు..గురువారం సాయంత్రం 4 గంటలకు వూరేళ్తనని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు..ఈ మేరకు ఓజోన్ వాలీ రోడ్ దరి ఓ బావిలో శుక్రవారం ఉదయం 12 గంటల ప్రాంతంలో అప్పారావు విగతజీవిగా కనిపించాడు..స్థానికుల సమాచారంతో పిఎంపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని వెలికితీశారు..పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఉపాధి నిమిత్తం విదేశాల్లో చిక్కుకున్న మహిళను కాపాడిన సిపి శంఖబ్రత



**విశాఖ క్రైమ్, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ఉపాధి నిమిత్తం సుదూరమైన వెస్ట్ ఆసియాలోని ఓ దేశానికి వెళ్లి చిక్కుకున్న మహిళను ఆ దేశం నుండి తన బాధను మెసేజ్ ద్వారా సి పికి తెలియజేయగా స్పందించిన ఆయన సంబంధిత అధికారుల సహాయంతో ఆమెను నగరానికి రప్పించి, ఆమె కుటుంబం వద్దకు చేర్చి సదరు బాధిత మహిళ సమస్యను పరిష్కరించి శభాష్ అనిపించుకున్నారు. నగరంలో భర్త, పిల్లలతో నివాసం ఉంటున్న ఓ మహిళ జీవనోపాధి నిమిత్తం గత జూలై నెలలో ఒప్పందం పై, వెస్ట్ ఆసియాలోని ఒక దేశానికి వెళ్ళింది. అయితే అక్కడ ఒప్పందం పరిధి దాటి ఆమెతో అధిక పనులు చేయించడంతో అనారోగ్యం పాలై, సహాయం కొరకు ఏజెంట్ కు కాల్ చేయగా పట్టించుకోలేదు. దీంతో ఆమె దిక్కుతోచని స్థితిలో పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి నెంబరుకు 7995095799కు కాల్ చేసి, తన సమస్యను మెసేజ్ రూపంలో తెలియజేసింది. తక్షణం స్పందించిన సిపి, తనకు తెలిసిన సంబంధిత అధికారుల సహాయంతో సదరు బాధిత మహిళ గురించి మాట్లాడారు. దీంతో అక్కడి ఇండియన్ ఎంబసీ ఆమెకు షెల్టర్ ఇవ్వగా, తదుపరి అక్కడ వారు ఇచ్చిన వైట్ పాస్ పోర్ట్ తో ఇండియా కు ఆమెను చేర్చడం జరిగింది. ఈ నెల 1న బాధితురాలు నగరానికి చేరుకొని కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితముగా చేరుకుంది. సదరు బాధిత మహిళ దిక్కుతోచని స్థితిలో ఉండగా సిపి స్పందించి తనను తమ కుటుంబ సభ్యుల చెంతకు సురక్షితముగా చేర్చిన సిపికి కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వ చొరవకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

**విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వారిపై చర్యలు తప్పవు...**

విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, ప్రజలను మోసగిస్తున్న అనధికార ఏజెంట్లను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామని పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు.విశాఖలో అనధికారి ఏజెంట్లు గాని, అలాగే ప్రజలను మోసం చేసిన ఏజెంట్లు గానీ ఎక్కడున్నా వారిపై చర్యలు తీసుకునేలే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. విశాఖలో కొందరు అనధికార ఏజెంట్లను గుర్తించి, వారిపై యూ/ఎస్10,24 ఇమ్మిగ్రేషన్ యాక్ట్ -1983, ఇతర సంబంధిత సెక్షన్లతో వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే అనధికార ఏజెంట్లు పై గానీ , మధ్యవర్తుల పట్ల గానీ, అదేవిధముగా నకిలీ అనధికార ఏజెంట్ల ద్వారా మోసగింపపడ్డ బాధితులు గానీ, ఎక్కడ ఉన్నా తన నెంబరు 7995095799కి ఫిర్యాదు చేసినట్లయితే వారిపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని శుక్రవారం పంపిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కురుసుర సబ్ మెరైన్ , టియు-142 యుద్ధ విమాన మ్యూజియంను సందర్శించిన విఎమ్మార్డీయే కమిషనర్ విశ్వనాథన్

**విశాఖపట్నం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



విఎమ్మార్డీయే మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బీచ్ రోడ్లో ఉన్న ఐఎన్ ఎస్ కురుసుర సబ్ మెరైన్ , టియు %-% 142 యుద్ధ విమాన మ్యూజియం సందర్శించారు. అనంతరం వాటి విశిష్టతలను, వివరాలను క్షుణ్ణంగాఅడిగి తెలుసుకున్నారు. కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం పరిసరాల్లో పాడైన నడక దారులకు మరమత్తులు, విద్యుత్ దీపాలను మార్చుట, పచ్చదనం పెంపొందించుట, విషయసూచిక బోర్డులను బాగుచేయుట తదితర పనులను తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిదముగా టియు -142 యుద్ధ విమాన మ్యూజియం పరిసరాలను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలను చేశారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాజు, రామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మురళి, సహాయక ఇంజనీర్ హసీనా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 9, ప్రభాతవార్త**





పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పెద్దపీట వేస్తున్నారు .. శుక్రవారం ఆర్మ్డ్ రిజర్వ్ ఆవరణలో సిబ్బందికి నూతన కిట్ బాక్స్ లు అందజేయడం తో పాటుగా సిబ్బంది కోసం నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. సీపీ ఆర్మ్డ్ రిజర్వ్ ప్రాంగణము సందర్శించినపుడు సిబ్బంది సీపీ దృష్టికి కొన్ని వినతులను తీసుకెళ్లారు .. వాటిలో మొదటి ప్రాధాన్యతగా శుక్రవారం పోలీసు ఉన్నతాధికరుల సమక్షంలో సిబ్బందికి కొత్త కిట్ బాక్స్ లు అందజేశారు.. సమస్యలు ఇతర సౌకర్యాలు అడగటం కోసం ఇచ్చిన 7995095799 నంబరుకు సిబ్బంది తెలియజేసిన విన్నపాలలో కిట్ బాక్స్ పాడయినందున కొత్తవి ఇవ్వమనగా, కొత్తవి అందజేశారు. సిబ్బందికి ఏవైనా వినతులు ఉంటే నేరుగా సభాముఖంగా తెలుపవచ్చు లేదా తాను ఇచ్చిన ఫోన్ నంబరు కు ఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారా తెలియపరచవచ్చు అని తెలిపారు, .సిపి సిబ్బంది వెల్ఫేర్ నకు పెద్ద పీట వేస్తూ తమ కు సదరు వసతులు సకాలంలో అందించడం పట్ల సిబ్బంది అందరూ తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమాలు అమలకు ఐదు సహకార సంఘాలు ఎంపిక

**ఆనందపురం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పి ఎ సి ఎస్ )ద్వారా రైతులకు త్వరిత గతిన సేవలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా సహకార సంఘాలను పూర్తిగా కంప్యూటరీ కరణ చేయడానికి నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఐదు సహకార సంఘాలలో కార్యక్రమాలను అమలు జరపడానికి నిర్ణయించింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో మూడు కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీలు), 99 సహకార సంఘాలు ఉన్నాయి. అందులో ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, దిమిలి, పాడేరు సహకార సంఘాలలో అధనాతన కార్యక్రమాలు నిర్వహించడానికి వాటిని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఆ సహకార సంఘాల పరిధిలో ఉన్న సభ్యుల అందరి రైతుల వ్యక్తిగత వివరాలు, భూమి వివరాలను పూర్తిగా ఆన్ లైన్లో నమోదు చేస్తారు. ప్రస్తుతం రుణాలకు దరఖాస్తు చేసిన దగ్గర నుంచి రుణం మంజూరయ్యే వరకు అన్ని రకాల లావాదేవీలు కాగితాలు పైనే జరుగుతున్నాయి. దీంతో రుణాలు మంజూరుకు తీవ్ర జాప్యం జరిగి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిని అధిగ మించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి రైతులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఆన్ లైన్ లోనే వివరాలను తనిఖీ చేసి సకాలంలోనే రుణాలు అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ మేరకు అధికారులు చకచగా చర్యలు చేపడుతున్నారు.

**రైతులు తమ వివరాలను సహకార సంఘాలకు అందించాలి**

సహకార సంఘాలలో రైతుల వివరాలను కంప్యూటరీ కరణ చేస్తున్న దృష్ట్యా సంఘ సభ్యులు అందరూ తన భూముల వివరాలు, వ్యక్తిగత వివరాలు సహకార సంఘాలకు అందించాలని ఆనందపురం సహకార సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్ కోరారు. వివరాలను అందించని వారు సహకార సంఘాలలో తమ సభ్యత్వం కోల్పోవడంతో పాటు రుణాలకు అనర్హులవుతారని వివరించారు.

## జివిఎంసి అదనపు కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన డి.వి.రమణమూర్తి

**విశాఖపట్నం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా డి.వి.రమణమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించడానికి ముందుగా జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే పరిశుభ్ర నగరంగా ఇప్పటి వరకు జివిఎంసికి స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకులు లభిస్తున్నాయని, ఈ ఏడాది జరుగబోయే 2024 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ఉత్తమ స్థానం సాధనకు కృషి చేయాలని తెలిపారని, ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది పని తీరును మెరుగుపరచాలని, విశాఖ నగర స్వచ్ఛతకు కృషి చేయాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి క్లాప్ వాహనాల ద్వారా నిర్ణీత సమయంలో చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని, అలాగే రెవిన్యూ వసూళ్లను పెంచే దిశగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారని ఆయన తెలిపారు



## ఘనంగా ఆదివాసి దినోత్సవం

**దేవీపట్నం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట శ్రీ శక్తి భవనం నందు ఆదివాసి దినోత్సవం ఆదివాసీ నాయకులు తెల్లం శేఖర్ తుర్రం జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావు జడ్పిటిసి శిరసం సత్యవేణి దేవీపట్నం మండల నాయకులు శిరసం పెద్దబ్బాయి దారా పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవం.. అదరకొట్టిన -ఉపాధి 'సిబ్బంది

### 80 ఎకరాలలో 56000 సిల్వర్ మొక్కలు నాటే కార్యక్రమం

**గూడెం కొత్తవీధి, ఆగస్టు,9, ప్రభాతవార్త**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున ఉపాధి హామీ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.కాగా ఈ కార్యక్రమం ద్వారా 5000 మొక్కలు చొప్పున ప్రతి పంచాయితిలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నీకల్ అసిస్టెంట్లు మరియు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ మొక్కలు నాటడం జరిగినది.. ఈ కార్యక్రమం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా సంకాడ పంచాయితీ చిన్నజడుమూరు లో సహాయ పథక సంచాలకులు లోకేష్ కుమార్ గారు పాల్గొన్నారు అయన మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా గిరి రైతుల్లో జీవన విధానం బాగుపడి అభివృద్ధి దిశగా వారి జీవన ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో పిఎస్ఓ రాంప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్లు విష్ణు ప్రసాద్ బాలరాజు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు....

## అరకులోయలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**అరకులోయ, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రము లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఆదివాసీ దినోత్సవంను పురస్కరించుకుని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల నుండి ప్రధాన రహదారి మీదుగా మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో ఆదివాసీ బిడ్డలు పాల్గొని, సంతోషంగా ధింసా నృత్యాలతో,శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాలు, అధ్యాపక సంఘాలు, మండల జేఏసీ మరియు విద్యార్థి సంఘాలు అధిక శాతం మంది స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అరకు జోన్ ఉపాధ్యక్షులు పి.నందోగారు, మండల అధ్యక్షులు జన్ని.సింహాచలం, సెక్రటరీ జె.సాంబశివరావు, స్థానిక సర్పంచ్ పెట్టేలి దాసుబాబు ,ఉపాధ్యా సంఘం నాయకులు ధనుర్, జై ఈశ్వరావు, రాజు, ప్రసాద్, చందు, నాగేశ్వరావు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు రాంప్రసాద్, అధ్యాపకులు, కామేష్, బాలరాజు, లచ్చన్నదొర,, జేఏసీ నాయకులు: మహాదేవ్, ఆనంద్, రాంచందర్, కగుపతి, వెంకట్, శ్యాం, సిద్ధేశ్వర రావు, నారాయణ, ప్రసన్న కుమార్, గిరిజన సంఘం నాయకులు చిట్టి బాబు, కిందంగి రామారావు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఒకరి నిర్లక్ష్యం.. పోయిన నిండుప్రాణం

**గూడెం కొత్తవీధి, ఆగస్టు,9, ప్రభాతవార్త**



ప్రాణం పోస్తారనుకున్న వైద్యుడే, నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో పాటు , సమయానికి అందుబాటులో లేకపోవడంతో రెండు ప్రాణాలు గాలిలో కలిసి పోయిన విచారకరం సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రింతాడ పంచాయతీ ఊబ పొలం గ్రామంలో వంతల పరిమళ అను గర్భిణీ స్త్రీని చింతపల్లి ఏరియా%ఎ% హాస్పిటల్ కి అంబులెన్స్ లో తరలించడం జరిగింది. చింతపల్లి ఏరియా హాస్పిటల్ లో వైద్య నిపుణులు గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడంతో చింతపల్లి హాస్పిటల్ ఫస్ట్ ఎయిడ్ చేసి అంబులెన్స్ లో నర్సీపట్నం రిఫర్ చేయడం జరిగింది. నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి వెళ్ళగానే అక్కడ వైద్య నిపుణులు చెక్ అప్ చేయగా కొద్ది నిమిషముల క్రితమే కడుపులో బేబీ చనిపోయిందని నిర్ధారించడం జరిగింది. అక్కడ డాక్టర్లు వారి వంతు కృషిచేసి బేబీని డెలివరీ చేసిన మరుక్షణం తల్లి కి ప్రాణహాని ఉందని సూచించడంతో మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కి తరలించడం జరిగింది. అయితే కేజీహెచ్ ఐదు కిలోమీటర్ల దూరంలో బాలింత వంతల పరిమళ తుది శ్వాస విడిచారు. ఈ తల్లి పిల్లల చావులకు ముఖ్య కారణం చింతపల్లి ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడమేనని, పరిమళ తల్లి బిడ్డల చావుకి కారణం చింతపల్లి ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ అని ఆరోపిస్తూ మృతురాలు వంతల పరిమళ తల్లిదండ్రులు పాంగి బంగారం, భానుమతి కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## ఘనంగా శ్రీ పంచముఖేశ్వర స్వామి దేవాలయంలో ఆలయం శిఖరం బ్రహ్మ కపాలం మూసివేసే కార్యక్రమం



**గాజువాక, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

జీవీఎంసీ 87 వ వార్డు పరిధిలో గల గాంధీ బొమ్మ సెంటర్ కళింగ వీధి కణితి కాలనీ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పంచముఖేశ్వర స్వామి దేవాలయము అందులో భాగంగా ఆలయ శిఖరం బ్రహ్మ కపాలం మూసి వేసే కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ భక్తులు విచ్చేసి బ్రహ్మ కపాలంలో వారి చేతుల మీదగా నవరత్నాలు, ధాన్యము, స్వర్ణ రత్నములు వేసి లోక కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, పల్ల కార్తీక్, కార్పొరేటర్ బోండా జగన్, వివిధ కుల సంఘ పెద్దలు వివిధ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా, ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పులు, సాగి విజయరామరాజు, ప్రగడ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆనందపురం, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

ఆనందపురం సబ్ స్టేషన్ పరిధిలో ఆనందపురం, బొడ్డపాలెం ఇండస్ట్రీయల్ లైన్ మెయింటెనెన్స్ కొరకు , ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని జోన్-3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు చెప్పారు. ఆ కారణంగా వేములవలస, పెద్దిపాలెం, వెల్లంకి, బొడ్డపాలెం తదితర ప్రాంతాలలో గల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆదివాసీ దినోత్సవ ప్రాముఖ్యతపై పోలీసు అవగాహన

**గూడెం కొత్తవీధి, ఆగస్టు,9, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్ గారి సూచనల మేరకు శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన బి . అప్పలనాయుడు , సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్సై కే అప్పలసూరి వారి సిబ్బందితో జీకే వీధి పంచాయతీలోని టంగుల గొంది గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు ఆదివాసి దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి యువతకు వాలీబాల్ కిట్ మరియు పిల్లలకు పుస్తకాలు మరియు ప్లాంక్ లను ఇవ్వడమైనది.

## ఘనంగా అమ్మవారి ఆలయ ముఖద్వారం ప్రతిష్ట



**గాజువాక, ఆగస్టు, 9, ప్రభాతవార్త**

జీవీఎంసీ 62వ వార్డు పరిధి టిడిపి కాలనీలో వెంచేసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పూనర్ నిర్మాణంలో భాగంగా మొదటి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారి ఆలయం ముఖ ద్వారం ప్రతిష్ట కార్యక్రమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 62 వ వార్డు అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు, గ్రామ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'సూపర్ ఎగ్, మిల్క్ బిస్కెట్'ను విడుదల చేసిన ఐటిసి సన్ఫీస్ట్

**ఆరిలోవ, ఆగస్టు 9, ప్రభాతవార్త**




పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్లపై ఐటిసి సన్ ఫీస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ మదన్మోహన్మైతీ, ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డా॥ దులాల్ చంద్రసేన్, క్లినికల్ న్యూట్రిషినిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డా॥ అనన్య భౌమిక్, సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులు సీఈఓ అర్చన సిన్హా పాల్గొన్నారు.

## పిల్లలు నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి

### శ్రీకృష్ణాగ్రామర్ స్కూల్ అధినేత ముని మోహన్కృష్ణ

**ఆరిలోవ, ఆగస్టు 9, ప్రభాతవార్త**



పిల్లల నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని కృష్ణా గ్రామర్ స్కూల్ అధినేత ముని మోహన్కృష్ణ అన్నారు. ఈ మేరకు స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్లో ఉన్న శ్రీకృష్ణా గ్రామర్ స్కూల్లో శుక్రవారం ఇన్వెస్టిట్యూర్ సెర్మెనీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా ముని మోహన్ కృష్ణతో పాటు స్కౌట్స్, గైడ్ హరీష్కుమార్, కిషన్కుమార్, పి.డి.ఎల్.ఎన్. శ్రీనివాస్లు హాజరై నూతనంగా ఎన్నుకున్న స్కూల్ ఎజిటెంట్ వి.దివ్య, స్కూల్ కెప్టెన్గా పి.ప్రవల్లిక్, స్కూల్ వైస్ కెప్టెన్గా ఎల్.డోర్నిప్రియ విద్యార్థులకు గౌరవ బ్యాజ్లు, షాష్ను అలంకరించారు. క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## కోరమండల్ ఇంటర్నేషనల్ ఎండి సీఈఓగా ఎస్.శంకరసుబ్రమణియన్



**అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీఈఓగా న్యూట్రియంట్ బిజినెస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శంకరసుబ్రమణియన్ను నియమించినట్లు వెల్లడించింది. ఈ నియామకం ఆగస్టు 7నుంచి అమలులోకి వచ్చింది. శంకరసు బ్రమణియన్ అపారమైన అనుభవాన్ని కలిగి ఉన్నారని సమస్త ప్రకటించింది. చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ బిజినెస్ హెడ్గా ఆయన నిరూపితమైన ట్రాక్ రికార్డును కలిగి ఉన్నారన్నారు. 2009లో ఆమర హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ పూర్తి చేశారు. న్యూట్రియంట్ విభాగంలో బిజినెస్ హెడ్గా ఉన్న ఆయన పదవీకాలంలో పరిశ్రమలో తన స్థానాన్ని కోరమాండల్ సుస్థిరం చేసుకుంది. ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ట్యూనీషియా ఇండియా ట్యునీషియా ఇండియన్ ఫెర్టిలేజర్ ఎస్ఏ ట్యునీషియా దక్షిణాఫ్రికాలోని ఫోస్కోర్ లిమిటెడ్తో పాటు పనిచేశారు.

## జీవో నెం.3ని ప్రభుత్వం చట్టభద్రత కల్పించి అమలు చేయాలి : గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



### మండల కేంద్రంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం వేడుకలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

గిరిజనుల కోసం ఏర్పడిన జీవో నెం.3ని తిరిగి ప్రభుత్వం పునరుద్ధరణ చేసి చట్టభద్రత కల్పించాలని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివాసీ జెఏసి నేతలు లోతా రామారావు, వంతు బాలకృష్ణలు ఆదివాసీ జెండాను ఎగురవేసారు. అనంతరం ఆర్అండ్బి గెస్ట్హౌస్ ఆవరణలో లోతా రామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. వంతు బాలకృష్ణ మాట్లాడుతూ 1/70 చట్టం, పీసా చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. ఆదివాసీయులు అందరూ ఐక్యంగా ఉండాలని గొల్లపూడి రమణి, వడుగుల జ్యోతిలు అన్నారు. ఆదివాసీయులు ఉన్నతస్థాయి ఎదగాలని గోము వెంకటలక్ష్మి తెలిపారు. 40 కోట్లు మంది చేసుకునే పండుగ ఇదే అని బొడారపు కృష్ణ తెలిపారు. 200 దేశాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకొంటారని వజ్రపు అప్పారావు అన్నారు. గిరిజన సాంప్రదాయాలను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. లోతా రామారావు, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, చోడి నరేష్, చీడిపల్లి అప్పారావు, ఈకా శ్రీనుబాబు, సింగిరెడ్డి అచ్చారావు, వజ్రపుచ అప్పారావు, బొడారపు కృష్ణ, కోండ్ల సూరిబాబు, గోము వెంకటలక్ష్మి, వడుగుల జ్యోతి, కొంగర మురళీకృష్ణ, చీడి శివ, కుంజం జగన్నాథం, ఆగూరి సుబ్బలక్ష్మి, సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, సుంద్రు లోవలక్ష్మి, దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ, జుర్రా జాన్బాబు, బారంగి అనుదీప్, తహశీల్దారు డి.వి.వి.సత్యనారాయణ, యంపిడిఓ యల్.యాద గిరేశ్వరరావు, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, యంఇఓ సూరయ్యరెడ్డి, సిఐ సన్యాసినాయుడు, భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థులు ఆదివాసీయులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులను వినియోగించుకుని అభివృద్ధి చెందాలి : ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి

**రాజవొమ్మంగి, అగస్టు 9, ప్రభాతవార్త**



గిరిజనులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినో త్సవం సందర్భంగా దాకరాయి గ్రామస్థులుతో కలిపి జరుపు కున్నారు. ఎఎస్పీ మాట్లాడుతూ యువత ప్రభుత్వపథకాలను వినియోగించుకుని ఉన్నతస్థాయికి చేరాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, సారా మత్తు పదార్థాల జోలికిని రవాణా, తయారీ, అమ్మకం వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం దుప్పట్లు, స్వీట్లు, పెన్నులు, పుస్తకాలు, తినుబండారాలను ఎఎస్పీ పంపిణీ చేసారు. ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి, సిఐ సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవంలో చింతూరు ఐటిడిఎలో చారిత్రక ఘట్టం

### ప్రధానమంత్రి జన్మన్ యోజన సోలార్ యూనిట్లు ప్రారంభం



**చింతూరు, ఆగష్టు9, ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని చింతూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటిడిఎలో ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య జెండాను ఆవిష్కరించారు. దేశచరిత్రలోనే మొట్టమొదటి సారిగా ప్రధానమంత్రి జన్మన్ యోజన సోలార్ యూనిట్లను ఆదివాసి దినోత్సవం వేదిక వద్ద చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చైతన్య విద్యార్థుల చేతుల మీదుగా ఈ యూనిట్లను ఆవిష్కరింపజేశారు. రహదారి సౌకర్యం లేని ప్రాంతాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అవకాశం లేని ప్రాంతాలు, కొండలపై నివశించే కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్మన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకోని చింతూరు ఐటిడిఎలో ఆదివాసి దినోత్సవ కార్యక్రమాల వేదిక వద్ద ఈ యూనిట్లకు సంబంధించిన సెట్ను, పోస్టర్ను ప్రారంభించారు. ఎపిఇపిడిసియల్ డిస్కం దేశంలోనే ఈ ప్రాజెక్టును పృథ్వీతేజా సిఎండి సూచనల మేరకు చింతూరు ఐటిడిఎ పరిధిలో ప్రారంభించినట్టు యస్.ఇ.కె.తిలక్కుమార్ ఆపరేషన్స్ తెలిపారు. అంతేగాక చింతూరు ఐటిడిఎ పరిధిలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొండపోడు సాగుచేస్తున్న 2056 మంది రైతులకు 11096.37 ఎకరాలకు మొదటి దశలో ఆర్యఫ్ఆర్ పట్టాలు మంజూరు అయ్యాయని, 2292 మంది రైతులకు రెండవ దశలో 5617.92 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు మంజూరు అయినట్టు పివో ప్రకటించటం విశేషం. ఎవో రాజ్కుమార్తో పాటు విద్యుత్శాఖకు చెందిన ఈఆర్ మలకి, గనేష్తో పాటు వివిధ శాఖల అధికారులతో పాటు విద్యార్థులు, రాజకీయ పక్షాలు పాల్గొన్నారు.

## జ్వరాలు ప్రభావిత గ్రామాల్లో మలేరియా అధికారిణి విస్తృత పర్యటన

**కూనవరం, ఆగష్టు 9, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని జ్వరాలు, మలేరియా ప్రభావిత గ్రామాల్లో జిల్లా మలేరియా అధికారిణి డా.తులసి శుక్రవారం పర్యటించారు. మండలంలోని మారు మూల గ్రామమైన టేకులద్ది గ్రామాన్ని సందర్శించి మలేరియా లార్వా ఉన్నదేమో అని పరిశీలించారు. ఏంటి లార్వాల్, ఆపరేషన్స్ ఎలా జరిగింది, ఐఆర్ఎస్, ఐఎస్ఎస్ ఎలా జరిగిందన్న విషయాలు తెల్సుకున్నారు. ఆమె కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి మలేరియా ప్రభావిత గ్రామాల్లో పరిస్థితిని సమీక్షించారు. ఆమె వెంట అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాసమూర్తి, సూపర్వైజర్లు శ్రీనివాస్, సీతమ్మ, ఎంటిఎస్ రాజమ్మ, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఐక్యతతో 'పోరు'..హక్కులు సాధించి'తీరు'!

### మండల నలుమూలలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**కొయ్యూరు, ఆగస్టు9, ప్రభాతవార్త**



గిరిజనులంతా ఐక్యతగా ఉండి పోరు సాగించి, హక్కులను సాధించి తీరుతామని పలువురు గిరిజన సంఘాల నేతలు ధీమా వ్యక్తం చేసారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం, గిరిజనోద్యోగుల సంఘం నేతలు సీదరిసన్యాసి రావు, నర్సిపాపారావు, నర్సిక్రిష్ణ, ఒ.సత్య నారాయణ, ఫణీంద్రుడు, ఎస్. సూరిబాబు, శ్యామలవరలక్ష్మి, ఎస్బివి మూర్తి, దట్టెం బాలమురళీకృష్ణ. పాడి లోవరాజు, తదితరుల ఆధ్వర్యంలో థింసా నృత్యాలతో వేడుకలు నిర్వహించారు. ముకుడుపల్లిలో మంప ఎస్ఐ లోకేష్ కుమార్ వేడుకలు నిర్వహించి, గిరిజన విద్యార్థులకు స్టేషనరీ అందించారు. మర్రిపాలెం ప్రభుత్వమహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.కృష్ణ, అధ్యాపకులు బి.కుమారి, డా.డి.రాజుబాబు. డా.డి.శ్రీనివాసరావు, ఎస్.వెంకటరమణ, బి.శేఖర్, జె.భువనేశ్వరి, ఎల్.రమణమ్మ విద్యార్థినులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా ఆదివాసీలు ఊచకోతకు గురైనం దున సంతాప దినంగా నిర్వహించుకోవాలని బిజెపి నేత ఉమామహేశ్వరావు, కూడా కృష్ణారావు, కదుళ్ల శ్రీనివాస్, రీమెల చంద్రరావు, అరిమెలరాజు, కాకరాపల్లి సుబ్రహ్మణ్యం అభిప్రాయ పడ్డారు. కాగా కొయ్యూరు సిఎహెచ్ స్కూల్లోనూ ఆ మండలంలోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోనూ ఈ ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**సచివాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం**

ఇదిలా ఉండగా ఆదివాసీదినోత్సవం సంధర్భంగా ఐటిడిఏ పిఒ ఆదేశాల మేరకు ఎంపిడిఒ లాలం సీతయ్య ఆధ్వర్యంలో ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా పంపిణీ చేసిన మొక్కలను వివిధ గ్రామ పంచాయతీల్లో నాటారు. ఈ సంధర్భంగా ఎంపిడిఒ లాలంసీతయ్య మాట్లాడుతూ-నాటిన మొక్కలను పరిరక్షించిననాడే ఆదివాసీదినోత్సవ వేడుకలకు అర్థం ఉంటుందని సూచించారు. పలువురు కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమలలో స్థానిక ఉద్యోగ కోటా శత శాతం ఉండాలి



విజయనగరం, ఆగస్టు 9 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో ఉన్న అన్ని కర్మాగారాల్లో, చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో స్థానిక ఉద్యోగాలు నిబంధనల మేరకు 75 శాతం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. గత వారం జరిగిన సమావేశంలో అన్ని కంపెనీ లలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ సురేష్, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖాధికారులు కర్మాగారాలలో తనిఖీలు నిర్వహించి శత శాతం స్థానికత ఉన్నట్లు శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో నివేదికలను అందించారు. ప్రతి నెల 25 లోపు ఈ మూడు శాఖలు నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి అరుణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 56 మంది గర్భిణీలకు తనిఖీలు : వైద్యాధికారి



కొత్తవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :

వియ్యంపేటలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 56 మంది గర్భిణీలను తనిఖీ చేసినట్లు సి.హెచ్.ఎస్ జగదాంబ, హెచ్.వి పద్మావతి తెలిపారు. 18 మంది హైరిస్క్ గర్భిణీలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీకి బిపి, సుగర్, హెచ్.బి మూత్ర పరీక్షలు, హెచ్.ఐ.వి, హెచ్.బి.ఎస్. తదితర తనిఖీలు నిర్వహించారు. అనంతరం వాటికి తగినటువంటి మాత్రలను ఉచితంగా ఇచ్చారు. అలాగే శ్రీ సత్యసాఇ ట్రస్టు సభ్యులు గర్భిణీలకు మంచి పౌష్టికాహారంతో కూడిన భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం ట్రస్టు సభ్యులు పి.రవికుమార్, పి.సాయిరాం, రామలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న మాజీ డీసీఎం



సాలూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలో తోణం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుక సంబరాల్లో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. శుక్ర వారం ఎంతో వేడుకగా జరిగిన కార్యక్రమంలో మహిళలు గిరిజన సంప్రదాయ దింసా నృత్యాల చేసి అలరించారు. అలాగే సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ముఖ్య అతిథిగా హాజరైన రాజన్నదొరకు ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ గ్రామాల కోసం అలుపెరగకుండా పోరాటం చేసిన గిరిజనులకు మాట ఇచ్చిన ప్రకారం జివో నెంబర 3 అమలు చేసి బాధ్యత గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిపై ఉందని గుర్తు చేశారు. దీనిని అలసత్వం చేస్తే ఎంతటి పోరాటమైన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ చైర్మన్‌గా బొంగు ప్రసాద్



పాచిపెంట, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మంలలంలోని కొటికి పెంట పంచాయతీ పరిధిలో గల కొత్తవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా బొంగు ప్రసాదరావును ఏకగ్రీవంగా విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక చేశారు. అదేవిధంగా ఆ గ్రామానికి గ్రామంలో ప్రాథమిక అప్పర్ ప్రైమరీ పాఠశాల చైర్మన్లు ఎల్.భూలక్ష్మిని ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. ఈ పాఠవాల విద్యాకమిటీ చైర్మన్లు ఎంపికకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం.మజ్జిరావు, మెతల బలరాములు బలపరిచారు. ఈ ఎన్నికకు వైఎస్సార్ పార్టీ నాయకులు హాజరయ్యారు. బలపరిచిన తెలుగుదేశం నాయకులు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం



మక్కువ, ఆగస్టు 9 ప్రభాతవార్త :

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఎర్ర సామంత వలస గ్రామంలో మక్కువ మండల, ఏజేఏసి అధ్యక్షుడు ఒంటి మోహనరావు సమక్షంలో ఆదివాసీ దినోత్సవ సంబరాలు ఘనంగా మన ఆదివాసీలు నిర్వహించడం జరిగింది. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా మువ్వ అమర్నాద్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉయ్యాక ముత్యాలు, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు రాయల సుందరరావు, విశ్రాంత ఉపాధ్యయుడు రాయల విజయ్‌కుమార్, రాయల అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు



దత్తిరాజేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలోని కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 34 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు చేపట్టడం జరిగిందని కె.కొత్తవలస ప్రాథమిక వైద్యాధికారి పి.స్రవంతి తెలిపార. గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు ఆరోగ్య విద్య శుక్రవారం అందించడం జరగిందన్నారు. స్త్రీలు తీసుకోవాల్సి న ఆహార పదార్థాలపై ప్రతిరోజు ఆకుకూరలు పండ్లు కాయగూరలు తీసుకోవాలని ఎనిమిది గంటలు నిద్ర అవసరమన్నారు. మరికొన్ని పోషక పదార్థాలు తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అనంతరం చింతవలస సాయిభక్తులు పద్మావతి బాస్కరరావు గర్భిణీ స్త్రీలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి.బి.గిరిబాబు, ఆరోగ్య పర్యవేక్షకులు ఆర్.శ్రీనివాసరావు, కె.రత్నమ్మ, సి.హెచ్.ఒ ఎఎస్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమాడు మృతితో తండ్రి ఆత్మహత్య



రామభద్రపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముచ్చర్లవలస గ్రామానికి చెందిన సగడాన రమణ (55) అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడు భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్.ఐ జ్ఞానప్రసాద్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఇచ్చిన వివరాలిలా ఉన్నాయి. ముచ్చర్ల గ్రామానికి చెందిన సడగాన రమణ, తన భార్య జయమ్మతో కలిసి పొలంలో బీర పాదులకు మందు కొడుతూ, తాను చనిపోతానని సీసాలో ఉన్న పురుగులు మందు తాగాడని వెంటనే భార్య జయమ్మ అప్పలనాయుడు అనే వ్యక్తి బండిపై బాడంగి పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. గత నెల 24న మృతుడు రెండవ కుమారుడు నడగాన సురేష్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అది భరించలేక ఈయన భోజనం మానేసి మనస్థాపానికి గురై చనిపోతానంటూ పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన భార్య జయమ్మ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా..!



చీపురుపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కనీస భద్రత చర్యలు లేకుండా చీపురుపల్లిలో జరుగుతున్న రైల్వే ఫ్లైఓర్ బ్రిడ్జి నిర్మాణం పనులు పట్ల స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్ళుగా నత్తనడకన కొనసాగుతున్న పనులు కారణంగా ఇప్పటికే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా నిర్మాణపు పనుల్లో కనీస భద్రత చర్యలు హెచ్చరిక బోర్డులు లేకుండా ఇష్టాను సారంగా గోతులు తవ్వి వదిలేయడంతో ఏ క్షణం ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తవ్వి వదిలేసిన గోతులు వద్ద కనీసం హెచ్చరిక బోర్డు కూడా లేవు. గత రెండేళ్ళు పడుతున్న నరకయాతన నుంచి సంబందిత అధికారులు తమకు విముక్తిని కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు. అదేవిధంగా నిర్మాణం జరిగే ప్రాంతంలో తవ్వి వదిలేస్తున్న గోతులు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం



భోగాపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అనూష ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ మండల వ్యవసాయ రైతులకు న్యాయమైన ఎరువులు విత్తనాలు చేరుకునేందుకు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ప్రతి ఊరిలో గొడౌన్స్ ఏర్పాటు చేసిన ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాలక రోడ్లు సౌకర్యం కావాలని వాటి కోసం అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణ కోసం టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు వంటి వ్యాధులు తగ్గుదల కోసం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పడాల మంజులత, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



కురుపాం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

నియోజకవర్గం నీలకంఠాపురం, గుమ్మలక్ష్మీ పురం గ్రామాల్లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం గుమ్మలక్ష్మిపురం వైటిసి కేంద్రంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. మొదటగా ఎమ్మెల్యే గిరిజన విద్యార్థులతో దింసా నృత్యాన్ని చేశారు. ఆదివాసులు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న ఈ దినోత్సవాన్ని గుర్తింపు సహకారం కూడా ఉంటే బాగుండేదని ప్రతి గ్రామంలో ఆదివాసులే ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో చేసుకుంటున్నారని ఇది ఆదివాసుల పండుగని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ర్ష్మ ఆదివాసి సంఘం అధ్యక్షుడు లోవరాజు, మాజీ ఎమ్మెల్యే కోలల లక్ష్మణమూర్తి, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటా సారతి, జనసేన నియోజకవర్గ కన్వీనర్ కద్రక మల్లేష్, కద్రక కళావతి అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## ఫీడర్ అంబులెన్స్‌లోనే గిరిజన మహిళ ప్రసవం



మక్కువ, ఆగస్టు 9 ప్రభాతవార్త :

శంబర పంచాయతీ బీరమాసి గిరిజన గ్రామానికి చెందిన చోడిపిల్లి బుల్లి అనే గిరిజన మహిళ ఫీడర్ అంబులెన్స్‌పై శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలోనే ప్రసవం అయ్యింది. బీరమాసి గ్రాఆనికి సరైన రోడ్డు మార్గం లేక బుల్లి భర్త డోలిమోతతో నంద గ్రామం వరకు తీసుకొచ్చారు. నంద గ్రామం నుంచి మోటారు సైకిల్‌మీద సిబిల్లి పెద్దవలస గ్రామం వరకు వచ్చి సబిల్లి పెద్దవలసలో అంబులెన్స్ ఎక్కించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించే లోపే మార్గమధ్యంలో ప్రసవం అయ్యింది. తల్లి బిడ్డ ఇద్దరు ప్రస్తుత శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నట్లు శంబర వైద్యాదికారి డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## మానసదేవిని దర్శించుకున్న మంత్రి కొండపల్లి దంపతులు



చీపురుపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలోని పుర్రెవలస రామలింగాపురం గ్రామాల మధ్య వెలిసిన శ్రీశ్రీశ్రీ మానసదేవి అమ్మ వారిని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ సెర్ప్ ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ దర్మకర్త పిన్నింటి రమణ స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులు మానసా దేవికి పంచామృతాబిషేకాన్ని జరిపించారు. అనంతరం ఆలయ దర్మకర్త మంత్రి శ్రీనివాస్‌కి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పుర్రేయివలస సర్పంచ్ సారిక మోహనరావు, రావివలస సర్పంచ్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి సత్కారం



గరివిడి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సత్యశ్రీనివాస్‌కి పాఠ శాల బోదనేతర సిబ్బంది ఘనంగా సత్కరించి ఆయన సేవలను కీర్తించారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టే నలబై ఏళ్ళు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న తరుణంలో ఆనకు పాఠశాల సీనిర్ ఉపాధ్యాయులు బి.ఎం.శ్రీలత, ఉపాధ్యాయులు ఎల్.వి. జగన్నాథరావు, ఎం.శంకరరావు, హైమావతి, శ్రీకాంత్, గోపీనాథ్, తదితరులు హెచ్ఎం శ్రీనివాస్‌కి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. 40 ఏళ్ళు ఉపాధ్యాయ వృత్తిని దిగ్విజయంగా పూర్తి చేయడం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## మొయిద బీసీ హాస్టల్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



నెల్లిమర్ల, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలోని బిసి సంక్షేమ బాలుర వసతి గృహంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఆసక్తి, అర్హత గల విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆ వసతి గృహం సంక్షేమ అధికారి పతివాడ కన్నంనాయుడు చెప్పారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. దరఖాస్తులను ఈ నెల చివరితేదీ వరకు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కన్నంనాయుడు సూచించారు. ఈ వసతి గృహంలో ప్రస్తుతం 51 మంది విద్యార్థులు ఉన్నారని, ఇంకా 49 సీట్లు మిగిలి ఉన్నాయని ఆయన వివరించారు. వసతి గృహం సీట్ల భర్తీకి సంబంధించి జిల్లా బిసి సంక్షేమ అధికారి, జిల్లా సహాయ బిసి సంక్షేమ అధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు కన్నంనాయుడు వివరించారు.

## సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జివివి రమణ బాధ్యతల స్వీకరణ



గజపతినగరం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

గజపతినగరం సర్కిల్ పోలీస్టేషన్ నూతన సిఐగా జెఎవి రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన ప్రభాకరరావు బదిలీకాగా, ఆయన స్థానంలో జి.ఎ.వి రమణను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన రమణకు సర్కిల్ పరిధిలని సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ రమణ జిల్లా పోలీసు కార్యాలయంలో జిలా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గజపతినగరం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, గంజాయి అక్రమ రవాణా నియంత్రనకు తీసుకోవాల్సి న చర్యలు, నిర్వహించాల్సి న విధులు, బాధ్యతలపైన దిశా, నిర్దేశం చేసినట్లు సి.ఐ రమణ తెలిపారు.

## తక్కువ ఖర్చుతో పత్తిపంట మోడల్ : వ్యవసాయాధికారి



పాచిపెంట, ఆగస్టు 9 ప్రభాతవార్త :

రాయిగుడ్డి వలస ఋతుల సేవా కేంద్రం పరిధిలో తెల్లపాడు గ్రామంలో మహిళా గిరిజన రైతు వేడుకూరి ఆదమ్మ ఎకరా పత్తిలో మోడల్‌ను అభివృద్ధి చేయవచ్చని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంట చుట్టూ రెండు వరసులలో మొక్కజొన్న గట్ల మీద ఆముదం వరుసల మధ్యలో మునుములు వేయించడం జరిగింది. అక్కడక్కడ రసం పీల్చే పురుగులు ఉనికిని తెలుసుకోవడం కోసం నేల చిక్కుడు నాటంచడం వల్ల పొగాకు లద్దెపురుగు పత్తి కంటే ముందుగా ఆముదాన్ని ఆశిస్తుందని ఆ గుడ్లను ఆముదం ఆకులపై పడుతుంది ఒక గుడ్డును ఆముదం ఆకులపై పెడుతుంది. ఒక గుడ్డు సముదాయాన్ని చేతితో ఏరి వేయడం ద్వారా కొన్ని వందల పురుగులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు ఎపిసిఎస్‌ఎఫ్‌సిఆర్.పి.సూర్యారావు, ఐసిఆర్‌పి సుకరమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్ : మంత్రి కొండపల్లి



విజయనగరం, ఆగస్టు 9 ప్రభాతవార్త ప్రతినిధి :

విద్య ద్వారా ఉన్నత భవిష్యత్ సాధించవచ్చని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. చదువు జీవన విధానాన్ని మారుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. వివిధ గిరిజన కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సంప్రదాయ గిరిజన నృత్యాలు ఆదివాసీ కళలను ప్రదర్శించి హోరెత్తించారు. హుషారైన గీతాలతో నృత్య ప్రదర్శన చేశారు. ముందుగా అడవి తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి మాట్లాడుతూ గిరిజనులంతా బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు. సహజ వనరుల సంరక్షణకు, గిరిజన తెగలు ఎంతగానో పాటుపడుతున్నాయని పేర్కొన్నారు. ఐటిడిఎ ద్వారా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. విజయనగరంలో గిరిజనుల కోసం స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. డికె పర్తి రహదారి నిర్మాణానికి, తాటిపూడి రిజర్వాయర్‌లో బోటు షికారు వీలైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టెన్త్, ఇంటర్, డిగ్రీ తదితర గిరిజన విద్యార్థులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. 36 మంది గిరిజన మహిళా సంఘాల సభ్యులకు 18,00,000 రూపాయల విలువైన చెక్కును మంత్రి చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు, కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి అదితిదేవోభవ ప్రాంగణంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు



గరుగుబిల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :

తోటపల్లి ప్రకృతి అతిదిదేవోభవ ప్రాంగణంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. జట్టు వ్యవస్థాపకులు డాక్టర డి.పారి నాయుడు ఆడవితల్లి విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ప్రాముఖ్యతని వివరించారు. ఆడవితల్లి అంటే అందరికీ తల్లి అని, ప్రకృతి మాత అని, స్వరక్ష అని నొక్కి వక్కాణించారు. అందరూ ఆ తల్లి బిడ్డలేనని, ప్రకృతిని పరిరక్షిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని పాటించి జీవన విధానాన్ని ఆరోగ్యకరంగా మలుచుకోవాలని ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. ఆదివాసీలు అంటే కేవలం కొండలలో ఉన్న గిరిజన తెగల మాత్రమే కాదని అందదం ఆ ఆడవి తల్లి బిడ్డలమేనని అందరికీ ప్రకృతిని సంరక్షించుకోవాల్సి న బాధ్యత ఉందని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ చిత్రకారుడు, రచయిత టి.శివాజీ మాట్లాడుతూ అందరమూ ఈ దేశ మూల వాసులమేనని, అనేక సంస్కృత ల ౕరపబావంతో ఈ రోజు ఇలా తయారయ్యామని అయినప్పటికీ మూలాలు మరిచిపోరాదని, ప్రకృతిక జీవన విధానాన్ని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కొండ వాసుదేవరావు, శంబంగి సత్యనారాయణ, తోటపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని టి.పద్మ, జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర సరోజ్ ప్రహరాజ్, జట్టు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహనా సదస్సు



బలిజిపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలోని అరసాడ గ్రామంలో శువ్రారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్సిడీపైన రైతులకు సరఫరా చేసిన ఎంటు 1064 వరి వంగడం విశిష్టత, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ, కాలిబాటలు తీయుటు, కేలీల తొలగించడం ఏరివితేపై రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌సి, పార్వతీపురం న్యం ఏడిలు బారతి, బలిజిపేట మండల వ్యవసాయాధికారి శ్రావణ్ రైతులు పాల్గొన్నారు.

## అర్చకులకు పదివేలు పెంచడం హర్షణీయం



శృంగవరపుకోట, ఆగస్టు 9 ప్రభాతవార్త :

దేవాలయ అర్చకులకు ఐదు వేల నుంచి పది వేల రూపాయల వరకు పెంచడం హర్షణీయమని జిలా బ్రాహ్మణ పురోహిత సమాఖ్య ప్రదాన కార్యదర్శి దొంతుకుర్తి సాయి కమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అర్చకుల కష్టాన్ని గ్రహించి పది వేలకు పెంచడం పట్ల ఆయన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గడ్డి మందు తాగి మైనర్ బాలిక ఆత్మహత్య

రామభద్రపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త :

మండలంలోని చదరడవలస గ్రామానికి చెందిన మైనర్ బాలిక (16) ఇంటి తలుపులు తెరిచే బయట తిరుగుతుందని తండ్రి మందలించాడు. మనస్థాపనం చెందిన బాలిక ఈ నెల 7న గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. కుటుంబ సభ్యులు హాస్పటల్ తరలించి చికిత్స అందించారు. బాలిక పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారుజుమున మృతి చెందినట్లు ఎస్.ఐ జ్ఞానప్రసాద్ తెలిపారు.

## బొబ్బిలి సుగర్ కేన్ గోయర్స్ చైర్మన్‌గా శ్రీనివాసరావు



బొబ్బిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

బొబ్బిలి షుఘర్‌కేన్ గోయర్స్ కోపరేటివ్ క్రిడిట్ సోసైటీ లిమిటిడెడ్ నెంబర్ ఎం 200 కి నూతన ఎన్నిక జరిగింది. చైర్మన్‌గా సబ్బాన శ్రీనివాసరావు, వైఎస్ చైర్మన్‌గా బేతనాపల్లి సత్యం, కార్యదర్శిగా యాళ్ల శ్రీనివాసరావు తో పాటు మరో 7మంది సభ్యులుగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారని రిటర్నింగ్‌అదికారి తెలియజేసారు.

## డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌కు కళింగ నాయకులు సన్మానం



ఆముదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :

ఇటీవల శ్రీకాకుళం లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌కు కళింగ నాయకులు శుక్రవారం సన్మానించారు. కళింగ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు బడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ సురేష్ సేవా తత్పరుడని, అందుకే ఈ గౌరవం దక్కిందని కొనియాడారు. శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కాలేజ్ రోడ్డులో ఉన్న సన్‌రైజ్ ఆసుపత్రి ఆవరణలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బూర్జ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్ష పదవికి డాక్టర్ సురేష్ పూర్తి అర్హత కలిగినవారన్నారు. సురేష్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటారన్నారు. ఉత్తమ వైద్యునిగా పేరుగాంచిన సురేష్ ఎంపికపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సామాజిక కార్యకర్త బి.వి.ఎస్.ఎన్.రాజు ముందుగా డాక్టర్ సురేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం భారంగా మారిన ఈ రోజుల్లో పేదలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలని ఆయన సూచించారు. తద్వారా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు.

# సాంప్రదాయక ఆదివాసులను కాపాడండి : ఎస్టీఓ



**పాతపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
పాతపట్నం మండలం స్థానిక గిరిజన భవనం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్టిఓ మల్లిపురం భాగ్యలక్ష్మి ఆదివాసి జెండాను ఎగురువేశారు. ఉప తహశీల్దార్ బెజ్జి ప్రసాద్ మరియు భీమారావులు స్థానికంగా ఉన్న ఆదివాసి జాతీయ నాయకులకు విగ్రహాలు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు పరిరక్షణ కోసం ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినంగా నిర్వహించాలని 1994లో ఐక్యరాజ్య సమితి ప్రకటన చేసిందని ఆమె అన్నారు. 2023 అటవీ నియమాలు సంరక్షణ చట్టాన్ని తీసుకు వచ్చి ఆదివాసులను అడవి నుంచి దూరం చేసి అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టాలని కేంద్రం చూస్తుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు గురాడి అప్పన్న పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు మంచి విద్య, వైద్యం ఉపాధి కల్పించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏ రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి బి.సింహాచలం అధ్యక్షత వహించారు. ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది మరియు సంపతిరావు కవేశ్వరరావు, దొర పార్వతీశం, జై కృష్ణ, ఎం.కృష్ణ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రాణ శుక్రవారం పూజలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
శ్రావం మాసం మొదటి శుక్రవారం సందర్భంగా వైభవంగా పూజలు జరిగాయి. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో వివేష అభిషేకాలు ప్రత్యేక అలంకరణ, లలిత, మహాలక్ష్మి సహస్ర నామ స్త్రోత్ర పారాయణం, ఏకాదశ హారతులు నిర్వహించారు. భక్తులకు శ్రావణ లక్ష్మి బహుమతులు కూడా లక్కి డిప్ ద్వారా ఎంపిక చేశారు. జగన్నాథస్వామి ఆలయంలో గరుడ పీఠం వద్ద శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేపట్టారు. గరుడస్వామి ఏకశిల విగ్రహానికి పూజలు నిర్వహిస్తే నాగదోషం, సర్పభయం తొలుగుతుందని ఇందువల్లే నాగపంచమి అంటారని అర్చకులు తెలియజేశారు. మహాలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహించారు.

# సత్యసాయి సేవా సమితి సేవలు వెలకట్టలేనివి



**ఆముదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
సమాజంలో సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆముదాలవలస పట్టణం మెట్టెక్కివలసలో పట్టణ ఆరోగ్య కేంద్రంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీలకు అమృత ఆహారాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా వైద్య పరీక్షల కోసం వస్తున్న గర్భిణీలకు, వారి బంధువులకు సేవా సమితి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వస్తే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తమ్మినేని విద్యాసాగర్, వైద్యాధికారులు సాయికిరణ్, అనితదేవి, సత్యసాయి సేవా సమితి సేవాదళ్ కోఆర్డినేటర్ ఎస్.జి.రమణ, జిల్లా గ్రామ సేవ ఇన్‌చార్జ్ ఎం.రవీంద్రబాబు, స్టడీ సర్కిల్ ఇన్‌చార్జ్ కె.మల్లేశ్వరరావు, ఆధ్యాత్మిక ఇన్‌చార్జ్ యోగేశ్వర పట్నాయక్, హిరమండలం వృద్ధాశ్రమం ఇన్‌చార్జ్ కె.ప్రహ్లాదరావు, సేవాదళ్, గొల్ల మల్లేశ్వరరావు, తారారాణి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రానికి బైపల్లి భారీ విరాళం..

**సంతబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
కేరళ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రకృతి విలయ తాండవానికి అతలాకుతలంగా మారి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసి బతుకులను ఛిద్రం చేసింది. ఈ విపత్కర పరిస్థితుల్లో తన వంతు సహాయంగా టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్‌చార్జ్ బైపల్లి పరమేశ్వరరావు రూ.లక్ష కేరళ ముఖ్యమంత్రి నిధికి ఫోన్‌పే ద్వారా అందించారు. వివరాల్లోకి వెళితే కేరళలోని వయనాడ్లో ప్రకృతి విపత్తు కారణంగా వందల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. అర్ధరాత్రి వరదలు కారణంగా కొండ చరియలు విరిగిపడిన ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిన సంగతి మనందరికీ తెల్సిందే. కాగా ఆకస్మిక ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమయంలో మనిషికి సాటి మనిషి తోడు ఉందామని కేరళ ప్రభుత్వానికి విరాళాల రూపంలో ఆర్థికంగా అండగా మనకి వీలైనంత వరకు సహాయ పడదామని నేరుగా కేరళ ముఖ్యమంత్రి విపత్తు రిలీఫ్ ఫండ్ బ్యాంక్ ఖాతాకు తన వంతు సాయం అందించినట్లు టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్‌చార్జ్ బైపల్లి పరమేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**కంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బూరగాం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థులు ఆదివాసి ప్రజల వేషధారణతో నృత్యం చేశారు. ఈ సందర్భంగా పాఠ్యాంశంలో ఉన్న ఆదివాసుల భాష కువి అని దీనిని సోంపి ప్రాంతంలో ప్రారంభించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. వారి వాయిద్యం పేరు తుడుము అని వీరు మోదకొండమ్మదేవిని పూజిస్తారు. కొర్రకోట ఇటుకల పండుగ మోదకొండమ్మ జాతర, నంది మీటింగ్ పండగలు ఘనంగా జరుపుతారని పేర్కొన్నారు. ఎంత అని ఈ నృత్యం చేసే ప్రాంతాన్ని చావడి అంటారని వారి భాషకు ఎటువంటి లిపి లేదని పాఠ్యాంశం ఆధారంగా తెలిపారు. ఈ ప్రాంతాన్ని సందర్శించుకున్న వారు విశాఖపట్నం నుంచి 114 కిలోమీటర్ల దూరంలో ఉన్న అరకు ప్రాంత దృశ్యాలు ప్రతి మనిషికి ఆహ్లాదాన్ని ఇస్తుందని ఈ సందర్భంగా భాష ఉపాధ్యాయులు నిరంజన్ ఖడంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమేశ్వరరావు, శంకరరావు, శిబోరాం, జగన్, లక్ష్మీ, కొసరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా కొత్తపేట శివకేశవ పంచాయత దేవస్థానంలో ఆలయ పురోహితులు గౌరిబాబు ఘనంగా కుంకుమపూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచే మహిళ భక్తులు వరలక్ష్మిదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం కుంకుమపూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# విద్యాభివృద్ధికి వెంకట్ కృషి అభినందనీయం : ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
విద్యాభివృద్ధికి పిసిని వెంకట సత్య నారాయణ చేస్తున్న కృషి అభినందనీయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. రోటరీ క్లబ్ సైదరాబాద్ ఏటీఅండ్‌టీ కమ్యూనికేషన్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఆసంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పిసిని జగన్నాథం నాయుడు తనయుడు వెంకట సత్యనారాయణ కోష్టలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంప్యూటర్ల మిత్రుల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిని జగన్నాథంనాయుడు తనయులు హరికృష్ణ, వెంకట్ ప్రభుత్వ పాఠశాల్లకు అనాథ శరణాలయాలకు, స్వచ్ఛంధ సంస్థలకు అవసరమైన 41 కంప్యూటర్లను అందజేసి వారి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఉన్న ఊరిని కన్నతల్లిని ఎప్పటికీ మరువరాదని వారికి సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని కొనియాడారు. యువత హరికృష్ణ, వెంకట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవికుమార్, పైడిభీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పిసిని అసిరినాయుడు, పైడి అప్పుడుదొర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**సారవకోట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
నరసన్నపేట మండలం పాన్నాడపేట గ్రామానికి చెందిన పొన్నాన మీనమ్మ, ఆమె భర్త బుచ్చిబాబు (40)లు శుక్రవారం ఉదయం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరి రుగడ గ్రామంలో ఉన్న వాళ్ల బంధువుల ఇంటికి శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా పాతపట్నం-నరసన్నపేట రహదారిలో సుమారు 11 గంటల సమయంలో నౌతల జంక్షన్ దగ్గరకు చేరేటప్పటికి వాళ్లకి ఎదురుగా నరసన్నపేట నుంచి పాతపట్నం వైపు వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బుచ్చిబాబు కింద పడడం వల్ల తీవ్ర గాయాలై సంఘటన స్థలం వద్ద మృతి చెందాడు. డ్రైవర్ అతి నిర్లక్ష్యంగా కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు మృతుడి భార్య మీనమ్మ తెలిపింది. మృతుడి భార్యకు కూడా గాయాలు కావడంతో ఆమెను పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రేవేట్ స్కూల్ బస్సులకు హెల్పర్ తప్పనిసరి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
ప్రతి ప్రైవేటు స్కూల్ బస్సుకు ఒక హెల్పర్ లేదా ఒక క్లీనర్ తప్పనిసరిగా ఉండాలని టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, ఎంవిఐ అనిల్ కుమార్‌లు చెప్పారు. స్థానిక సురంగిరాజా మైదానంలో మండలం, మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని ప్రైవేటు స్కూళ్ల బస్సుల డ్రైవర్లు, క్లీనర్‌లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. స్కూల్ బస్సులు, స్కూల్ లగేజీ ఆటోలు, మేజిక్ వ్యాన్‌లలో విద్యార్థులను తరలించేటప్పుడు పరిమితికి మించి ఉండరాదని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, అనుభవిజ్ఞులై ఉండాలని చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపరాదని చెప్పారు. కిటికీలు, అద్దాలు వేసి విద్యార్థులు కిటికీల నుంచి చేతులు, తలలు బయటకు పెట్టకుండా చూడాలని చెప్పారు.

# క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**శ్రీకాకుళం/టెక్కలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ పతాకాన్ని శుక్రవారం శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో డీసీసీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలనేది ఈ దేశ ప్రజల ఆకాంక్ష అన్నారు. దేశంలో సామ్యవాది విధానం, సమగ్ర పరిపాలన, పేదరిక నిర్మూలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవరకు మనమంతా శ్రమించాలని, తర్వాత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఫలాన్ని ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కొండములగాం మోడల్ స్కూల్‌కు బెస్ట్ స్కూల్ అవార్డు




**రణస్థలం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఏపీ మోడల్ స్కూల్స్‌లో మండలంలోని కొండములగాం మోడల్ స్కూల్ బెస్ట్ స్కూల్ అవార్డుకు ఎంపికైంది. ఈఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో అన్ని ఏపీ మోడల్ స్కూల్స్ కంటే కొండములగాం మోడల్ స్కూల్ ఉత్తమ ఫలితాలను సాధించడం వలన ఈ స్కూల్ రాష్ట్ర స్థాయిలో నెంబర్ 1గా నిలిచి బెస్ట్ స్కూల్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా స్కూల్ ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ అందుకొనున్నారు.

# సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట సమన్వయ కమిటీ మండల అధ్యక్షులుగా నారాయణ



**కంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
శ్రీకాకుళం జిల్లాలో శుక్రవారం జరిగిన సమాచార హక్కు చట్టం న్యాయపోరాట సమన్వయ కమిటీ ప్రజారక్షణ బేరి జిల్లా బాడీ సమావేశంలో కంచిలి మండల అధ్యక్షులుగా బాడ నారాయణ ఎన్నుకోవడం జరిగింది. నేషనల్ ఛైర్మన్ కంచరాల సురేష్ చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు అందజేయడం జరిగింది.

# పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**కంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని ఏఓ కుమార్ పట్నాయక్ తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా చెత్త నుంచి సంపద కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని వివరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**జలుమూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
మండలంలోని అచ్చుతాపురం, జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా అదనపు డిఎంహెచ్ఓ తాడేల శ్రీకాంత్ తనిఖీలు నిర్వహించారు. అచ్యుతాపురం పిహెచ్‌సిలో జరిగిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీలు ఎక్కువగా ఎదుర్కొంటున్న సమస్యలలో రక్తహీనత అధిగమించడానికి వారి ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, వారి నిత్య ఆహారంలో ప్రోటీన్లు, ఐరన్ పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎల్‌సిడిసి సర్వేకు సంబంధించి జిల్లాలో ఇంత వరకు 25 కొత్త లెప్రసీ కేసుల నిర్ధారణ జరిగిందని, వారందరికీ మల్టీ డ్రగ్ తెరఫీ ద్వారా చికిత్స అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్, అచ్చుతాపురం వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, ఈఓ బిఎంనాయుడు, సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసీఐసీఐ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

**సరుబుజ్జిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
ఐసీఐసీఐ బ్యాంక్ కొత్తగా మరో నూతన శాఖను ఏపీఓ తెరిచింది. ఈ డివిజన్‌లో బ్యాంకునకు ఇది తొలి బ్రాంచ్‌గా జిల్లాలో అయిదోదని, ఈ బ్రాంచ్‌లో ఏటిఎం కూడా ఉంటుందని బ్యాంకు రీజనల్ ప్రతినిధి చెప్పారు. సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ రికరింగ్ డిపాజిట్లు వంటి ఖాతాలు, డిపాజిట్లుతో పాటు వ్యాపార రుణం, గృహ రుణం, వ్యక్తిగత రుణం, వాహన రుణం, విద్యా రుణం తదితర రుణాలు అలాగే రెమిటెన్స్ కార్డ్ సర్వీసులను మొదలైన విస్తృత శ్రేణి సేవలను ఈ బ్రాంచ్ సమగ్రంగా అందిస్తుందన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి డివిజన్‌లో తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసింది. రాధికా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మానవేంద్ర మోర్ ఈ శాఖను ప్రారంభించారు. ప్రాంగణంలో లాకర్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

# ఓనెగెడ్డకు నీరు విడుదల.. రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం



**బూర్జ, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
మండలంలోని ప్రధాన నీటి వనరైన ఒనిగెడ్డ కాలువకు తెలుగుదేశం పార్టీ నాయకులు పీరుకట్ల విశ్వప్రభాకరరావు, కడగల కృష్ణ నీటి పారుదల శాఖ జేఈ శంకరరావు శుక్రవారం నీరు విడుదల చేశారు. దీంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. వర్షాలు లేక వరి పంటకు సాగునీరు అందక ఆకాశం వైపు చూస్తున్న రైతన్నలకు ఒనె గెడ్డ నీరు విడుదల చేయడంతో ఆశలు చిగురించాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వారాడ రాంబాబు, జడ్డు కృష్ణ, మౌళి, ఆదినారాయణ, దుర్గారావు, దాసిరెడ్డి వెంకునాయుడు, గోవిందరావు, నీటిపారుదల శాఖ ఐజి కుమార్, రైతులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ప్రశాంతంగా ముగిసిన పాఠశాల కమిటీ ఎన్నికలు

## - గెద్దలపాడులో ఎన్నిక వాయిదా



**సంతబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
మండలంలో 103 పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. గెద్దలపాడు యూపి పాఠశాలలో ఎన్నిక వాయిదా పడిందని ఎంఈఓ చిన్నవాడు తెలిపారు. సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అల్లు భాస్కరరావు అధ్యక్షులుగా, తంగి ఉమా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పి.నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భానుప్రకాష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఛైర్మన్‌గా కర్రి గిరిబాబు, వైస్‌ఛైర్మన్‌గా తిప్పాన ధనం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ఛైర్మన్‌గా కొండాల భారతి, వైస్‌ఛైర్మన్‌గా బాలక బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోరుభద్ర హైస్కూల్‌లో ఎన్నికల అధికారి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగ్గా ఛైర్మన్‌గా గన్నవరపు గోవిందరావు, వైస్ ఛైర్మన్‌గా కొత్తూరు శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేశునాయుడుపేట పాఠశాలలో ఛైర్మన్‌గా సిహెచ్ గౌతమి, వైస్ ఛైర్మన్‌గా టి.శంకరరావు ఎన్నికయ్యారు. జగన్నాథపురం (ఎస్) పాఠశాలలో ఛైర్మన్‌గా రెయ్యి స్వాతి, వైస్‌ఛైర్మన్‌గా రెయ్యిలక్ష్మి, తోటాడలో ఛైర్మన్‌గా ఎర్నాగుల సాయిరాజు, వైస్ ఛైర్మన్‌గా ఎర్నాకుల రజని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వల్లేవలస పాఠశాలకు ఛైర్మన్‌గా ఇప్పిలి అప్పన్న, వైస్‌ఛైర్మన్‌గా ఎరుసు సుజాత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికలు జరిగిన అన్ని పాఠశాలలకు హెచ్ఎంలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ ఆయా పంచాయతీలలో తెదేపా నాయకులు, ఉపాధ్యాయులు గౌరవ సన్మానం చేశారు.

# కన్వీనర్ రాముకు రాష్ట్ర రజక ఫెడరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలి



**రణస్థలం, ఆగస్టు 9ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి ఇప్పటి వరకు విజయనగరం పార్లమెంట్‌కు రాష్ట్ర రజక ఫెడరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వలేదని తెదేపా రజక సాధికార నాయకులు సోపేటి రామారావు, గన్నారెడ్డి సింహాచలం, జొన్నాడ భాస్కర్, శీల సురేష్ తెలిపారు. మండల కేంద్రం జెఆర్‌పురంలో శుక్రవారం వారు స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో ప్రకటించనున్న నామినేటెడ్ పదవుల్లో తెదేపా విజయనగరం పార్లమెంట్ రజక సాధికార కన్వీనర్‌గా పార్టీ అభివృద్ధికి గత 25ఏళ్లుగా కృషి చేస్తున్న గురజాపు రాముకు రాష్ట్ర రజక ఫెడరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. రజక సాధికార కన్వీనర్‌గా, జయహో బీసీ స్టార్ క్యాంపియినర్‌గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే విజయానికి ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన సేవలను అధిష్టానం గుర్తించి రాష్ట్ర రజక ఫెడరేషన్ ఛైర్మన్ పదవిని ఆయనకు కేటాయించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌లను వారు కోరారు.

## మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లో

# ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల జాడ ఎక్కడ?




**రాజాం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
రాజాం పురపాలక సంఘ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలు రాజాం పురపాలక సంఘం పరిధిలో జాడ కనబడలేదు. ఇటీవల ప్రత్యేకంగా చిన్నపిల్లలకు, ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలకు, ఇంత వరకు బయోమెట్రిక్ చేయించుకోని వారికి మరోసారి ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాలు జాడ కనిపించకపోవడంతో నిరాశకు లోనయ్యారు. రాజాం పట్టణంలో ఈ ఆధారిత ఆధార్ కేంద్రాలు కోర్టు ప్రాంగణం దగ్గరలో ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో తప్ప మరెక్కడ లేకపోవడంతో స్థానికులు చాలా ఇబ్బంది పడవల్సి వస్తోంది.

# సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ



**ఆముదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా అక్కులపేట చెత్త నుంచి సంపద కేంద్రాన్ని శుక్రవారం సందర్శించడమైనది. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి తడిచెత్త, పొడి చెత్త సేకరించి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారు చేయు విధానం గురించి తెలియజేశారు. గ్రామాలను పరిశుభ్రంగా చేసేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి గోవిందరావు, రిసోర్స్ పర్సన్స్ నాగరాజు, స్టాలిన్, విక్రమ్, రాము, అభిలాష్ పాల్గొన్నారు.

# తరగతి గదుల కొరతపై చొరవ చూసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి



**నరసన్నపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
నరసన్నపేట మండలం ఉర్లాం పాఠశాల నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న తరగతి గదుల సమస్యను హైదరాబాద్‌కు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, ఆ పాఠశాలకు చెందిన సిబ్బంది పరిష్కరించే ప్రయత్నం చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి సేకరించిన రెండు లక్షల 26వేల నగదును పాఠశాల సిబ్బంది ఇచ్చిన 40వేల నగదును కలిపి సొంతంగా నిర్మించారు. ఆ తరగతి గదులను శుక్రవారం పాఠశాల హెచ్ఎం కె.హర్షవర్ధన్‌శర్మ ప్రారంభించి తరగతులు నిర్వహించారు.

# సోషల్ ఆడిట్‌కు రంగం సిద్ధం.. ఏడు టీంలతో తనిఖీలు



**వీరఘట్టం, ఆగస్టు 9 ప్రభాతవార్త :**
ఈ నెల 10వ తేదీ నుంచి ఏడు టీంలతో 2023-24 సంవత్సరంలో ఎనఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పనులను ఏడు టీంలతో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వీటిని పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఆర్‌పి బి.దాసు, ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీఓ జి.సత్యం నాయుడులు అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 17వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జనవరి నుంచి జూన్ నెల వరకు 10,109 పెన్షన్లును ఈ టీములు తనిఖీ చేస్తాయన్నారు. అలాగే 34 పంచాయతీల్లో 17 కోట్ల 94 లక్షల 694 పని దినాలకు గాను 4 కోట్ల 27లక్షల 66వేల 440 మెటీరియల్ గాను మొత్తం 21 కోట్ల 28లక్షల 61 వేల 134 రూపాయలు ఖర్చుయినట్లు వారు వివరించారు. ఈ టీములు ఈ నెల 27వ తదేఈ వరకు తనిఖీలు నిర్వహించిన అనంతరం ప్రజా వేదిక నిర్వహించి తప్పు ఒప్పులు బహిరంగంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ డి.కళ్యాణ దుర్గ, ఈసీ, డీఆర్‌పిలు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

10-8pg10exHMNWJQEGCLOS.qxd:10-8pg10exHMNWJQEGCLOS.qxd 1/1/02 7:35 AM Page 1






# ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇంకా 6 పతకాలే

## జావలిన్ త్రోలో రజతం సాధించిన నీరజ్ చోప్రా

## హాకీ, షూటింగ్, రెజ్లింగ్‌లో ఐదు కాంస్యాలు

## 103 పతకాలతో అమెరికా టాప్

## 73, 45 పతకాలతో 2, 3, స్థానాల్లో చైనా, ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ ఖాతాలో మొత్తంగా 6 పతకాలు జమ అయ్యాయి. వీటిలో 1 రజతం కాగా, మరో 5 కాంస్య పతకాలు. పసిడి పతకం మాత్రం ఇంత వరకూ భారత్ ఖాతాలో జమ కాలేదు. అథ్లెటిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా రజత పతకం సాధించగా, హాకీలో పురుషుల టోర్నమెంట్ విభాగంలో పిఆర్ శ్రీజేష్, ఎ రోహిదాస్ తదితరుల జట్టుకు కాంస్యం, షూటింగ్‌లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్స్‌లో స్వప్నిల్ కుశాల్‌కు కాంస్యం, మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్‌ల ద్వయానికి కాంస్యం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ సింగ్స్‌లో ఎం భాకర్‌కు కాంస్య పతకం దక్కాయి. టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని తీసుకొచ్చిన నీరజ్ చోప్రా, ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో గురువారం నాడు రజత పతకంతో సరిపెట్టాడు. జావెలిన్ త్రో ఫైనల్లో 89.45 మీటర్లు బల్లాని విసిరి రెండో స్థానంలో నిలిచాడు తొలి స్థానంలో 92.97 మీటర్లు విసిరిని పాక్ అథ్లెట్ నదీమ్ ఒలింపిక్స్ రికార్డుతో బంగారం సాధించాడు. ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లో వరుసగా రెండు పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక గురువారం ఒలిపింక్స్‌లో భారత్‌కు రెండు పతకాలు వచ్చాయి. నీరజ్ సిల్వర్ సాధిస్తే, హాకీ జట్టు బ్రాంజ్ మెడల్ మన ఖాతాలో వేసింది. స్పెయిన్‌తో జరిగిన బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ కెప్టెన్సీలో భారత్ హాకీ జట్టు విజయాన్ని నమోదు చేసింది. స్పెయిన్‌పై 2-1 గోల్స్ తేడాతో నెగ్గింది. 47 ఏళ్ల తర్వాత వరుసగా 2 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన హాకీ టీమ్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అలాగే షూటర్ మనూ భాకర్ వ్యక్తిగతంగాను, టీమ్ పరంగాను రెండు కాంస్య పతకాలు సాధించింది. కాగా ఇప్పటి వరకూ అత్యధికంగా అమెరికా 103 పతకాలు సాధించి అగ్రస్థానంలో ఉంది. వీటిలో 30 స్వర్ణ పతకాలు, 38 రజతం, 35 కాంస్య పతకాలు, రెండో స్థానంలో 73 పతకాల్లో 29 స్వర్ణం, 25 రజతం, 19 కాంస్యంతో చైనా, 45 పతకాల్లో 18 స్వర్ణం, 14 రజతం, 13 కాంస్యంతో ఆస్ట్రేలియా 3వ స్థానంలో ఉంది. పతకాలు సాధించిన జాబితాలో భారత్ 64వ స్థానంలో ఉంది.





# మెగా వేలంలో టాప్ క్రికెటర్లు

## రిటైన్ అయ్యే వారిలో స్టార్ ప్లేయర్లు

## ఫ్రాంచైజీల జాబితాలో ఊహించని పేర్లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజను (ఐపీఎల్)-18కి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే ఐపీఎల్ ఫ్రాంచైజీలు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మధ్య కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం రిటైన్‌లు, ఆర్టీఎంలు కలుపుకొని సుమారు 6 నుండి 7 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకునే అవకాశాన్ని క్రికెట్ బోర్డు కల్పించింది. ఈ క్రమంలో మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీలు తమ స్టార్ ప్లేయర్లను రిటైన్ చేసుకోవడం దాదాపు ఖరారైంది. ఇందులో భాగంగా ఏ ఫ్రాంచైజీ ఏయే ఆటగాళ్లను రిటైన్ చేస్తుందో అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే పలు ఫ్రాంచైజీలు టాప్ ప్లేయర్లను రిటైన్ చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగానే ఆయా ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకునే ప్లేయర్ల జాబితాను సిద్ధం చేస్తున్నాయి. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, విల్ జాక్స్, మహ్మద్ సిరాజ్‌లను అట్టిపెట్టుకునేందుకు దాదాపు దాని యాజమాన్యం నిర్ణయించినట్లు సమాచారం. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్‌కు సంబంధించి అభిషేక్ శర్మ, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, హెన్రిక్ క్లాసెన్‌లను కొనసాగించే వీలుంది. పంజాబ్ కింగ్స్ నుండి అశుతోష్ శర్మ, సామ్ కరణ్, అర్ష్‌దీప్ సింగ్, శశాంక్ సింగ్‌లను కొనసాగనున్నారు. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలో మార్కస్ స్టోయినిస్, కేఎల్ రాహుల్, నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్‌లను జట్టులో కొనసాగించే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ నుండి రియాన్ పరాగ్, సంజు శాంసన్, జోస్ బట్లర్, ట్రెంట్ బౌల్ట్‌ను జట్టులో ఉంచుకోవాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. ఢీల్లీ క్యాపిటల్స్ నుండి కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్, ట్రిస్టన్ స్టబ్స్, జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్‌లను జట్టులో ఉంచుకునే వీలుంది. గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో మహ్మద్ షమీ, శుభ్‌మన్ గిల్, డేవిడ్ మిల్లర్, రషీద్ ఖాన్‌లను రిటైన్ చేసుకునేందుకు ఆ ఫ్రాంచైజీ ఆసక్తి చూపుతోంది. మరోపక్క ముంబై ఇండియన్స్‌లో జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మలను కొనసాగించేందుకే సముఖంగా ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, మతీషా పతిరనలను ఉంచుకునేందుకే నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీలో సునీల్ నరైన్, శ్రేయస్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్, రింకూ సింగ్‌లను రిటైన్ చేసే అవకాశం ఉన్నట్లు వెల్లడవుతోంది.

# అథ్లెటిక్స్‌లో సెమీస్ రేసు నుండి జ్యోతి ఔట్

## గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లేలో వెనుకంజ




**న్యూఢిల్లీ:** అథ్లెటిక్స్‌లో భారత్‌కు మరో నిరాశ ఎదురైంది. సెమీస్ రేసు నుండి యర్రాజీ జ్యోతి ఔట్ అయింది. మహిళల 100 మీటర్ల హార్డిల్స్ రెపిచాజ్ రేసులో జ్యోతి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. అంతకు ముందుకు హీట్స్‌లో ఏడో స్థానంలో నిలిచిన ఆమె రేపిచాజ్‌లోనూ ఆకట్టుకోలేకపోయింది. ఫలితంగా జ్యోతి సెమీ ఫైనల్ అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ విభాగంలో పోటీ పడుతున్నతొలి భారతీయ అథ్లెట్‌గా గుర్తింపు పొందిన జ్యోతి 13.17 సెకన్లలో గమ్యానికి చేరింది. 22 ఏళ్ల జ్యోతి గతంలో 12.78 సెకన్లతో 100 మీటర్ల హార్డిల్స్‌లో జాతీయ రికార్డును నెలకొల్పింది.

**గోల్ఫ్‌లోను రాణించని భారత్ మహిళలు**

ప్యారిస్ ఒలింపిక్స్ గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లేలో భారత్ గోల్ఫర్లు పేలవ ప్రదర్శన చేసి ఆకట్టుకోలేకపోయారు. రెండు రౌండ్లు ముగిసే సరికి దీక్ష డాగర్, అదితి అశోక్ చెర 143 పాయింట్లతో మరో ముగ్గురు గోల్ఫర్లతో కలిసి సంయుక్తంగా 14వ స్థానంలో ఉన్నారు.

# భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ మ్యాచ్‌లు

## ఆసిస్ పర్యటన షెడ్యూల్ ఖరారు



**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందుకోసం నవంబరు నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కింద ఈ రెండు జట్ల మధ్య 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జరగాల్సి ఉంది. మొదటి టెస్టు నవంబరు 22 నుండి 26వ తేదీ వరకూ పెర్త్‌లోను రెండవ టెస్ట్ డిసెంబరు 6 నుండి 10వ తేదీ వరకూ అడిలైడ్‌లో, మూడో టెస్టు డిసెంబరు 14 నుండి 18వ తేదీ వరకూ బ్రిస్బేన్‌లో, నాల్గవ టెస్టు 26 నుండి 30వ తేదీ వరకూ మెల్బోర్న్‌లో, ఐదవ టెస్టు జనవరి 3 నుండి 7వ తేదీ వరకూ సిడ్నీలోను టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా గత రెండు టూర్‌లలో ఆస్ట్రేలియాలో టీమిండియా తన సత్తా చాటి సిరీస్‌ను కైవసం చేసుకుంది. కానీ 2020 సంవత్సరంలో అడిలైడ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఆ డే అండ్ నైట్ మ్యాచ్‌లో భారత్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో కేవలం 36 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ జట్టు పేరు మీద అనేక అవమానకరమైన రికార్డులను మూటగట్టుకుంది. అయితే ఈసారి భారత్ పక్కా ప్లాన్‌తో ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాలని భావిస్తోంది. అందుకే ఇప్పుడు పింక్ బాల్ టెస్టుకు ముందు టీమిండియా డే అండ్ నైట్ టూ డే ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభానికి ముందు టీమిండియా నవంబరు 15, 18 తేదీల మధ్య ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత అడిలైట్‌లో ఆడబోయే పింక్ బాల్ టెస్ట్‌కు ముందు అంటే నవంబరు 30, డిసెంబరు 1 తేదీల మధ్య కాన్‌బెర్రాలో జరిగే డే అండ్ నైట్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో పీఎం ప్లేయింగ్ 11తో ఆడనుంది.

# ఎల్ఐసి నికర లాభం రూ.10,461 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రభుత్వ రంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) తాజాగా ప్రకటించిన తన ఆర్థిక ఫలితాల్లో జోరు చూపించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సంస్థ రూ.10,461 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంలో సాధించిన రూ.9,544 కోట్లతో పోలిస్తే ఈ సారి 9.61శాతం అధికం కావడంవిశేషం. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం, జూన్ 30, 2024తో ముగిసే నాటికి సంస్థ మొత్తం ఆదాయం రూ.2,10,910 కోట్లకు పెరిగింది. గత యేడాది ఇది రూ.1,88,749 కోట్లుగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం రూ.6,811 కోట్ల నుంచి రూ.7,470 కోట్లకు చేరుకుంది. అలాగే రెన్యువల్ ప్రీమియంల ద్వారా వచ్చిన ఆదాయం 55,300 కోట్లకు పెరిగింది. ఇది గత యేడాది రూ.52,311 కోట్లుగా ఉంది. ఈ మూడు నెలల కాలంలో పెట్టుబడుల ద్వారా వచ్చిన నికర ఆదాయం రూ.96,183 కోట్లకు పెరిగింది. గత యేడాది ఇది రూ.90,309 కోట్లు. జూన్ త్రైమాసికంలో బీమా సంస్థ నికర లాభం వృద్ధికి అధిక మార్జిన్ నాన్-పార్టిసిపేటింగ్ పాలసీల అమ్మకాలు పెరగడం చాలా వరకు ఉపయోగపడింది. ఈ కాలంలో సంస్థ వ్యక్తిగత విభాగంలో మొత్తం 35,65,519 పాలసీలను విక్రయించింది. అదే జూన్ 30, 2023తో ముగిసిన కాలంలో 32,16,301 పాలసీల అమ్మకాలు నమోదు చేయగా, ప్రస్తుతం 10.86శాతం వృద్ధిని సాధించింది. త్రైమాసికంలో ఎల్ఐసి స్థూల నిరర్థక ఆస్తుల నాణ్యత




(జిఎన్‌పిఎ) గత యేడాది 2.48 శాతంతో పోలిస్తే 1.95 శాతంగా ఉంది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ మొహంతి మాట్లాడుతూ, బీమా సంస్థ ఈ యేడాది మొదటి త్రైమాసికంలో 10.86 శాతం ఎక్కువ పాలసీలను విక్రయించింది. మా మార్కెట్ వాటా మునుపటి సంవత్సరం ఇదే త్రైమాసికంలో 61.42శాతంతో పోలిస్తే 64.02శాతానికి పెరిగింది. వినియోగదారుల ప్రయోజనాల కోసం మరిన్ని పాలసీలను తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అన్నారు.

# నేడు హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవల్లో అంతరాయం!

**ముంబై, ఆగస్టు 9:** ఆగస్టు 10న హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు మూడు గంటలు నిలిచి పోనున్నాయి. బ్యాంకు ముఖ్యమైన సిస్టమ్ నిర్వహణ కారణంగా యుపిఐ సేవలు ఆగస్టు 10, 2024న మూడు గంటల పాటు అందుబాటులో ఉండవని బ్యాంకు ప్రకటించింది. యుపిఐ సేవల కోసం ఈ షెడ్యూల్ చేయబడిన డౌన్‌టౌమ్ గురించి తెలియచేస్తూ బ్యాంకు కస్టమర్‌లకు ఇ-మెయిల్ పంపింది. ఇ-మెయిల్ కమ్యూనికేషన్ ప్రకారం ఆగస్టు 10, 2024 తెల్లవారు జామున 2:30గంటల నుంచి తెల్లవారుజాము 5:30 గంటలకు యుపిఐ సేవలు అందుబాటులో ఉండవు. ఈ సమయంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కరెంట్ అండ్ సేవింగ్స్ ఖాతా హోల్డర్‌లకు ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మొబైల్ బ్యాకింగ్ యాప్, జీపే, వాట్సాప్ పే, పేటిఎం, శ్రీరామ్ ఫైనాన్స్, మొబిక్విక్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు కూడా అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో యుపిఐ పరిమితి 24 గంటల్లో ఒకరి నుంచి ఒకరికి రూ.లక్ష లేదా 20 లావాదేవీలుగా ఉంది. గురువారం యుపిఐ చెల్లింపులకు సంబంధించి ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. పన్ను చెల్లింపుల యుపిఐ పరిమితిని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఈ నిర్ణయంతో పెద్ద మొత్తంలో టాక్స్ చెల్లించే వారు బెనిఫిట్స్ పొందనున్నారు. ఆసుపత్రులు, విద్య సంస్థల్లో యుపిఐ చెల్లింపు పరిమితిని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు గతంలోనే పెంచింది. ఎన్పీసిఐ ప్రకారం సాధారణ యుపిఐ కోసం లావాదేవీ పరిమితి రూ.లక్షవరకు ఉంటుంది. యుపిఐలో కేపిటల్ మార్కెట్‌లు, కలెక్షన్‌లు, బీమా, విదేశీ ఇన్‌వార్డ్ రెమిటెన్‌లు వంటి కొన్ని నిర్దిష్ట వర్గాల లావాదేవీల కోసం లావాదేవీ పరిమితి 2 లక్షల వరకు ఉంది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24,350 ఎగువన ముగిసింది. అమెరికాలో నిరుద్యోగ క్లెయింలు అంచనాల కంటే తక్కువగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడి కావడం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న మాంద్యం భయాలు కొంతమేర తొలిగాయి. దీంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలు లాభపడ్డాయి. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.4 లక్షల కోట్లు మేర పెరిగింది. చివరికి సెన్సెక్స్ 819 పాయింట్లు పెరిగి 79,705.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 250.50 పాయింట్లు పెరిగి 24,367.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.19 డాలర్ల వద్ద ట్రేడయింది.




# వాణిజ్యం

# 'ఇవి' టూవీలర్ మార్కెట్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారతదేశం మరో ఘనత సాధించింది. ద్విచక్ర వాహన మార్కెట్లో పొరుగుదేశం చైనాను దాటేసింది. తక్కువ దూరానికి ప్రయాణించేందుకు భారతీయులు ద్విచక్ర వాహనాలను ఎంచుకుంటుండడంతో ఈ మార్కెట్‌లో రోజురోజుకు వృద్ధి నమోదవుతోంది. ఫలితంగా గతం కంటే టూ వీలర్ మార్కెట్ పుంజుకుంది. ఫలితంగా ఇప్పటి వరకు ఈ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న చైనాను భారత్ అధిగమించింది. భారత్‌లో ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ టూ వీలర్ మార్కెట్ కూడా గణనీయంగా పెరుగుతోంది. ఈ యేడాది ఫోర్ వీలర్ 'ఇవి' మార్కెట్ కంటే ద్విచక్ర వాహనాల 'ఇవి' మార్కెట్ 1.5 రెట్లు పెరుగుతుందని అంచనా. నిరుడు ద్విచక్ర వాహన విక్రయాలు ఒకశాతం కంటే తక్కువగా పెరిగాయి. అదే సమయంలో 'ఇవి' టూ వీలర్స్ విక్రయాలు పెరిగాయి. 2024 తొలి త్రైమాసికంలో టూవీలర్ 'ఇవి'ల విక్రయం పావు వంతుకుపైగా పెరుగుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 నాటికి ఇండియాతో పాటు ఆగ్నేయాసియా దేశాలు 'ఇవి' వాహనాల విషయంలో గణనీయమైన వృద్ధి సాధిస్తాయని సీనియర్ విశ్లేషకుడు సౌమెన్ మండల్ పేర్కొన్నారు. ఇక ఇండియాలో టాప్-10 'ఇవి' టూ వీలర్ బ్రాండ్‌లలో ఓలా, టివిఎస్ మోటార్, ఎథర్ ఎనర్జీ ముందు వరుసలో ఉన్నాయి. ఈ విషయంలో టివిఎస్, హీరో, బజాజ్ వంటి దిగ్గజ సంస్థలకు ఓలా, ఎథర్ కంపెనీలు సవాలు విసురుతున్నాయి. 2023 నాటికి ప్రపంచ వ్యాప్తంగా టూ వీలర్ 'ఇవి' సేల్స్ వాటా 44 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా 2024-30 మధ్య 'ఇవి' టూ వీలర్ విక్రయాలు 150 మిలియన్ యూనిట్లకు చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) విడుదల చేసిన డేటా ప్రకారం, లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ ఫండ్లలో పెట్టుబడులు తగ్గడంతో జులైలో ఓపెన్-ఎండ్ ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్ ఇన్‌ఫ్లోలు8.61 శాతం తగ్గి రూ.37,113.39 కోట్లకు పడిపోయింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌కు ఈ నెలలో రూ.1,19,587.60 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మొత్తం మీద ఓపెన్-ఎండెడ్ మ్యూచువల్ ఫండ్స్ ఈ నెలలో రూ.1,89,141.39 కోట్ల నికర ఇన్ ఫ్లో వచ్చింది. ఓపెన్-ఎండ్ ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు వరుసగా 41వ నెలలో పాజిటివ్ జోన్‌లో ఉన్నాయి. జులైలో బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 3.43శాతం లాభపడగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 3.92 శాతం పెరిగింది. అంతకుముందు జూన్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు 17శాతం పెరిగి రూ.40,608.19 కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న నికర ఆస్తులు జులైలో రూ.64,96,653.14 లక్షల కోట్లకు చేరుకున్నాయని డేటా బట్టి తెలుస్తోంది. పరిశ్రమ నికర ఆస్తులు జూన్‌లో మొదటిసారిగా రూ.60 లక్షల కోట్ల స్థాయిని అధిగమించింది. గతవారం 10రోజులుగా స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు కొనసాగుతోన్నాయి. దీంతో మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు తగ్గుతున్నాయి. ముఖ్యంగా స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో భారీ పతనం కనిపిస్తోంది. అయితే మ్యూచువల్ ఫండ్లలో సిప్ ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడి మంచి ఫలితాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.



# 16% పెరిగిన ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు

**ముంబై, ఆగస్టు 9:** ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. పబ్లిక్ ఇష్యూకి స్పందన మామూలుగా ఉన్నా ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు లిస్ట్ అయిన తర్వాత స్టాక్ 16శాతం ఎగబాకింది. ఎన్ఎస్ఇలో ఓలా ఎలక్ట్రిక్ స్టాక్ రూ.88.5 వద్ద ట్రేడవుతోంది. ఇది రూ.76 ఐపిఒ ధర నుంచి 16.45శాతం ఎక్కువ. రూ.6,154 కోట్లు సేకరించడానికి ఐపిఒ తీసుకొచ్చారు. ఇష్యూ 4.27 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు ఇద్దరూ ఆగస్టు 6న వారి సంబంధిత కేటాయింపులకు 5.31 రెట్లు, 3.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమకు కేటాయించిన షేర్ల కంటే 2.4 రెట్లు వేలం వేశారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ తన ఉద్యోగుల కోసం రూ.5.5కోట్ల విలువైన షేర్లను కేటాయించింది. తుది ఇష్యూ ధరకు ఒక్కో షేరుకు రూ.7 తగ్గింపుతో వాటిని అందుకుంటారు. ఓలా ఫ్యూచర్‌ఫ్యాక్టరీలో బ్యాటరీ ప్యాక్‌లు, మోటార్లు, వెహికల్ ఫ్రేమ్‌ల వంటి కీలకమైన ఈవీ భాగాలను ఉత్పత్తి చేసే ఓలా ఎలక్ట్రిక్, సెల్ తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 5 జిడబ్ల్యూహెచ్ నుంచి 6.4 జిడబ్ల్యూహెచ్‌కి విస్తరించడానికి రూ.1227.64 కోట్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. కంపెనీ రుణ చెల్లింపుల కోసం రూ.800 కోట్లు, పరిశోధన, ఉత్పత్తులఅభివృద్ధికి రూ.1600 కోట్లు, సేంద్రీయ వృద్ధి కార్యక్రమాల కోసం రూ.350 కోట్లు కేటాయించనుంది. స్పెషలైజ్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లపై దృష్టిసారించిన సీగల్ ఇండియా షేర్లు స్టాక్ ఎక్ఛేంజీలలో అరంగేట్రం చేశాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.